Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా “సత్యమేవ జయతే” తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 112 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం 28-4-2025 పేజీలు :12 వెల : 2/-



# తెలంగాణకు నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్

- మాజీ సీఎం కేసీఆర్..

- తెలంగాణ బిడ్డలను పిట్టల్లా కాల్చింది కాంగ్రెస్ ప్రభుత్వం
- తెలంగాణ అంటే ఎగతాళి చేబడ్డ ప్రాంతం..
- అందరూ ఆశ్చర్యపోయేలా రాష్ట్రాన్ని నిర్మించుకున్నాం : కేసీఆర్
- మూగబోయిన తెలంగాణ నినాదానికి జీవం పోసింది ఈ ‘గులాబీ’ జెండానే : కేసీఆర్
- పోలీసులు మీ డైరీలో రాసుకోండి మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే : మాజీ సీఎం కేసీఆర్..

**వరంగల్ జిల్లా ఏప్రిల్ 27:** ఆనాడైనా, ఈనాడైనా, ఏనాడైనా తెలంగాణకు విలన్ నెంబర్ వన్ కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభకు వచ్చిన అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగించారు. ‘తెలంగాణ ఉద్యమ సమయంలో ఆ నాటి కాంగ్రెస్, టీడీపీలో ఉన్న నాయకులు పదవుల కోసం పెదవులు మూశారు తప్పా.. ఏనాడు నోరెతెరిచి కొట్లాడలేదు. గులాబీ జెండా ఎగిరే వరకు కనీసం తెలంగాణ సోయిని కూడా ప్రదర్శించలేకపోయారు. తెలంగాణ కోసం అవసరమైన ప్రతి సందర్భంలో పదవులు త్యాగం చేసినవారు బీఆర్ఎస్ బిడ్డలు అని గర్వంగా చెబుతున్నా. కానీ, పదవుల కోసం తెలంగాణను ఆగం చేసినవారు ఆనాడు ఉన్న కాంగ్రెస్ నాయకులు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండి.. ఎంత ఘోరమంటే.. హైదరాబాద్ నడిబొడ్డున ఉండే మన శాసనసభలో తెలంగాణ పదాన్నే నిషేధించాడు. తెలంగాణ అనవద్దని స్పీకర్ ద్వారా రూలింగ్ ఇప్పించాడు. ఇదే జిల్లాకు చెందిన ప్రయణ్ భాస్కర్ ఆ రోజు ఎమ్మెల్యే శాసనసభలో తెలంగాణ అంటే.. అది నేరమైనట్లుగా పరిగణించి తెలంగాణ పదాన్నే నిషేధించే ప్రయత్నించారు.



మీ అందరికీ చరిత్ర తెలుసు’నన్నారు.‘ఆనాడైనా, ఏనాడైనా.. ఈనాడైనా తెలంగాణకు విలన్ నెంబర్ వన్ కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ హైదరాబాద్ స్టేట్ పేరుతో ఉన్ననాడు.. ప్రజలు వద్దంటే కూడా బలవంతంగా తెలంగాణను ఆంధ్రాతో కలిపిన వారే కాంగ్రెస్ పార్టీ, జవహర్‌లాల్ నెహ్రూ. 1969లో తెలంగాణ ఉద్యమం వస్తే.. 400 మంది తెలంగాణ బిడ్డలను పిట్టల్లా కాల్చి చంపింది ఇందిరా గాంధీ ప్రభుత్వం. ఆనాడు ఉన్నటువంటి కాంగ్రెస్ పరిపాలన. 2001 నుంచి విజృంభిస్తే.. నంగనాచిలాగా ఇదే కాంగ్రెస్ వచ్చి.. మన బలాన్ని, మన ఊపును చూసి పొత్తుపెట్టుకొని తెలంగాణ ఇస్తమని నమ్మబలికి మీరు చూశారు. మళ్లీ ఎగొట్టే ప్రయత్నం చేశారు. 14 సంవత్సరాలు ఏడిపించారు. అది మీ అందరికీ తెలుసు. వాళ్లు ఎట్లెట్ల చేస్తుంటే.. వారి మోసాన్ని కప్పేయడానికి నేను.. జయశంకర్ సార్‌తో కలిసి పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు కాంగ్రెస్ గొంతుపట్టుకుంటే.. అప్పుడు దిగివచ్చి తెలంగాణ కోసం ప్రకటన చేసిన విషయం మీకు తెలుసు. మళ్లీ ప్రకటన వెనక్కి తీసుకొని.. మళ్లీ వెనక్కి వెళ్లారు. ఆ తర్వాత సకల జనుల సమ్మె కావొచ్చు. సాగర హారాలు కావొచ్చు. వంటావార్పులు కావొచ్చు.. అనేక రూపాల్లో విజృంభించి భీకరమైన పోరాటం చేశాం’ అంటూ గుర్తు చేశారు.

‘మూడేళ్ల తర్వాత రాజకీయ అవసరం ఏర్పడి ఆనాడు మళ్లీ తెలంగాణ ఇస్తామని ప్రకటించారు. వారికి ఇష్టం లేకపోయిన తెలంగాణ సృష్టించిన సుడిగాడుపులు తట్టుకలేమని తెలంగాణ ఇచ్చిన విషయం మీకు తెలుసు. తదనంతరం. ప్రజలు మనకు అధికారం ఇచ్చారు. మనం అధికారం అనుభవించేందుకు తీసుకోలేదు. బాధ్యతగా తీసుకున్నాం. రాష్ట్రాన్ని మన చేతులో పెడితే ఎక్కడున్న తెలంగాణను ఎక్కడికి తీసుకొని పోయాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎక్కడున్న తెలంగాణ ఎక్కడికి పోయింది. ఎన్ని రంగాల్లో ఎన్ని అవార్డులు వచ్చాయి. ఎన్ని అద్భుతమైన పనులు చేసి చూపించాం. తెలంగాణ అంటే ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతం. ఎగతాళి చేబడ్డ ప్రాంతం. పలికిమాలిన ప్రాంతం అని పేరుపెట్టబడిన ప్రాంతం. కానీ, ఎన్నిరంగాలు తలసరి ఆదాయాన్ని బ్రహ్మాండంగా పెంచాం. రూ.90వేలు ఉన్న తలసరి ఆదాయాన్ని రూ.3.50లక్షలకు పెంచుకున్నాం. జీఎస్‌డీపీని దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లాం. తెలంగాణలో బ్రహ్మాండంగా పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకున్నాం’ అని వెల్లడించారు..పదేండ్లలో తెలంగాణను దగదగలాడే విధంగా, అందరూ ఆశ్చర్యపోయేలా తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించుకున్నామని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగించారు. “జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి” శ్రీరామచంద్రుడు

మిగతా 2లో



# రక్తం మరుగుతోంది

- పహల్గాం కుట్రదారులకు కఠిన
- శిక్ష తప్పదు బాధితులకు న్యాయం జరుగుతుంది
- కశ్మీర్‌లో అభివృద్ధిని చూసి శత్రువుల కుట్రలు ‘మన్‌కీ
- బాత్’లో ప్రధాని నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ :** పహల్‌గామ్ ఉగ్రదాడి బాధితులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని ప్రధాని నరేం ద్ర మోడీ ఆదివారం ఉద్ఘాటించారు. పహల్‌గామ్ లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిని ప్రధాని తీవ్రంగా ఖండించారు. 26 మంది పౌరుల వధ వెనుక ఉన్న ఉగ్రవాదులు, కుట్రదారులకు అత్యంత కఠిన శిక్ష తప్పదని ప్రధాని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ తన నెలవారీ కార్యక్రమం ‘మన్ కీ బాత్’ 121వ ఎపిసోడ్‌లో మాట్లాడుతూ, ఉగ్రదాడి చిత్రాలను చూస్తుంటే ప్రతి భారతీయుని రక్తం మరిగిపోతోందని చెప్పారు. దేశ సమైక్యత,

మిగతా 2లో

# నక్సలిజం శాంతిభద్రతల సమస్యకాదు



**హైదరాబాద్:** నక్సలిజాన్ని తమ ప్రభుత్వం సామాజిక కోణంలో మాత్రమే చూస్తుందని, దానిని శాంతిభద్రతల అంశంగా పరిగణించడంలేదని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గాప్రసాద్, జంపన్న, రవి చందర్ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలుసుకుని వినతిపత్రం అందజేసి ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మా వోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపే విధంగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశా రు. కాల్పుల విరమణకు కేంద్రప్రభుత్వాన్ని ఒ ప్పించాలని వారు

మిగతా 2లో

## బలగాల అధీనంలో కర్రెగుట్టలు



**ఛత్తీస్‌గఢ్:** ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టల్లో ఆరోరోజూ భద్రతా దళాల కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం ఇక్కడి అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపడుతున్నారు. బలగాలు కర్రెగుట్టలను అన్ని వైపుల నుంచి చుట్టుముట్టాయి. ఈక్రమంలో భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. వెయ్యి మంది తలదాచుకునేందుకు

మిగతా 2లో



## కొత్త సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యద ర్శిగా కుడ్లిగి రామకృష్ణారావు (1991) నియమి తులయ్యారు. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి ఈనెలాఖరుకు పదవీ విరమణ చేయనున్నారు. ఆమె

మిగతా 2లో

## పహల్గాం కేసు ఎన్ఐఎకు..

- విచారణ ముమ్మరం చేసినదర్యాప్తు సంస్థ
- కీలకంగామారిన ఓ ఫొటోగ్రాఫర్ వీడియో
- దాడికి సహకరించిన 15మందిస్థానికులు
- 22 గంటల పాటుగుట్టలు ఎక్కి దిగివచ్చినటెర్రరిస్టులు



2లో



## బిఆర్ఎస్ సభను ఎలాగైనా అడ్డుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం దుష్టపన్నాగాన్నీ అమలు చేసింది

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఉదయం నుండి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. రజతోత్సవ సభ అనగానే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయని పేర్కొన్నారు, కెసిఆర్ వచ్చి నిలదీస్తడు అనగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టిందని అన్నారు. అందుకే అడుగు అడుగున పోలీసు ఆంక్షలు, నిర్బంధాలు ప్రయోగించింది దుర్మార్గ సర్కారు అని, సభా స్థలికి కార్యకర్తలు చేరకుండా 10,15 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ చేశారని ఆరోపించారు. కరీంనగర్, సిద్దిపేట, హుస్నాబాద్, వరంగల్ సహా అన్ని దారుల్లో వచ్చే వాహనాలను ఎక్కడికక్కడ అడ్డుకున్నారని, ట్రాఫిక్ జాం పేరిట


మిగతా 2లో

# తెలంగాణకు నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్









లంక మీద యుద్ధం చేసి రావణ సంహారం చేసి అయోధ్యకు తిరిగి రావాలనే ఆలోచనలో ఉన్నప్పుడు రాములవారి సోదరుడు లక్ష్మణుడు సహా చాలా మంది పెద్దలు లంక చాలా సువర్ణమయంగా ఉంది.. అద్భుతంగా ఉంది.. ఇంక మనం అయోధ్యకు ఎందుకు ఇక్కడ్నుంచే పరిపాలన చేద్దాం అంటారు.. దానికి శ్రీరామచంద్రుడు ఒప్పుకోరు.. కన్నతల్లిని, జన్మభూమిని మించినటువంటి స్వర్గం ఏది కూడా ఉండదు. కాబట్టి మనం అయోధ్యకే తరలిపోవాలని చెప్పి తిరిగి వచ్చారు అని కేసీఆర్ గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో, చాలా గందరగోళ పరిస్థితిలో, దిక్కుతోచని స్థితిలో ఉన్నటువంటి.. ఆత్మహత్యలకు అలవాలమైన, వలసలకు నిలయమైనటువంటి.. వలసవాదుల విషకౌగిలిలో నలిగిపోతున్నటువంటి తెలంగాణను ఎట్టి పరిస్థితుల్లో విముక్తి చేయాలని స్వరాష్ట్రం సాధించాలని, జననీని, జన్మభూమిని మించింది లేదని చెప్పి నేను ఒక్కడిగా బయల్దేరి తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టాను. 25 ఏండ్ల క్రితం ఎగిరిన జెండా ఈ గులాబీ జెండా. చాలా మంది అవమానపరిచారు. ఎన్నో మాటలు అన్నారు.

ఎగతాళి, అవహేళన చేశారు. మఖలో పుట్టింది పుబ్బలో పోతదని అన్నారు. కానీ అనేక మంది త్యాగాలతోని, వందలాది మంది బలిదానాలతోని, అనేక ఉద్యమాలతోని యావత్ తెలంగాణ అద్భుతమైన ఉద్యమమై ఎగిసిపడింది. ఒక సమయంలో తెలంగాణ యావత్ ఒక పక్కన నిల్చుని బరిగీసి నా తెలంగాణ అక్కడ పెట్టు అని నిలబడ్డ సందర్భం సృష్టించాం. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం అని కేసీఆర్ గుర్తు చేశారు.ప్రజలు దీవిస్తే అద్భుతమైన పదేండ్ల పాటు దగదగలాడే తెలంగాణను తయారు చేసి, అందరూ బిత్తరపోయే విధంగా, ఆశ్చర్యపోయే విధంగా తెలంగాణను నిర్మాణం చేసుకున్నాం. 25 ఏండ్ల సుదీర్ఘ చరిత్రను ఇవాళ రజతోత్సవ సందర్భంగా వరంగల్‌లో జరుపుకుంటున్నాం. ఇప్పుడు కూడా కొందరు అడ్డుకుంటున్నారు. ఈ గడ్డకు ప్రత్యేకత ఉంది. రాణి రుద్రమ ఏలిన వీరగడ్డ. సమ్మక్క సారక్కల పోరగడ్డ, బమ్మెర పోతన కవిత మాధుర్యం పండించిన జీవగడ్డ.. ఈ వరంగల్ నేలకు వందనం చేస్తున్నా. మన అమరవీరులకు శిరస్సు వంచి నివాళులర్పిస్తున్నా అని కేసీఆర్ పేర్కొన్నారు. 1969లో మూగబోయిన తెలంగాణ నినాదానికి తిరిగి జీవం పోసింది ఈ గులాబీ జెండానే అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తు చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగించారు.

ప్రజలు పరిపాలన అప్పగిస్తే విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపించాను. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశ్రయమిస్తే.. ఏప్రిల్ 27, 2001న జలదృశ్యంలో టీఆర్ఎస్ ఆవిర్భావం తెలంగాణ చరిత్రను మలుపుతిప్పిన మహోజ్వల ఘట్టం. కులం, మతం, పదవుల కోసం పుట్టలేదు.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టింది టీఆర్ఎస్ పార్టీ. పదవీ త్యాగాలతోనే మన తెలంగాణ ప్రస్థానం ప్రారంభమైంది. అది ఫలించి సొంత రాష్ట్ర కల కూడా నెరవేరింది. చీకట్లను పారదోలడానిక ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఒక మాట చెప్పాను. ఉద్యమం నుంచి వెనక్కి మళ్లితే, ఉద్యమ జెండాను దించితే రాళ్లతో కొట్టి చంపాండని అని చెప్పి ఉద్యమాన్ని ప్రారంభించాను. ఆ తనదనంతరం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో, సిద్ధిపేట ఉప ఎన్నికల్లో ప్రజలు ప్రాణం పోసి ఊపిరిలూదితే అద్భుతంగా ఉద్యమం పురోగమించింది.

60 ఏండ్ల సమైక్య పాలనలో ఎంతో వేదన, హింస, అణిచివేత చూశాం.. అందరికీ బాగా తెలుసు. గోదావరి, కృష్ణా నీళ్లు దక్కకుండా తరలిపోతే తల్లి చనుబాలకు నోచని పిల్లలాగా తెలంగాణ బిడ్డలు రోదించారు. కురువు, కాటకాలకు గురయ్యారు. పాములు, తేళ్లు కుట్టి అనాథాల్లాగా చనిపోయారు అని కేసీఆర్ తెలిపారు. బిఆర్ఎస్అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తి లో ఏర్పాటు చేసిన రజతోత్సవ సభ ప్రాంగణానికి చేరుకున్నారు.

ఆదివారం సాయంత్రం ఆయన ప్రత్యేక హెలికాప్టర్లో సభాస్థలికి విచ్చేశారు. హెలిక్యాప్టర్ ల్యాండ్ అయిన వెంటనే పార్టీ నేతలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు ఎమ్మె ల్యే పల్లా రాజేశ్వరరావు,తో పాటు పలువురు ముఖ్య నేతలు కేసీఆర్ ను వేదిక వద్దకు ఆహ్వానించారు. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా జమ్మూకశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడి మృతులకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. అనం తరం ఆయన మాట్లాడు తూ.. కన్నతల్లి, జన్మభూమి ని మించిన స్వర్గం లేదని అన్నారు. వరంగల్ మామూలు నేల కాదు.. ఎంతోమంది వీరుల్ని కన్న గడ్డ అని చెప్పారు. ఇవాళ ఈ గడ్డ మీద బీఆర్ఎస్ సభ పెట్టుకోవ డం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. సరిగ్గా 25 ఏళ్ల క్రితం ఇదే రోజున గులాబీ జెండా ఎగిరిందని గుర్తుచేశారు. ఆ నాడు గులాబీ జెండాను ఎంతో మంది అవమానించారని చెప్పారు. కానీ ఎనాడూ నిరాశ చెందలేదని.. నిర్వీరామంగా పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించా మని అన్నారు.

ఉద్యమం జెండా ఎట్టి పరిస్థితుల్లో దించే ప్రసక్తే లేదని కార్యకర్తలను మాటిచ్చాను.. జెండా దించితే నన్ను రాళ్లతో కొట్టాలని స్వయంగా చెప్పానని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చినా జెండా దించలేదని అన్నారు. చీకట్లను పారద్రోలి తెలంగాణలో వెలుగులు తీసుకొచ్చామని తెలిపారు. వలసవాదుల నుంచి తెలంగాణను విముక్తి కల్పించామని తెలిపారు.

**పోలీసులు ఇవ్వాళ డైరీలో రాసుకోవాలి**

పోలీసులు ఎందుకు తొందర పడుతున్నారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్టులను ఎందుకు అరెస్టుచేస్తు న్నారు. పోలీసులు ఇవ్వాళ ఇంటికి వెళ్లాక డైరీలో రాసుకోండి, మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అది ఆపడం ఎవరి తరం కాదన్నారు కేసీఆర్... ఇవాళ బిఆర్ఎస్ సభ పెట్టుకుంటే పోలీస్ లు అడ్డంకులు సృష్టించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన బిఆర్ఎస్ ప్రభంజనం ఎవరు ఆపలేరు అని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిపై పోలీసులు కేసులు ఎందుకు పెడుతున్నారని ఆయన ప్రశ్నించారు. అయినా పోలీసులకు రాజకీయాలు ఎందుకు అని ఆయన అన్నారు. మా కార్యకర్తలపై కేసులు ఎందుకు పెడుతున్నారని ఆయన నిలదీశారు. కార్యకర్తలకు బి ఆర్ ఎస్ లీగల్ సెల్ అండగా ఉంటుం దన్నారు. ఇప్పటినుండి నేను బయటకు వస్తా ప్రజల తరఫున పోరాడుతానన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు ఎంతో గోసపడ్డారని తెలిపారు. ఆనాడైనా, ఈనాడైనా, ఏనాడైనా తెలంగాణకు శత్రువు కాంగ్రెస్ పార్టీనే అన్నారు. తెలంగాణ సాధించుకోవాలని బయల్దేరిన ఉద్యమకారుల్లో ఇందిరా గాంధీ ప్రభుత్వం పిట్టల్లా కాల్చేసిందని తెలిపారు. మళ్లీ అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలో ఉంది.. ప్రజలంతా గమనించాలని సూచించారు.

# బలగాల అధీనంలో కర్రెగుట్టలు

వీలుగా దీని నిర్మాణం ఉంది. లోపల పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలు ఉన్నట్లు సమాచారం.

కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. కొండల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గురయ్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. మరోవైపు నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా మావోయిస్టులు ఇప్పుడు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని చెబుతున్నారు.

మావోయిస్టులు ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు ఈ ఆపరేషన్ కొనసాగించాలని ప్రభుత్వం, భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ములుగు జిల్లా, వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని పూజారికాంకేర్, భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది. రుద్రారం పాడవున్న ఉన్న కర్రెగుట్టలను తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు వేల సంఖ్యలో బలగాలు జల్లెడపడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు మావోయిస్టుల తలదాచుకున్నట్టు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి.

ఇప్పటివరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. భారీ సంఖ్యలో మావోయిస్టుల మృతి చెందినట్లుగా విస్తృత ప్రచారం సాగినప్పటికీ అధికారులు నిర్ధారించలేదు.

# కేసీఆర్ ప్రసంగంపై కాంగ్రెస్ మంత్రుల ఫైర్

- మంత్రులు పొంగులేటి, సీతక్క, జూపల్లి, పొన్నం తీవ్ర విమర్శలు
- కేసీఆర్ మనసు విషంతో నిండిందని, కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరించారన్న పొంగులేటి
- రాష్ట్ర అప్పులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపణ
- అధికారం పోయిన అక్కసుతోనే కేసీఆర్ విమర్శలు చేస్తున్నారన్న మంత్రి సీతక్క
- కేసీఆర్‌లో ఇంకా గర్వం తగ్గలేదన్న జూపల్లి



హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ రజతోత్సవ సభలో చేసిన ప్రసంగంపై రాష్ట్ర మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని, ఆయన ప్రసంగంలో కాంగ్రెస్‌ను విలన్‌గా చూపించడం తప్ప మరేమీ లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి పొంగులేటి నేడు హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు.

కేసీఆర్ ప్రసంగంలో మంచి సలహాలు, సూచనలు ఉంటాయని ఆశించామని, కానీ కడుపంతా విషం నింపుకొని మాట్లాడటం బాధ కలిగించిందని పొంగులేటి అన్నారు. "తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తారా? రెండుసార్లు అధికారం ఇచ్చి రాష్ట్రాన్ని ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. గత సీఎం పాలన వల్లే ధనిక రాష్ట్రం అప్పుల పాలైంది. అయినా మేము ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం" అని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జరిగిన ఐదారు అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ కేవలం రెండుసార్లే హాజరయ్యారని, అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా వెళ్లలేదని విమర్శించారు. "కేసీఆర్ దొరల పాలిస్తే, మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది. కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలనను తట్టుకోలేకే కేసీఆర్ విషం కక్కుతున్నారు" అని పొంగులేటి మండిపడ్డారు.

గతంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్, తానే 150 ఎకరాల్లో వరి పండించారని, ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.82 వేల కోట్లు బకాయిలు పెట్టిందని, సర్పంచులకు తమ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని కేసీఆర్ అనడం హాస్యాస్పదమని, తమ ప్రభుత్వం వచ్చాక ఇంకా సర్పంచ్ ఎన్నికలే జరగలేదని, తాను ఒక్క రూపాయి పని కూడా చేయలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభకు ఆటంకాలు సృష్టించామన్న ఆరోపణలను ఖండించారు. తాము అడ్డుకుంటే సభ జరిగేదా అని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఆస్తులు అమ్ముతున్నామన్న ఆరోపణల్లో నిజం లేదని, ధరణి పోర్టల్ లో జరిగిన కుంభకోణం గురించి, ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం గురించి కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విఫలమైందని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చినా దాని గురించి ప్రస్తావించకపోవడం విడ్డూరమన్నారు. ఏ అంశంపైనైనా అసెంబ్లీలో చర్చకు సిద్ధమని, కేసీఆర్ తేదీ చెప్పాలని సవాల్ విసిరారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని బీసీ నేతకు ఇవ్వాలని, దళితుడికి కనీసం ప్రతిపక్ష నేత హోదా అయినా ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ పగటి కలలు కంటున్నారని, మళ్లీ సీఎం అవుతాననే భ్రమలో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని పొంగులేటి అన్నారు.

ప్రజలు ఓడించినా కేసీఆర్‌లో గర్వం ఇంకా తగ్గలేదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. పార్టీ వేదికపై కేసీఆర్ తప్ప మరెవరూ మాట్లాడకపోవడం ఆయన నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. భారాస నేతలు నిజాయితీపరులైతే పార్టీ ఖాతాలో వేల కోట్లు ఎలా ఉన్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ అవకాశవాదిలా మాట్లాడారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని గతంలో అన్న కేసీఆర్, ఇవాళ ఆమెను విలన్‌గా చిత్రీకరించడం అవకాశవాదమని అన్నారు. అధికారం పోయిందనే అక్కసుతోనే కేసీఆర్ మాట్లాడుతున్నారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. అధికారం పోయాక కుటుంబంలో వస్తున్న చీలికలపైనే కేసీఆర్ బాధపడుతున్నారు తప్ప ప్రజల గురించి కాదని అన్నారు. తమ ప్రభుత్వం 15 నెలల్లో 59 వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే అవమానిస్తున్నారని, గతంలో పోలీసు వ్యవస్థను కేసీఆర్ అంత దారుణంగా ఎవరూ వాడుకోలేదని ఆరోపించారు.

# నక్సలిజం శాంతి భద్రతల సమస్యకాదు

ముఖ్యమంత్రి కోరారు. గతం లో నక్సలైట్లతో శాంతిచర్చలు జరిపిన అనుభవం సీనియర్ నేత, మాజీ హోమ్ మంత్రి కె.జానారెడ్డికి ఉందని, ఈ అంశంపై సీనియర్ నేత జానారెడ్డి సలహాలు , సూచనలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వారికి వివరించారు. మీ విజ్ఞప్తిని మంత్రులతో చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రక్తం మరుగుతోంది

140 కోట్ల జనాభా సంఘీభావం ఉగ్రవాదంపై ఈ పోరులో అతి పెద్ద బలం అని మోదీ చెప్పారు. 'ఉగ్రవాదంపై మన నిర్ణయాత్మక పోరుకు ఆధారం ఈ సమైక్యతే. ఈ సవాల్‌ను ఎదుర్కొనడానికి మన సంకల్పాన్ని మరింత బలోపేతం చేసుకోవాలి. ఒక దేశంగా మన బలమైన సంకల్ప శక్తిని ప్రదర్శించాలి. ఈ ఉగ్ర దాడి తరువాత యావత్ దేశం ఒకే గొంతుకతో మాట్లాడుతున్న విషయాన్ని నేడు ప్రపంచం గమనిస్తోంది' అని ఆయన తెలిపారు. ఈ నెల 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడి ప్రతి భారతీయుడినీ కలచివేసిందని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. 'మీతో నా మనసులోని మాట ను పంచుకుంటున్న వేళ నా హృదయం తీవ్ర వేదనతో నిండి ఉంది.

పహల్గామ్ ఉగ్ర వాది ప్రతి పౌరుని హృదయాన్ని గాయపరచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందినవారైనా, ఏ భాష మాట్లాడేవారైనా ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు' అని మోదీ తెలిపారు. 'ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారి నిరాశకు, పిరికితనానికి పహల్గామ్ దాడి అద్దం పడుతోంది' అని ఆయన పేర్కొన్నారు. కాశ్మీర్‌లో శాంతియుత వాతావరణం నెలకొంటున్న తరుణంలో, పాఠశాలలు, కళాశాలలు తిరిగి కళకళలాడుతున్న వేళ, అభివృద్ధి పనులు ఊపు అందుకున్న సమయంలో, ప్రజాస్వామ్యం బలపడుతున్నప్పుడు, పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతున్నప్పుడు, యువతకు కొత్త అవకాశాలు లభిస్తున్నప్పుడు% దేశ శత్రువులకు ఇది అంతా నచ్చలేదని ప్రధాని విమర్శించారు. 'కాశ్మీర్‌ను మళ్లీ నాశనం చేయాలనే ఉద్దేశంతోనే ఉగ్రవాదులు, వారి యజమానులు ఇంత పెద్ద కుట్ర పన్నారు' అని మోదీ ఆరోపించారు. ఈ దాడి ఘటనపై ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సంతాప సందేశాలను ప్రధాని ప్రస్తావించారు.

'భారతీయులమైన మనం అనుభవిస్తున్న ఆగ్రహాన్నే యావత్ ప్రపంచమూ అనుభవిస్తోంది. ఉగ్ర దాడి తరువాత ప్రపంచవ్యాప్తంగా సంతాప సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రపంచ నాయకుల నుంచి నాకు ఫోన్ కాల్స్, సందేశాలు అందాయి. వారంతా ఘోరమైన ఈ ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రాణా లు కోల్పోయినవారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఉగ్రవాదంపై మన పోరాటంలో 140 కోట్ల మంది భారతీయులతో యావత్ ప్రపంచం నిలుస్తోంది' అని మోదీ వివరించారు. 'బాధిత కు టుంబాలకు నేను మరోసారి హామీ ఇస్తున్నాను. మీకు న్యాయం జరుగుతుంది. కచ్చితంగా న్యాయం జరుగుతుంది. ఈ దాడికి పాల్పడినవారు, కుట్రదారులు అత్యంత కఠిన ప్రతిస్పందనను ఎదుర్కోవలసి ఉంటుంది' అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

## బిఆర్ఎస్ సభను ఎలాగైనా అడ్డుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం దుష్టపన్నాగాన్నీ అమలు చేసింది

సాక్షాత్తు పోలీసులే దగ్గరుండి వందలాది వాహనాలను తిప్పి పంపారని అన్నారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల నుండి వచ్చే దాదాపు1000 పైగా వాహనాలను హుస్నాబాద్ దాటిన తర్వాత కొత్తపల్లి నుండి యూ టర్న్ చేసి తిరిగి సిద్దిపేట వైపు మళ్ళించారని, ఆర్టీఏ అధికారులను అడుగడుగునా పెట్టి వాహనాల చెక్ చేయించారని, స్కూల్ బస్సులు అద్దెకు ఇచ్చిన వారికి నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేశారని మండిపడ్డారు. బిఆర్ఎస్ సభను ఎలాగైనా అడ్డుకోవాలని దుష్టపన్నాగాన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని, సహాయ నిరాకరణ చేసి సభను ఫెయిల్ చేసే కుట్ర చేసిందని ఆరోపించారు.

సభకు వచ్చే అన్ని రహదారులను దిగ్బంధం చేసి సంకుచిత బుద్ధిని మరోసారి కాంగ్రెస్ బయట పెట్టుకున్నదని విమర్శించారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తెలంగాణ ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పటాపంచలు చేశారని తెలిపారు. తండోపతండాలుగా తరలివచ్చి గులాబీ జెండా సత్తా చాటారని వ్యాఖ్యానించారు. ఇది ఆరంభం మాత్రమే అని, ప్రజలను నమ్మించి నయవంచన చేసిన కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైనదని చెప్పారు. సభను విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, టీవీల్లో లక్షల సంఖ్యలో వీక్షించిన తెలంగాణ బిడ్డలకు హరీష్‌రావు ధన్యవాదాలు తెలిపారు.

# కొత్త సిఎస్ రామకృష్ణారావు

స్థానంలో రామకృష్ణారా వు మే 1వ తేదీన బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఈయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుద్దిగి రామకృష్ణారావు మే ఒకటో తేదీ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపడతారు. ఈయనకు ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు.

# పహల్గాం కేసు ఎన్ఐఎకు..

న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇ టీవల జరిగిన ఘోర ఉగ్ర దాడి కేసు దర్యాప్తు బాధ్యతలను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) స్వీకరించింది. ఈ దాడిలో ఒక నేపాల్ జాతీయునితో సహా మొత్తం 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు ఈ కేసును ఎన్ఐఏకి బదిలీ చేసినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఇప్పటి వరకు ఈ కేసు దర్యాప్తును జమ్మూ కాశ్మీర్ పోలీసులు పర్యవేక్షించారు. అయితే, ఘటన తీవ్రత దృ ష్ట్యా కేంద్ర ప్రభుత్వం దీనిని ఎన్ఐఏకి అప్పగించాలని నిర్ణయించింది. ఎన్ఐఏకి కేసు అప్పగించడం తో జమ్మూ కశ్మీర్‌లో అధికారికంగా దర్యాప్తు సం స్థ పహల్గామ్ ఘటనపై కేసు నమోదు చేసింది. దాడి జరిగిన మరుసటి రోజు ఈ నెల 23 నుంచే ఎన్ఐఏ బృందాలు పహల్గామ్‌లోని ఘటన స్థలంలో మోహరించాయి.

ఐజీ, డిఐజీ, ఎస్పీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో ఈ బృందాలు దర్యాప్తును ముమ్మరం చేశాయి.సుందర పర్యాటక ప్రదేశం బైసరన్ లోయలో ఈ నెల 22న ఈ భయానక దా డిని ప్రత్యక్షంగా చూసిన సాక్షులను ఎన్ఐఏ అధికారులు క్షుణ్ణంగా విచారిస్తున్నారు. సంఘటన జ రిగిన తీరును, ఉగ్రవాదుల కదలికలను కూలంకషంగా అడిగి తెలుసుకుంటున్నారు. ఉగ్రవాదులు ఘటన స్థలానికి ఎలా చేరుకున్నారు.

దాడి తరువా త ఎలా తప్పించుకున్నారు అనే కోణంలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఎన్ఐఏ బృందాలు నిశితం గా పరిశీలిస్తున్నాయి. ఫోరెన్సిక్ నిపుణుల సహాయంతో ఘటన స్థలంలో లభించే చిన్న ఆధారాన్ని జాగ్రత్తగా సేకరిస్తున్నారు. ఈ దాడికి పాల్పడిన ఉ గ్రవాదులను పట్టుకునేందుకు భద్రత బలగాలు ఇ ప్పటికే కాశ్మీర్ లోయలో గాలింపు సాగిస్తున్నాయి. ఈ క్రమంలో పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా గతం లో ప్రకటించిన పది మంది ఉగ్రవాదులకు చెందిన ఇళ్లను అధికారులు కూల్చివేశారు.

**కీలకంగా మారిన వీడియో సాక్ష్యాలు**

పహల్గామ్ దాడికి సంబంధించి దర్యాప్తు సంస్థల కు కీలక వీడియో ఒకటి లభ్యమైంది. పర్యాటకుల కు రీల్స్, వీడియోలు చిత్రీకరించే ఓ వీడియోగ్రాఫ ర్ తీసిన దాడికి సంబంధించిన క్లిప్పింగులు దర్యాప్తునకు కీలకంగా మారనున్నాయి. వీడియో గ్రాఫ ర్ ఉగ్రవాదుల మారణకాండను మొత్తం ఓ చెట్టుపై నక్కి పూర్తిగా చిత్రీకరించాడు. దాన్ని ఎన్ఐఏ సంపాదించింది. ఉగ్రవాదులు రెండు గ్రూపులుగా వీడిపోయి దారుణానికి పాల్పడినట్లు వీడియోను బట్టి స్పష్టమైంది. తొలుత ఇద్దరు ఉగ్రవాదులు పలువుని పట్టుకుని ముస్లిం మతాచారాన్ని అనుసరించాలని ఆదేశించినట్లు, పాటించని నలుగురిని అక్కడికక్కడే కాల్చి చంపినట్లు స్పష్టంగా అర్థమవుతోంది.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభలో బయటపడ్డ విభేదాలు ఉత్సాహం ఉన్న నాయకుల సమన్వయ లోపంతో నిరుత్సాహ పడ్డ కార్యకర్తలు

సత్యమేవ జయతే/హత్నూర: నర్సాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకుల సమన్వయ లోపంతో తెలంగాణ ఉద్యమకారులు పార్టీ కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకుంది. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలో తెలంగాణ ఉద్యమకారులకు కొదవలేదు. పార్టీ కోసం రాష్ట్రం కోసం పనిచేసిన ఉద్యమకారులను పక్కన పెట్టడంతో హత్నూర మండలంలో రెండు వర్గాలుగా విడిపోయారు. రజితోత్సవ సందర్భంగా వరంగల్లో ఆదివారం నిర్వహించనున్న సభకు ఎమ్మెల్యే సునీత రెడ్డి వర్గీయులు పార్టీ ఫండ్ తో సభకు వెళుతుంటే నిజమైన పార్టీ కార్యకర్తలు తెలంగాణ ఉద్యమకారులు తమ సొంత డబ్బులతో సొంత ఖర్చులు చేసుకొని సభకు వెళ్లడంతో ఉద్యమకారులకు, వలస దారులకు మధ్య దూరం కొట్టొచ్చినట్టు కనబడుతుంది... ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కొన్యాల గ్రామానికి చెందిన సునీత రెడ్డి అనుచరుడు రామచంద్రారెడ్డిని మండల అధ్యక్షుడిగా నియమించడం, ఆయన ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్ణయించడంపై తెలంగాణ ఉద్యమకారులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు... అంతంత మాత్రంగా ఉన్న బిఆర్ఎస్ పరిస్థితి అదో పాతాళానికి చేరే పరిస్థితికి నెలకొంది.. తనను నమ్మిన అనుచరులకి ప్రాధాన్యత ఇవ్వడంపై తెలంగాణ ఉద్యమకారులు తీవ్ర




అసంతృప్తిలో ఉన్నారు. మండల ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన వారు కూడా ఎమ్మెల్యే ఒంటెదు పోకడలపై విమర్శలు చేస్తున్నారు.... ఎమ్మెల్యే తన తీరు మార్చుకోకపోతే బిఆర్ఎస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని ఉద్యమకారులు పేర్కొన్నారు.

## చలో వరంగల్ బయలుదేరిన గులాబీ కార్యకర్తలు





సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్, కాసాల, హత్నూర, దేవులపల్లి, చింతల్ చెరువు, తదితర గ్రామాల నుండి చలో వరంగల్ రజోత్సవ సభ కు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆదివారం పార్టీ జెండాను ఎగరవేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్లు లో మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు, ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని బంగారు తెలంగాణ సాధించి బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను పెట్టిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందన్నారు.ద
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పథకాలను తుంగలో తొక్కి ఎడారి తెలంగాణగా మార్చింది అన్నారు.ఎన్నికల్లో మాయమాటలు చెప్పి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఎగనం పెట్టి హైడ్రా పేరుతో అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. అధికారంలోకి రాబోయేది బిఆర్ఎస్ పార్టీ అని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు తరలి వెళ్లారు.

## కార్మికులకు కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలి. మే 20న దేశ వ్యాప్త సమ్మెను. జయప్రదం చెయాలి...




సత్యమేవ జయతే. వికారాబాద్ జిల్లా.. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నీ సీఐటీయూ కార్మిక యూనియన్ జిల్లా ఆఫీస్ లో జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రామ్ మోహన్‌లి పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు నెలకు 26వేలు ఇవ్వాలి. ప్రమాద బీమా సౌకర్యం 20లక్షలు కల్పించాలి. అన్ని రంగాల్లో వెల్ఫేర్ బోర్డులు ఏర్పాట్లు చెయ్యాలి. ఉద్యోగ భద్రత కల్పించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ అన్నారు.100 ఏండ్లుగా పోరాడి సాధించుకున్న ఉద్యోగ కార్మికుల చట్టాలను ఈ పాలకులు అమలు చెయ్యకుండా హక్కులను కాలరస్తున్నారు. 29రకాల కార్మిక చట్టాలను దేశంలో ఉన్న బీజేపీ పాలకులు 4 లేబర్ కోడ్ లుగా మార్చి, పనిగంటలు 8గంటల నుండి 12గంటల డ్యూటీ పనులు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.దీనిని వెనక్కి కొట్టేందుకు ఎర్రజెండా సీఐటీయూ యూనియన్ గా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు అంటుంది. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ ఈ పాలకులు ఉద్యోగ కార్మికులకు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అందరికీ ఉచిత విద్య ,వైద్యం ఉపాధి కల్పించాలి. ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి. మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను అన్నిరంగాల ల ఉద్యోగ కార్మికులు పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ నాయకులు ఆనందం మసయ్య బాబూరావు మణెమ్మ నర్సింలు లక్ష్మయ్య మల్లయ్య పాండు సంజీవ్ బిచయ్య, శ్రీనివాస్ రాజు ఉషాయ్ మోహన్ శివ కుమార్ నర్సింలు నాగేష్ బలమని తదితరులు పాల్గొన్నారు

# ఓరుగల్లు జనసంద్రమయ్యేలా.. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో సభకు తరలిన నాయకులు





సత్యమేవ జయతే - కొండాపూర్ కొండాపూర్ : అభివృద్ధి ప్రదాత, బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఇవాళ జరుగనున్న రజతోత్సవ సభకు కొండాపూర్ మండలం నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలి వెళ్లారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ జెండాను అవిష్కరించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సంగారెడ్డిలో ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించి ఈ కార్యక్రమం విజయవంతం కోసం ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేలా ఉద్యమ కార్యాచరణపై సభలో దిశానిర్దేశం చేస్తారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని, బీఆర్ఎస్‌ను ఆశీర్వదించడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పద్మావతి పాండురంగం, మాజీ సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్, కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, సొసైటి చైర్మన్ పవన్‌కుమార్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు రుక్మోద్దీన్, రాంచందర్, వైస్ ఎంపీపీ లక్ష్మీరాంచందర్, మాజీ మండల రైతు బంధు సమితి అధ్యక్షులు పట్లోళ్ల మల్లేశం, మాజీ సర్పంచ్‌లు షఫీ, నర్సింహులు, ఫయిం, సంగారెడ్డి, మాణయ్య, నాయకులు మల్లాగౌడ్, అనిల్, ఇంద్రారెడ్డి, అరవింద్‌రెడ్డి, జలీల్, రఘునాథ్‌రెడ్డి, అంజీరెడ్డి, రవి, ప్రేమనందం, సంతోష్‌రెడ్డి, ప్రకాశం, రాజాగౌడ్, వీరేశం, దేవెందర్, రాందాస్, నగేష్, వెంగళ్‌దాస్ విఠల్, వినోద్, సాజీద్, సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ విలువలు కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా....తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం. ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం మోమిన్ పేట్ మండల కేంద్రం దుర్గంచెర్వు గ్రామం లో మోమిన్ పేట్ మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు కృష్ణ ఆధ్వర్యంలోజై బాపు.. జై భీమ్.. జై సంవిధన్ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది రాజ్యాంగం పై ప్రజలకు పూర్తి అవగాహనా కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టత్మకంగా చెపట్టిన ఈ కార్యక్రమంలో ఈ సందర్బంగా ప్రతిజ్ఞ చేసి కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మర్పల్లివ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డిమర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేష్ సురేందర్ సిరాజ్ సుభాష్ గౌడ్ మోమిన్ పేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ రాజ్ కుమార్ అనిల్ దుర్గ%శీ% చెరువు గ్రామ అధ్యక్షులు రమేష్ శ్రీనివాస్ గౌడ్ నరసింలు జనార్దన్ జంగయ్య సత్య నారాయణ గౌడ్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్.. గంగ్వార్ లో ఎగిరిన గులాబీ జెండా .... కదం తొక్కిన గులాబీ సైన్యం...






సత్యమేవ జయతే, ఏప్రిల్ 27, కుత్బుల్లాపూర్ ప్రతినిధి :-తాండూర్ నియోజకవర్గం గంగ్వార్ గ్రామం లో "ఛలో వరంగల్" రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పి రంగారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు జెండా ఊపి ప్రారంభించాయి.
ఈ సందర్భంగా పలువురు బి ఆర్ ఎస్ కార్యకర్తలు మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా 2001 లో తెలంగాణ జాతిపిత కేసీఆర్ ఆధ్వర్యంలో స్థాపించబడిన బిఆర్ఎస్ పార్టీ అనంతరం ఎన్నో ఆటుపోట్లు, త్యాగాల నడుమ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని.. అదే స్ఫూర్తితో, అకుంఠిత దీక్షతో బంగారు తెలంగాణగా మార్చిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు . తెలంగాణ రాష్ట్ర సంక్షేమం,అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీ వల్లనే సాధ్యమని వ్యాఖ్యానించారు. అనంతరం చలో వరంగల్ రజతోత్సవ వేడుకలకు అసంఖ్యాకంగా తరలివస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులకై ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పి. రంగారెడ్డి, ఇ.భీమ్ రెడ్డి, కే.గోపాల్ రెడ్డి, ఇ. సుదర్శన్ రెడ్డి, పి.భీమిరెడ్డి, తలారి విట్టల్, ఉరడి నర్సింలు, లోవడ అంజులప్ప, మాల మొగులప్ప, తలారి రాములు, మాల అంజిలప్ప, మాల ఉదయ్, మాల నరసింహ, మాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఖని ధర్మాసుపత్రిలో పెద్దపల్లి కలెక్టర్ సతీమణి ప్రసవం.. ఆయన తీరు అందరికీ ఆదర్శం



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : ఆయన సాదాసీదా వ్యక్తి కాదు.. జిల్లాకే బాస్.. హంగు అర్భాటాలకు కొదవ లేకున్నా.. తన సతీమణిని ఖని ప్రభుత్వ ధర్మాసుపత్రి లో ప్రసవం చేపించి, ప్రభుత్వ అసుపత్రులపై నమ్మకం కలిగించారు. ఇతర అధికారులకు ఆదర్శంగా నిలిచారు. వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా కోయ శ్రీహర్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన విధుల్లో చేరిన నాటి నుంచి విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ క్రమంలో తన భార్య విజయ రెండో కాన్పుకోసం ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా గోదావరిఖని ధర్మాసుపత్రిలోనే మొదటినుంచి చూపిస్తున్నారు. ఈ క్రమంలో పురిటి నొప్పులు రావటం తో శనివారం రాత్రి ఖని ధర్మసుపత్రిలోనే వైద్య బృందం డాక్టర్ అరుణ, లక్ష్మి, స్వాతి, శిరీష, రాజేష్, భానులక్ష్మి లు విజయకు ఆపరేషన్ చేసి ప్రసవం చేయగా పండంటి మగబిడ్డ జన్మించాడు. కాగా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆసుపత్రిని సందర్శించి వైద్యులను అభినందించారు. దీంతో కలెక్టర్ తీరును అందరూ ప్రశంసిస్తున్నారు.

ఈరోజు తెలంగాణ ప్రజల ఆయుధం..



## ఎడిటోరియల్

# ప్రమాద ఘంటికలు

మహారాష్ట్రలోని మరాఠ్వాడా ప్రాంతంలో అన్నదాతల ఆత్మహత్యలు గత ఏడాది తొలి మూడు నెలలతో పోల్చితే ఈ సంవత్సరం అదే కాలంలో 32 శాతం పెరిగాయన్న వార్త ప్రమాద ఘంటికల్ని మోగిస్తోంది. మరాఠ్వాడా ప్రాంతంలోని 8 జిల్లాల్లో ఈ ఏడాది జనవరి నుంచి మార్చి మధ్య 269 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అధికారిక నివేదిక ప్రకారం.. గతేడాది ఇదే కాలంలో 204 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో పోలిస్తే ఈ సారి రైతన్నల ఆత్మహత్యలు 32 శాతం పెరగడం ఆందోళనకరం. బీడ్ జిల్లాలో ఈ కేసులు అత్యధికంగా పెరిగాయి. 2024 మొదటి మూడు నెలల్లో 44 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా ఆ సంఖ్య 2025లో 71 కి పెరిగింది. అంటే 61.36 శాతం పెరిగిందన్నమాట! అన్నదాతల ఆత్మహత్యలకు పంటలు దెబ్బతినడం, పండిన చోట కూడా ధరలు గిట్టుబాటు కాక వెరసి ఆర్థిక ఇబ్బందులే కారణమని వార్తా కథనాలు వెల్లడిస్తున్నాయి. కాబట్టి డబుల్ ఇంజన్ సర్కారుగా గొప్పలు చెప్పుకొనే మహాయుతి పాలన అక్కడి రైతులను తీవ్ర కష్టాల్లోకి నెడుతున్నదని స్పష్టమవుతోంది. ఓట్ల కోసం 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతుల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దానిని అమలు చేయకపోవడం మోసపూరితం. పంట రుణాల మాఫీకి వెంటనే చర్యలు చేపట్టాలన్న రైతాంగ ఆందోళనలు, వాటికి ప్రతిపక్షాల మద్దతు పెరుగడంతో మరాఠ్వాడా రగిలిపోతోంది.

మహారాష్ట్రలో నేడు నెలకొన్న దుస్థితి రేపు ఆంధ్రప్రదేశ్‌లో కూడా తలెత్తే ప్రమాదం పొంచివుంది. గడచిన ఖరీఫ్‌లో రాష్ట్రంలోని 466 మండలాల్లో డ్రైస్పెల్ (బెట్ట) పరిస్థితులు నెలకొనగా ప్రభుత్వం కేవలం 54 మండలాలనే కరువు గా ప్రకటించింది. అనావృష్టి, కాల్వ చివరలకు సాగు నీరందక రాష్ట్రంలోని దాదాపు మూడింట రెండు వంతుల భూభాగంలో పంటలు పూర్తిగా నాశనం కావడమో దెబ్బతినడమో జరిగింది. పులి మీద పుట్రలా తుఫాను, వరద నష్టాలు. వీటన్నిటితో పంట నష్టం సంభవించగా ఆమాత్రం పండిన పంటలకు సైతం గిట్టుబాటు ధర లేని పరిస్థితి. 2023-24 సీజన్ తో పోల్చితే 2024-25 ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు, డబ్బు చెల్లింపు మెరుగు పడినా తాజా రబీలో ఆ పరిస్థితి కనిపించడంలేదు. వ్యాపార పంటల్లో ముఖ్యమైన మిర్చి కొనుగోళ్లు, ధర గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్‌లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకుంటాయని ఘనంగా చెప్పారేతప్ప ఇంకా ఏ రైతుకూ ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. అసలు ఆ స్కీమ్‌కి సంబంధించిన నిర్దిష్ట మార్గదర్శకాలు కూడా ఇప్పటికీ విడుదల చేయకపోవడం పాలకుల చిత్తశుద్ధి లేమికి నిదర్శనం. మిగిలిన పంటల ధరలు కూడా రైతుకు సానుకూలంగా లేవు.

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తే ప్రమాద తీవ్రత అర్థం అవుతుంది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో రైతులు, కౌలు రైతులు పంట నష్టాలు, అప్పుల భారాన్ని తట్టుకోలేక తనువు చాలిస్తున్న వార్తలు వస్తున్నాయి. విషాదకరమైన ఈ పరిణామం రానున్న రోజుల్లో మరింత పెరిగే ప్రమాదమూ ఉంది. కరువు ప్రకటించిన మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో చదివే పిల్లలకు మధ్యాహ్న భోజనం పెడతామని మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. అది కూడా ఒక న్యాయవాది వేసిన పిల్ మూలంగా వచ్చిన ప్రకటనేతప్ప తనంతట తానుగా చేసింది కాదు. కరువు, వరద బాధిత రైతాంగానికి పంటల బీమా పరిహారం గానీ ఇన్‌పుట్ సబ్సిడీ కానీ చెల్లించలేదు. ఇక కేంద్రం నుండి రావలసిన వరద, తుఫాను సహాయం కూడా అంతంత మాత్రమే! అంతో ఇంతో సహాయకారిగా వున్న 'ఉపాధి' పనుల కల్పన కూడా మందగించింది. పైపెచ్చు అందులో వేతన భాగం తగ్గి, మెటీరియల్ భాగాన్ని పెంచడంవల్ల ఆపన్నులకు పనులు లభించడం లేదు. చేసిన పనులకూ దినసరి వేతనం గత ఏడాదితో పోల్చితే 52 రూపాయలు తగ్గడం దారుణమైన విషయం. వేతన బకాయిలు షరా మామూలే! రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని గ్రామీణ ప్రజలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం తనకు తాను పూనుకోకపోతే ప్రజా సంఘాలు ఉద్యమాల ముల్లుగర్రతో పొడవాలి. లేకపోతే రాష్ట్రంలోని వెనుకబడిన కరువు పీడిత ప్రాంతాల్లో మరాఠ్వాడా లాంటి దుస్థితి నెలకొనే ప్రమాదముంది!

# మానవత్వానికి మాయని మచ్చ



కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘటన అమానవీయమైనది. మానవత్వమే తలదించుకునే విధంగా ఆ హత్యాకాండ జరిగింది. అందులో మరణించిన వారి కుటుంబాలకు జరిగిన నష్టాన్ని, వ్యక్తులుగా, సంస్థలుగా, ప్రభుత్వాలుగా ఎవ్వరం భర్తీ చేయలేం. ఇటీవల జరిగిన ఘటనల కన్నా ఇది కోట్లాది మందిని కలవరపరిచింది. భూతల స్వర్గంగా భావిస్తున్న కశ్మీర్‌ను చూడాలని వెళ్లిన పర్యాటకులకు జరిగిన ఈ ఘోర అనుభవాన్ని ఎవ్వరూ జీర్ణించుకోలేకపోతున్నారు. అన్ని రాజకీయ పార్టీలు దీనిని ముక్తకంఠంతో ఖండించాయి. ఇతర ప్రజా సంస్థలు, సంఘాలు, వ్యక్తులు అందరూ ఈ నరమేధాన్ని తీవ్రంగా నిరసిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇందుకు తగిన విధంగానే ప్రతిస్పందించింది. ఈ దుర్ఘటనకు కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్)ను, దానికి సహకారం అందించారని భావించిన లష్కర్ ఎ తోయిబాను, దీనికి వెన్నుదన్నుగా ఉన్నదనుకుంటున్న పాకిస్థాన్‌ను లక్ష్యంగా చేసుకొని చర్యలు చేపట్టింది. తక్షణమే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను రద్దు చేయడం, నీటి ఒప్పందాలను వెనక్కు తీసుకోవడంతోపాటు ఇంకా అనేక చర్యలు చేపట్టింది. సరిహద్దులను మూసివేయడం కూడా వెంటనే అమలు చేశారు. అదే విధంగా దాడికి బాధ్యులైన వారి లక్ష్యంగా గాలింపు ముమ్మరం చేశారు. ఇవన్నీ ఊహించినవే. ప్రజల నిరసన, ప్రభుత్వ తీవ్ర నిర్ణయాలు, రాజకీయ ఏకాభిప్రాయం అన్ని కూడా అనుకూలంగానే. అయితే వీటన్నింటికి తోడుగా కశ్మీర్ ప్రజల్లో పెల్లుబుకిన నిరసన, హత్యాకాండపట్ల వాళ్ల ఆవేదన భారత ప్రభుత్వానికి ఎంతో నైతికంగా గొప్ప విజయం. కశ్మీర్‌లోని చాలా చోట్ల ప్రజలు వీధుల్లోకి వచ్చి, ఇది ఒక మతం మీద జరిగిన దాడి కాదని, మానవత్వం మీద జరిగిన దురాగతంగా ప్రకటించారు. నేను చూసిన కొన్ని మీడియాల్లో ముఖ్యంగా శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో మాట్లాడిన మాటలు, నిరసన తెలిపిన తీరు ఉగ్రవాదులకు చెంపపెట్టుగా భావించాలి. శాంతి కావాలి, కశ్మీర్‌లు భారత్ వైపే, మాకు టెర్రరిజం వద్దు అంటూ ప్రదర్శించిన ప్లకార్డులు గత కొంత కాలంగా కశ్మీర్ ప్రజల్లో ఉన్న భావాలను బయటపెట్టాయి. కశ్మీర్ ప్రజలు అటు టెర్రరిస్టులతో, ఇటు సైన్యంతో చాలా ఇబ్బందులు పడ్డారు. కానీ ఈ రోజు వాళ్లు భారత్ వైపే అని ప్రకటించి తమ మార్గాన్ని చాటుకున్నారు. గత ఇరవైఐదు ఏళ్లలో అధికారిక లెక్కల ప్రకారం 2000 నుంచి 2025 మార్చి వరకు దాదాపు 22,415 మంది మరణించినట్లు తెలుస్తున్నది. ఇందులో సాధారణ పౌరులు 4980 మంది, సైనిక బలగాల నుంచి 3623 మంది, ఉగ్రవాదులు, చొరబాటుదారులుగా భావించిన వాళ్లు 13,390 మంది, వివరాలు తెలియని వాళ్లు 422 మంది వున్నారు. ఇందులో ఎక్కువ మంది అంటే సైనిక బలగాలు మినహాయించి మిగతావాళ్లంతా కశ్మీరీలే. ఎన్నో కుటుంబాలు ఎందరినో కోల్పోయాయి. ఇదంతా కశ్మీరీల మెదళ్లను తొలుస్తున్నది. గత కొంతకాలంగా కొంత ప్రశాంత వాతావరణం ఏర్పడింది. 2018 సంవత్సరంలో 228 ఉగ్రవాద దాడులు జరగగా, 2023లో అది 46కు తగ్గింది. పర్యాటకుల సంఖ్య కూడా బాగా పెరిగింది. 2020లో 34 లక్షల మంది పర్యాటకులు కశ్మీర్‌కు రాగా, 2023లో అది 2 కోట్ల 35 లక్షలకు పెరిగింది. ప్రస్తుత సంవత్సరం కేవలం 26 రోజుల్లోనే 8 లక్షల 14 వేల మంది తులిప్ గార్డెన్‌ను సందర్శించారు. కశ్మీర్ పర్యాటక రంగం అక్కడి ప్రజలకు ప్రధాన జీవనాధారం. పదిహేను వేల హౌస్ బోట్స్ ఉన్నాయి. మూడు వేలకు పైగా హోటల్ గదులున్నాయి. లెక్కలేనన్ని వాహనాలు, వేలాది టూర్ గైడ్స్, ఇతర చిన్నచిన్న దుకాణాలు పర్యాటకం మీద ఆధారపడి జీవిస్తున్నారు. నిరుద్యోగం రేటు కూడా తగ్గింది. 2019 20లో నిరుద్యోగ రేటు 6.7 శాతం ఉండగా, 2023 24 లో అది 6.1కు పడిపోయింది. అయితే పహల్గాం దాడి తర్వాత దాదాపు 62 శాతం కుటుంబాలు కశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నాయి. ఇది కశ్మీర్ ప్రజల మీద తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశముంది. అయితే టివి చానెల్స్‌లో మాట్లాడిన వాళ్లలో పర్యాటక రంగం గురించి మాట్లాడిన వాళ్లు ఉన్నారు. అయితే దానికి సంబంధం లేకుండా ఒక మానవత దృక్పథం మేరకు ఈ దాడిని ఖండిస్తున్నామని అన్న వాళ్లు కూడా ఉన్నారు. కశ్మీర్ సమస్య ఈనాటిది కాదు. దీని మీద వందల పుస్తకాలు వచ్చాయి. ఎంతో మంది నివేదికలు రూపొందించారు. ప్రభుత్వాలు ఎన్నో ప్రయత్నాలు చేశాయి. కాని సమస్య కొలిక్కి రాలేదు. దీనికి కారణం పరిస్థితులే. కానీ ఈ రోజు పరిస్థితులు మారాయి. ముఖ్యంగా కశ్మీర్ ప్రజల్లో గతంలో పాకిస్థాన్‌తో ఉన్న స్నేహ దృక్పథం ఇప్పుడు పూర్తిగా పోయినట్టు కనిపిస్తున్నది. కేంద్రం 2019లో 370 ఆర్టికల్ రద్దు చేసి కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని తీసివేసిన తర్వాత కేంద్రం పట్ల కశ్మీర్‌లో వ్యతిరేకత పెరిగిన మాట వాస్తవం. అది గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వ్యక్తమైంది. అయితే ఇప్పుడు వివాదాన్ని కశ్మీరీలు ప్రజాస్వామ్యయుతంగా పరిష్కరించుకోవాలని భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. నిన్న, మొన్న టివి చానళ్లలో మాట్లాడిన యువకులు, యువతులు కూడా దీనిని ప్రస్తావించి, దీనిని మేము ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఆలోచిస్తామని చెప్పడం మంచి పరిణామం. అదే విధంగా భారతదేశంలోనే తాము భాగమని, పర్యాటక రంగం ద్వారా తాము జీవిస్తున్నామని, అది కూడా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజల సహకారంతో తాము ఇక్కడ మనుగడ సాగిస్తున్నామని ప్రకటించడం కూడా ఆహ్వానించదగిందే. అయితే ఇక్కడే ప్రభుత్వాలు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం చాలా సమయస్ఫూర్తితో వ్యవహరించాలని నిపుణులు, దౌత్యవేత్తలు భావిస్తున్నారు. అమెరికాలోని పిట్స్‌బర్గ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ సంజయ్ కౌల్ ఈ విషయమై చాలా వివరమైన వ్యాసం రాశారు. భారతదేశం ఈ విషయంలో దృఢమైన వైఖరిని కలిగి ఉండాలి. రక్షణపరమైన చర్యలు చేపడుతూనే, విద్యా విధానంలో సమూలమైన మార్పులు, మతపరమైన సంస్థల్లో సంస్కరణలు చేపట్టాలి. అదే విధంగా ప్రజల అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి వేదికలు, అవకాశాలు కల్పించాలి' అంటూ తన స్పష్టమైన వైఖరిని వెల్లడించారు. ఇందులో మొదటి అంశాన్ని కేంద్రప్రభుత్వం చాలా తీవ్రంగానే తీసుకుంటున్నది. అనివార్యమైతే యుద్ధం దాకా కూడా భారత ప్రభుత్వం వెళ్లవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. మిగతా విషయాలను ప్రస్తుతం కాకపోయినా పరిస్థితులు చల్లబడిన తర్వాత ప్రభుత్వం అక్కడి ప్రజల మనసులను గెలుచుకోవడానికి ప్రయత్నిస్తుందని భావించవచ్చు. ముఖ్యంగా యువతలో నెలకొన్న నిరుద్యోగం, నైరాశ్యం గురించి ఆలోచించి పథకాలు రచించాలి. అందులోనే సంజయ్ కౌల్ మరొక విషయాన్ని చెప్పారు. ఇప్పటి వరకు కశ్మీరీ యువతకు బయటి ప్రపంచం గురించిన అవగాహన లేదు. చాలా మంది ఉగ్రవాదుల ఊబిలోకి వెళ్లి ఉన్మాదంతో విచక్షణను కోల్పోయినట్టు ఆయన తెలిపారు. అందుకే జీవితం పట్ల భరోసా, భవిష్యత్ మీద ఆశ కల్పిస్తే సరైన మార్గంలో యువత పయనించి శాంతి మార్గంలోకి వచ్చే అవకాశముంటుంది. అదే విధంగా, కశ్మీరీలకు కూడా సంజయ్ కౌల్ ఒక సూచన చేశారు. ఇప్పటి వరకు చీకటిలో ఉన్న కశ్మీరీలకు ఇది ఒక చెడు అనుభవం. ఇప్పటికైనా ప్రపంచ గమనాన్ని అర్థం చేసుకొని శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో జీవించడానికి ముందుకు రావాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపట్ల నాకు ఏకీభావం ఉంది. అంతేకాకుండా ఆశాభావం కూడా ఉంది. ప్రభుత్వం ఒక వైపు ఉగ్రవాదాన్ని, పాకిస్థాన్ కుటిలత్వాన్ని ఎండగడుతూనే, రెండో వైపు ప్రజల్లో ప్రస్తుతం వచ్చిన మార్పుకు అనుగుణంగా చర్యలు చేపట్టి విద్య, ఉద్యోగం, సంక్షేమ పథకాలను మరింత వేగవంతం చేస్తే ఎవ్వరూ కూడా రక్తపాతం వైపు వెళ్లే అవకాశం ఉండదు. ఇటీవల కశ్మీరీ యువతీ యువకుల్లో అన్ని ప్రాంతాల వాళ్లలాగా ప్రశాంత జీవనం గడపాలనే కోరిక బలంగా ఉన్నట్టు కనిపిస్తున్నది. అటు ప్రభుత్వం, ఇటు కశ్మీరీ ప్రజలు శాంతి కోసం, ప్రజాస్వామ్యం కోసం అంతిమంగా దేశ సమగ్రత కోసం తమ తమ పరిధుల్లో సానుకూలంగా వ్యవహరిస్తే ఇటువంటి ఘోరాలలో ఇదే చివరిది కావచ్చు. దీనికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాలి.

# మేధో సంపత్తితోనే ఆర్థిక ప్రగతి



మేధో సంపత్తి హక్కులు (ఐపిఆర్) అనేది ఆవిష్కరణలు, సాహిత్యం, కళాత్మక రచనలు, వాణిజ్యంలో ఉపయోగించే చిహ్నాలు వంటి సృష్టిని రక్షించే చట్టపరమైన హక్కులు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆవిష్కరణ- ఆధారిత వృద్ధివైపు మారుతున్నందున మేధో సంపత్తి హక్కులు గత కొన్ని దశాబ్దాలుగా గణనీయమైన దృష్టిని ఆకర్షించాయి. ఈ హక్కులు ఆవిష్కర్తలు తమ పనిని ఎలా ఉపయోగించాలో నియంత్రించడానికి ప్రయోజనం పొందడానికి సహాయం చేస్తాయి. ఈ హక్కుల ప్రధాన రకాల్లో పేటెంట్లు, కాపీరైట్‌లు, ట్రేడ్‌మార్క్‌లు, వాణిజ్య రహస్యాలు, పారిశ్రామిక డిజైన్‌లు, భౌగోళిక సూచనలు ఉన్నాయి. ఈ హక్కులు సృష్టికర్తలకు ఒక నిర్దిష్ట కాలానికి వారి సృష్టిపై ప్రత్యేక నియంత్రణను ఇస్తాయి. ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవాన్ని ఏటా ఏప్రిల్ 26న 'పేటెంట్లు, కాపీరైట్, ట్రేడ్‌మార్క్‌లు, డిజైన్‌లు రోజువారీ జీవితంపై ఎలా ప్రభావం చూపుతాయో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. 2000లో ప్రపంచ మేధో సంపత్తి సంస్థ (డబ్లుఐపిఒ) ఏప్రిల్ 26ని ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవంగా ఎంపిక చేసింది. ఈ 2025 సంవత్సర వేడుక మేధో సంపత్తి, సంగీతంపై దృష్టిపెడుతుంది. సంగీత పరిశ్రమలో హక్కులు, ఆవిష్కరణ విధానాలు సృష్టికర్తలు, వ్యవస్థాపకులు సంగీత పరిశ్రమకు తాజా ఆలోచనలను తీసుకురావడానికి, పాటల రచయితలు, స్వరకర్తలు, ప్రదర్శకుల పనిని రక్షించడానికి ఎలా శక్తినిస్తాయో అన్వేషించడం లక్ష్యంగా ఉన్నాయి. మేధో సంపత్తి వ్యక్తులు, వ్యాపారాలు సమాజానికి చట్టపరమైన రక్షణ, పోటీప్రయోజనం, ఆదాయ అవకాశాలు, పెట్టుబడులను ఆకర్షించడం, ఆవిష్కరణ, సృజనాత్మకతను ప్రోత్సహించడం, ఆర్థిక వృద్ధి, ప్రపంచ గుర్తింపు, విస్తరణ, వ్యక్తిగత గుర్తింపు మొదలైన అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అంతర్జాతీయ మేధో సంపత్తి సూచికలో, యునైటెడ్ స్టేట్స్ 95.48% స్కోరుతో సూచికలో ముందుంది, తరువాత యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్ ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు వాటి ఆర్థిక, విద్య, సాంకేతిక ప్రయోజనాలతో ముడిపడి ఉన్న కొన్ని ముఖ్యకారణాల వల్ల ఎక్కువ మేధో సంపత్తి హక్కులను పొందడంలో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వారి సంపత్తి హక్కుల (ఐపి) ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ప్రపంచ మేధో సంపత్తి హక్కుల సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ వాణిజ్య మేధోసంపత్తి హక్కులు (టిఆర్ఐపిఎస్) ఒప్పందం ద్వారా ప్రపంచ మేధో సంపత్తి నియమాలపై విధాన ప్రభావంతోపాటు బలమైన పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డి) పెట్టుబడి, అధునాతన విద్య, ఆవిష్కరణ వ్యవస్థలు, బలమైన చట్టపరమైన %ఎ% మేధోసంపత్తి మౌలిక సదుపాయాలు, జ్ఞాన- ఆధారిత ఆర్థిక వ్యవస్థ, వనరులు ప్రపంచ వ్యాపార వ్యూహం ఉన్నాయి. భారతదేశం పనితీరును చూసినప్పుడు, భారతదేశం 38.64% స్కోరుతో 42వ స్థానంలో స్థిరంగా ఉంది. ఇది స్థిరమైన మేధో సంపత్తి చట్రాన్ని సూచిస్తుంది. 64,480 దరఖాస్తులతో భారతదేశం పేటెంట్ దాఖలులో ప్రపంచవ్యాప్తంగా 6వ స్థానంలో ఉంది. ట్రేడ్‌మార్క్ దాఖలులో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా 4వ స్థానంలో ఉంది. గత సంవత్సరంతో పోలిస్తే 6.1% పెరుగుదల. ఇది భారతదేశం బ్రాండ్‌పై పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తోంది. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో, భారత పేటెంట్ కార్యాలయం 1 లక్షకు పైగా పేటెంట్లను మంజూరు చేసింది. ఇది మునుపటి సంవత్సరం కంటే గణనీయమైన పెరుగుదల. ఇప్పటికీ భారతదేశంలో మేధో సంపత్తి హక్కులు చారిత్రాత్మకంగా ఆర్థిక, చట్టపరమైన, విద్య, సాంస్కృతిక కారణాల వల్ల అభివృద్ధి చెందిన దేశాల కంటే వెనుకబడి ఉన్నాయి. భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తిలో సాపేక్షంగా తక్కువ శాతాన్ని పరిశోధన, అభివృద్ధిలో 0.7% పెట్టుబడిపెడుతుంది. ఇది అభివృద్ధి చెందిన దేశాలలో దాదాపు 2-3%. భారతదేశంలో అగ్రశ్రేణి సంస్థలు (ఐఐటిలు, ఐఐఎస్‌సి వంటివి) ఉన్నప్పటికీ, ఆవిష్కరణ మేధోసంపత్తి హక్కుల అవగాహన కోసం మొత్తం పర్యావరణ వ్యవస్థ అసమానంగా ఉంది. భారతదేశంలో మేధో సంపత్తి హక్కుల దాఖలు అమలు ప్రక్రియ సంక్లిష్టంగా, తక్కువ వనరులతో కూడుకున్నది. పేటెంట్ ఆమోదాల కోసం ఎక్కువసేపు వేచిఉండటం బలహీనమైన అమలు మేధో సంపత్తి హక్కుల దాఖలు చేయడానికి ప్రేరణను తగ్గిస్తుంది. మేధో సంపత్తి హక్కుల నమోదు ముఖ్యంగా పేటెంట్లు అంతర్జాతీయ దాఖలు ఖరీదైనది. విద్యార్థులు, నిపుణులలో కూడా మేధో సంపత్తి హక్కుల విలువ గురించి అవగాహన లేకపోవడం ఒక లోపమే. భారతదేశ ఆర్థిక వ్యవస్థ హైటెక్ ఉత్పత్తి ఆవిష్కరణల కంటే సేవల ద్వారా (ఐటి, అవుట్‌సోర్సింగ్ కన్సల్టింగ్ వంటివి) ఎక్కువగా నడపబడుతోంది. భారతదేశం దాని మేధో సంపత్తి విధానాలపై అంతర్జాతీయంగా, ముఖ్యంగా అమెరికా వంటి దేశాల నుండి విమర్శలను ఎదుర్కొంది. దేశంలో మేధోసంపత్తి పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి, భారత ప్రభుత్వం 2016లో అన్ని మేధో సంపత్తి హక్కులలను ఒకే దార్శనిక పత్రంలోకి చేర్చి, మేధోసంపత్తి హక్కుల చట్టాల అమలు, పర్యవేక్షణ సమీక్ష కోసం ఒక సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. స్టార్టప్‌లు తమ పేటెంట్, డిజైన్ లేదా ట్రేడ్‌మార్క్ అప్లికేషన్‌లను దాఖలు చేయడానికి, ప్రాసెస్ చేయడానికి 2016లో స్టార్టప్‌ల మేధో సంపత్తి రక్షణ పథకం (ఎస్ఐపిపి) వంటి కొన్ని కీలక చర్యలు ప్రారంభించబడ్డాయి. నేషనల్ లా యూనివర్సిటీలు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు సహా 38 విశ్వవిద్యాలయాలలో మేధో సంపత్తి హక్కుల అధ్యయనం, విద్య, పరిశోధన, అవగాహనను ప్రోత్సహించడానికి డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి) ఉన్నత విద్యా సంస్థలలో ఐపిఆర్ చైర్ ప్రొఫెసర్లను నియమించింది. మేధోసంపత్తి హక్కుల రిజిస్ట్రేషన్/గ్రాంట్ ప్రక్రియలపై వినియోగదారులకు తక్షణ మద్దతు మార్గదర్శకత్వం అందించడానికి మేధోసంపత్తి హక్కుల సారథి చాట్‌బాట్ రూపొందించబడింది. భారతదేశంలో ప్రభావవంతమైన మేధో సంపత్తి హక్కుల అమలును గుర్తించడానికి ప్రోత్సహించడానికి 13 విభాగాలలో జాతీయ మేధో సంపత్తి అవార్డులను ఏటా ప్రదానం చేస్తారు. పేటెంట్ సముపార్జనను సులభతరం చేయడానికి పేటెంట్స్ (సవరణ) నియమాలు, 2024 ను నోటిఫై చేశారు. మేధో సంపత్తి హక్కుల పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి, స్టార్టప్‌లు తమ ఐపీని రక్షించుకోవడానికి

# మన ఇంటి పెరట్లో ఉండే పూల మొక్క ఇది.. తక్కువగా అంచనా వేయకండి..!



చిటికెడు మోతాదులో తీసుకుని ఒక టీస్పూన్ తేనె కలిపి రోజూ 2 సార్లు ఉదయం, సాయంత్రం భోజనానికి 30 నిమిషాల ముందు తీసుకోవాలి. ఇలా చేస్తుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారు కూడా ఈ మొక్కను ఉపయోగించవచ్చు. బిళ్ల గన్నేరు మొక్క ఆకులను 5 తీసుకుని వాటి నుంచి రసం తీయాలి. దీన్ని 2 నుంచి 3 ఎంఎల్ మోతాదులో రోజూ ఉదయాన్నే పరగడుపునే తీసుకోవాలి. ఇలా చేస్తుంటే హైబీపీ తగ్గుతుంది. బీపీ మరీ అధికంగా ఉంటే దీన్ని రాత్రి పూట నిద్రకు ముందు కూడా తీసుకోవచ్చు. దీంతో రక్త సరఫరా కూడా మెరుగు పడుతుంది.

స్త్రీల సమస్యలకు..

స్త్రీలలో రుతు సమయంలో వచ్చే నొప్పులను తగ్గించడంలో బిళ్ల గన్నేరు ఆకులు ఎంతో ఉపయోగపడతాయి. ఈ ఆకులను తీసుకుని నీటిలో వేసి మరిగించి కషాయంలా తయారు చేయాలి. కప్పు నీళ్లు అయితే అర కప్పు అయ్యే వరకు కషాయం తయారు చేయాలి. దీన్ని రోజూ పరగడుపునే 3 నెలల పాటు తీసుకోవాలి. ఇలా చేస్తుంటే స్త్రీలలో రుతుక్రమం సరిగ్గా అవుతుంది. రుతు సమయంలో వచ్చే నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. తీవ్ర రక్త స్రావం తగ్గుతుంది. హార్మోన్లు సరిగ్గా పనిచేస్తాయి. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. బిళ్ల గన్నేరు పువ్వులు, దానిమ్మ పువ్వుల నుంచి రసాన్ని తీసి వాటిని కలిపి ఆ రసాన్ని 1 లేదా 2 చుక్కల చొప్పున ముక్కులో వేస్తుంటే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ఈ మిశ్రమాన్ని చిగుళ్లపై వేస్తే చిగుళ్ల నుంచి కారే రక్తస్రావం తగ్గుతుంది. నోట్లో పుండ్లు, పొక్కులను కూడా ఈ మిశ్రమం తగ్గిస్తుంది. ఇలా బిళ్ల గన్నేరు మొక్కతో మనం అనేక లాభాలను పొందవచ్చు. (నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# సర్వ రోగ నివారిణి.. తిప్పతీగ.. మన చుట్టూ పరిసరాల్లోనే ఈ మొక్క పెరుగుతుంది..!



## సర్వ రోగ నివారిణి.. తిప్పతీగ.. మన చుట్టూ పరిసరాల్లోనే ఈ మొక్క పెరుగుతుంది..!

సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

మన చుట్టూ పరిసరాల్లో తీగ జాతికి చెందిన మొక్కలను మనం చాలానే చూస్తుంటాం. అయితే వాటిల్లో కొన్ని ఔషధ గుణాలు ఉండే మొక్కలు కూడా ఉంటాయి. వాటి గురించి చాలా మందికి తెలియదు. అలాంటి తీగ జాతికి చెందిన ఔషధ మొక్కల్లో తిప్పతీగ కూడా ఒకటి. ఇది మన చుట్టూ పరిసరాల్లోనే పెరుగుతుంది. కానీ దీన్ని చాలా మంది అంతగా గమనించి ఉండరు. ఈ మొక్క వెడల్పైన ఆకులను కలిగి ఉంటుంది. తీగ కాండం లావుగా ఉంటుంది. దీన్ని చాలా సులభంగా గుర్తు పట్టవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ మొక్క ఎక్కువగా కనిపిస్తుంది. తిప్పతీగకు ఆయుర్వేదంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. దీన్ని అనేక ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. తిప్పతీగను ఉపయోగించి అనేక వ్యాధులను కూడా నయం చేసుకోవచ్చు.

డయాబెటిస్ ఉన్నవారికి వరం..

ఒక టీస్పూన్ మోతాదులో తిప్ప తీగ జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు సేవిస్తుండాలి. ఇలా చేస్తుంటే కొద్ది రోజుల్లోనే షుగర్ లెవల్స్ పూర్తిగా తగ్గిపోతాయి. డయాబెటిస్ పూర్తిగా అదుపులోకి వస్తుంది. మధుమేహం ఉన్నవారికి తిపతీగ ఎంతో మేలు చేస్తుంది. తిప్పతీగను మనం ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. ఇది చాలా త్వరగా పెరుగుతుంది. తిప్పతీగ ఆకులను ఎప్పటికప్పుడు సేకరించి జ్యూస్ చేసుకుని తాగితే మేలు జరుగుతుంది. తిప్పతీగ జ్యూస్‌ను అర టీస్పూన్ మోతాదులో రోజుకు 2 సార్లు భోజనం చేసిన అనంతరం ఉదయం, సాయంత్రం సేవిస్తుండాలి. దీంతో జ్వరం తగ్గుతుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఒళ్లు నొప్పులు తగ్గిపోయి మళ్లీ యాక్టివ్‌గా మారుతారు.

ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ..

ఇన్‌ఫెక్షన్లు ఉన్నవారు తిప్ప తీగ జ్యూస్‌ను రోజూ తాగితే ఎంతో మేలు జరుగుతుంది. అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తగ్గించే శక్తి తిప్పతీగకు ఉంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. కనుక తిప్పతీగ అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తగ్గించగలదు. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మ ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి బయట పడవచ్చు. అంటు రోగాలు మన దరి చేరకుండా ఉంటాయి. తిప్పతీగ జ్యూస్‌ను సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోయి జీర్ణ వ్యవస్థ శుభ్రమవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. అజీర్తి ఉండదు. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపులో మంట సైతం తగ్గిపోతుంది.

జాగ్రత్త అవసరం..

తిప్పతీగ జ్యూస్‌ను పావు టీస్పూన్ మోతాదులో రోజూ రాత్రి పూట నిద్రకు ముందు సేవిస్తుండాలి. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఇలా తిప్పతీగ మనకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. అయితే తిప్పతీగ మనకు ప్రకృతిలో సహజంగానే లభిస్తుంది. కనుక దీని జ్యూస్‌ను కొనాల్సిన పనిలేదు. ఈ మొక్క అందుబాటులో లేదు అనుకున్న వారు దీని జ్యూస్‌ను కొని ఉపయోగించవచ్చు. అలాగే తిప్పతీగ ఆకుల పొడి కూడా మనకు మార్కెట్‌లో లభిస్తుంది. తిప్పతీగ కొందరికి పడదు. అలర్జీలను కలిగిస్తుంది. అలాగే కొందరికి విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక తిప్పతీగను వాడే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం ఉత్తమం. (నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# భారత్-పాక్ మధ్య యుద్ధం జరిగితే, అమెరికా-చైనా వైఖరి ఏమిటి?

పహల్గామ్ సంఘటన తర్వాత, భారతదేశం - పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. అటువంటి పరిస్థితిలో, అమెరికా, చైనా పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తాయా అనేది ప్రశ్న. అయితే, ఈసారి పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వడం అమెరికా, చైనా రెండింటికీ కొంచెం కష్టమే. దీనికి ఒక కారణం ఉంది. భారతదేశంతో రెండు దేశాల వాణిజ్య సంబంధాలు బలంగా కొనసాగుతున్నాయి. దీని గురించి వివరంగా తెలుసుకుందాం.%పహల్గామ్ ఉగ్రవాద సంఘటన తర్వాత, భారతదేశం-పాకిస్తాన్ మధ్య సంబంధాలు గణనీయంగా క్షీణించాయి. రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. సింధు జల ఒప్పందాన్ని భారతదేశం నిలిపివేస్తే, భారత విమానాలకు గగనతలం ఇవ్వకూడదని పాకిస్తాన్ నిర్ణయించింది. రెండు దేశాలు సరిహద్దులో తమ బలగాలను పెద్ద ఎత్తున మోహరించాయి. సరిహద్దు అవతల నుండి వస్తున్న స్వరాలు.. పాకిస్తాన్‌కు చైనా పూర్తి మద్దతు ఉన్నట్లు కనిపిస్తోంది. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తటస్థ కార్డు ఆడుతూ, భారత్-పాక్ రెండూ అమెరికాకు దగ్గరగా ఉన్నాయని అంటున్నారు. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే, రెండు దేశాల మధ్య యుద్ధం జరిగితే, అమెరికా-చైనా వైఖరి ఏమిటి?

అమెరికా సుంకాల భయం మొత్తం ప్రపంచాన్ని, ముఖ్యంగా చైనాను వెంటాడుతున్న తరుణంలో ఈ ప్రశ్న మరింత చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, చైనా %-% అమెరికా రెండింటికీ భారత మార్కెట్ అవసరం. రెండు దేశాలతో భారతదేశం ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లకు పైగా ఉంది. భారతదేశం చైనాతో వాణిజ్య లోటులో ఉంది. అమెరికాతో వాణిజ్య మిగులు ఉంది. అటువంటి పరిస్థితిలో, రెండు దేశాలకు భారతదేశం అవసరం. అటువంటి పరిస్థితిలో, ఇండో-పాక్ యుద్ధ సమయంలో, చైనా %-% అమెరికా, భారతదేశంతో తమ సంబంధాలను చెడగొట్టుకునే తప్పు చేయవంటున్నారు నిపుణులు. అది కూడా రెండు దేశాలు భారతదేశంలో తమ వ్యాపారాన్ని విస్తరించాలనుకున్నప్పుడు. భారతదేశం, అమెరికా, చైనా మధ్య ఎలాంటి వాణిజ్యం కొనసాగుతుందో తెలుసుకుందాం.

భారతదేశం %-% పాకిస్తాన్ మధ్య వివాదంలో డ్రాగన్ ఎప్పటికీ బహిరంగంగా బయటపడదు. అలాగే, భారతదేశానికి హాని కలిగించే విధంగా పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వదు. దీనికి ఒక ప్రధాన కారణం ఉంది. అది భారత్ %-% చైనా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లకు పైగా ఉండటం. మనం గణాంకాలను పరిశీలిస్తే, 2025 ఆర్థిక సంవత్సరంలో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం %ఖావి% 127.7 బిలియన్లుగా ఉంది. అయితే 2024 ఆర్థిక సంవత్సరంలో, ఈ వాణిజ్యం %ఖావి% 118.4 బిలియన్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో, భారతదేశం నుండి చైనాకు ఎగుమతులు 14.5 శాతం తగ్గి 14.25 బిలియన్ %ఖావి%లకు చేరుకున్నాయి. అయితే 2023-24లో ఇది 16.66 బిలియన్ %ఖా% డాలర్లుగా ఉంది. అయితే, దిగుమతులు 2023-24లో 101.73 బిలియన్ డాలర్ల నుండి 2024-25లో 11.52 శాతం పెరిగి 113.45 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా. 2023-24లో 85.07 బిలియన్ డాలర్లుగా ఉన్న చైనాతో వాణిజ్య లోటు గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 17 శాతం పెరిగి, 99.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం, చైనా భారతదేశానికి రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి.మరోవైపు, గల్వాన్ ఎన్‌కౌంటర్ తర్వాత రెండు దేశాల మధ్య వాణిజ్యం పెరిగినప్పటికీ, చైనా పెట్టుబడులలో భారీ తగ్గుదల కనిపించింది. అది దాదాపుగా అతితక్కువగా మారిందని చెప్పవచ్చు. అమెరికా సుంకాలు అమలు చేసినప్పటి నుండి, చైనా పరిస్థితి గణనీయంగా దిగజారింది. అమెరికా చైనాపై భారీ సుంకాలను విధించింది. అటువంటి పరిస్థితిలో, చైనా కళ్ళు మరోసారి భారత మార్కెట్‌పై పడ్డాయి. భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి భారతదేశం విధించే ప్రతి షరతును అంగీకరించడానికి చైనా ఇప్పుడు సిద్ధంగా ఉంది. భారతదేశంలో చైనా కంపెనీలు చేసే ఏదైనా జాయింట్ వెంచర్‌లో, ఆ చైనా సంస్థకు మైనారిటీ వాటా ఉంటుందని భారతదేశం స్పష్టంగా చెబుతోంది. దీనిని చైనా కంపెనీలు అంగీకరించాయి. భారతదేశం కూడా అనేక ఇతర షరతులు విధించింది. అటువంటి పరిస్థితిలో, భారతదేశం %-% పాకిస్తాన్ మధ్య జరుగుతున్న దౌత్య యుద్ధంలో చైనా జోక్యం చేసుకోకపోవచ్చుంటున్నారు నిపుణులు.

మరోవైపు, భారతదేశం %-% అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్యం చిన్నదేం కాదు. 2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం %-% అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం %వి%131.84 బిలియన్లు. దీని అర్థం అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉండటం ఇది వరుసగా నాలుగో సంవత్సరం. గత ఆర్థిక సంవత్సరంలో, అమెరికాకు భారతదేశం ఎగుమతులు 11.6 శాతం పెరిగి 86.51 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అయితే 2023-24లో ఇది 77.52 బిలియన్ డాలర్లుగా ఉంది. 2023-24లో 42.2 బిలియన్ డాలర్లుగా ఉన్న దిగుమతులు 2024-25లో 7.44 శాతం పెరిగి 45.33 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా. గత ఆర్థిక సంవత్సరంలో అమెరికాతో వాణిజ్య మిగులు 35.32 బిలియన్ డాలర్ల నుంచి 2023-24 నాటికి 41.18 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా.

అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల తర్వాత, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. సుంకాల తర్వాత అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్న ప్రపంచంలోనే మొదటి దేశం భారతదేశం కావచ్చు. రెండు దేశాలు తమ వాణిజ్యాన్ని %వి%500 బిలియన్లకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాయి. అటువంటి పరిస్థితిలో, అమెరికా భారతదేశానికి వ్యతిరేకంగా వెళ్లి పాకిస్తాన్‌కు మద్దతు

పాకిస్తాన్ %-% చైనా మధ్య వాణిజ్యం గురించి మాట్లాడుకుంటే, భారతదేశంతో పోలిస్తే ఇది చాలా తక్కువ. 2024లో, చైనా, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం %ఖావి%23.1 బిలియన్లు, పాకిస్తాన్‌కు చైనా ఎగుమతులు %ఖావి%20.2 బిలియన్లు, పాకిస్తాన్ నుండి దిగుమతులు %ఖావి%2.8 బిలియన్లు. పాకిస్తాన్‌కు చైనా ఎగుమతులు ముఖ్యంగా బలంగా ఉన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే 17 శాతం పెరుగుతున్నాయి.

## బంజారాహిల్స్‌లో 1.5 కేజీల గంజాయి స్వాధీనం



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : డ్డదారిలో డబ్బులు సంపాదించేందుకు గంజాయి విక్రయిస్తున్న యువకుడిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం 10లోని ఉదయ్‌నగర్‌లో నివాసం ఉంటున్న బి.రఘు(25) సమీపంలోని స్టార్ ఆస్పత్రిలో కార్డియాలజీ ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తుంటాడు. ఇటీవల రఘుకు మహారాష్ట్రలోని బీడ్ జిల్లాకు చెందిన షేక్ అమ్జాద్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. తాను గంజాయి తీసుకువచ్చి ఇస్తానని, దాన్ని కస్టమర్లకు అమ్మితే భారీగా లాభాలు వస్తాయని అమ్జాద్ చెప్పడంతో గత కొంతకాలంగా రఘు గంజాయి విక్రయిస్తున్నాడు.బంజారాహిల్స్ రోడ్ నెం 13లోని శ్మశానవాటిక, అంబేద్కర్ నగర్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న హెచ్ న్యూ విభాగం సిబ్బంది, బంజారాహిల్స్ పోలీసులు నిఘా పెట్టారు. నిందితుడు శ్మశానవాటికలోకి రాగానే అతడిని అదుపులోకి తీసుకుని తనిఖీ నిర్వహించగా బ్యాగులో 1.5 కేజీల గంజాయి లభ్యమయింది. అదుపులోకి తీసుకుని విచారించగా తాను అమ్జాద్ వద్ద నుంచి గంజాయి కొని చిన్న చిన్న ప్యాకెట్లలో పెట్టి అమ్ముతున్నానని, రూ.250 నుంచి రూ. 300 చొప్పున విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. ఈ మేరకు నిందితుడు రఘు వద్దనుంచి 1.5 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు రఘుతో పాటు షేక్ అమ్జద్ మీద ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. నిందితుడు రఘును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక గులాబీ జెండా : ఎమ్మెల్యే తలసాని



సత్యమేవ జయతే - సికింద్రాబాద్ : తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక గులాబీ జెండా అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాజతోత్సవం సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. ఎన్నో పోరాటాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు ముఠా జయసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్, రాకేష్ , ముఠా నరేష్ , పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్లో.. మాస్ స్టెప్పులతో దుమ్మురేపిన మాజీ మంత్రి మల్లారెడ్డి



సత్యమేవ జయతే - ఎల్కతుర్తి

ఎల్కతుర్తి : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు ధూంధాంగా కొనసాగుతున్నాయి. ఎల్కతుర్తి సభా ప్రాంగణం తెలంగాణ పాటలతో మార్మోగిపోతోంది. కళాకారుల ఆటపాటలకు సభా ప్రాంగణం దద్దరిల్లిపోతోంది. గాయకుల పాటలకు మాజీ మంత్రి, మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాస్ స్టెప్పులతో దుమ్మురేపారు. సభా వేదికపై ఉన్న నేతలంతా కూడా మల్లారెడ్డితో కలిసి స్టెప్పులేశారు. దీంతో జై మల్లన్న, జై తెలంగాణ అనే నినాదాలతో మార్మోగిపోయింది. సభా ప్రాంగణంలో ఉన్న గులాబీ సైనికులు కూడా మల్లారెడ్డి స్టెప్పులతో ఊగిపోయారు. కార్యకర్తలు సైతం డ్యాన్స్ చేసి గులాబీ పార్టీ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## గిరిగెట్ పల్లి ను%శీ%డి వరంగల్ సభ కు బయలుదేరిన నాయకులు.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..ఆదివారం వికారాబాద్ 10 11 వ వార్డు గిరిగే ట్ పల్లి లో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిర్భవించి 25 వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి అధ్యక్షతన జరిగబోయే రజతోత్సవ సభ కు బయలుదేరిన గిరిగేట్ పల్లి మాజీ కౌన్సిలర్ సిపి అనంతయ్య

బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బజార్ భరత్ ,బర్ల రాంచంద్రయ్య శ్రీనివాస్ రెడ్డి మొగులయ్య కార్యకర్తలు.... పాల్గొన్నారు

# పల్లె పల్లెనా గులాబీ జెండాలే..

**ప్రతిదారి గులాబీ మయమైన వరంగల్ పయనమే.**

**. ఘనంగా 25 వ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం.**

**25 వసంతాల టిఆర్ఎస్ పార్టీ రజోత్సవాన్ని చరిత్ర చెప్పుకునేలా విజయవంతం చేయబోతున్న తెలంగాణ ప్రజానీకం.**

**జెండా ఎగురవేసి వరంగల్ సభకు బయలుదేరిన మండలంలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.**





సత్యమేవ జయతే, టేక్మాల్మండల కేంద్రంలో ఆదివారం బిఅర్ఎస్ పార్టీ రజతోత్సవ సందర్భంగా టేక్మాల్ బస్టాండ్ ఆవరణంలో పార్టీ జెండాను బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప బిఅర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు.
మండల ప్రజలందరికీ బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు నాయకులకు అందరికీ బిఆర్ఎస్ పార్టీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప మాట్లాడుతూ.
తెలంగాణ రాష్ట సాధన కోసం ఎంతో మంది అమరులు అయ్యారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత రథసారధి కేసీఆర్ బిఅర్ఎస్ పార్టీని స్థాపించారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరింది అన్నారు. రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ గారి నాయకత్వంలో అభివృద్ధి సాధ్యమైంది, 10 ఏళ్లలో బిఆర్ఎస్ ఎన్నో సమస్యలను పరిష్కరించింది. ప్రజల గుండెల్లో బిఆర్ఎస్ నిలిచిపోయిందన్నారు.రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలబెట్టారన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీనీ కబంధ అస్తల నుంచి ప్రజలకు విముక్తి కల్పించడం కోసం బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎండగడుతూ బిఅర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయకులు, కమ్మరి సిద్ధయ్య, నాయికోటీ భాస్కర్, చింతా రవి, బోరంచ సాయిలు, యంఏ సలీం, సురేందర్ రెడ్డి, హన్మగౌడ్, మతిన్, మాణిక్యం, సత్యం, సుధాకర్, బాలకృష్ణ, కిషన్ ,దుర్గయ్య, ప్రభాకర్, సంతోష్, చంద్రశేఖర్, రాములు, సాయిలు, అల్లావుద్దీన్, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు . గడ్డం ప్రసాద్ కుమార్ పర్యటన వివరాలు.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా
08:00 %గాపీ% – హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ నుండి బయలుదేరుతారు.
ఉదయం 10:00 – తాండూర్ నియోజకవర్గం పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు.
11:00 – గంటలకు పెద్దెముల్ మండల కేంద్రంలో భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు.
12:00 గంటలకు – కోట్పల్లి మండల కేంద్రంలో భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు.
01:30 గంటలకు – ధారూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు.
02:00 – ధారూర్ లో రైతులకు స్పింకర్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.
మధ్యాహ్నం 02:30 %గాపీ% ధారూర్ మండల కేంద్రంలో నూతన సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొంటారు.
04:00 గంటలకు – ధారూర్ మండలం మోమిన్ కుర్దు గ్రామంలో నూతన సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొంటారు.
ఐ04:30 గంటలకు – ధారూర్ మండలం మోమిన్ కలాం గ్రామంలో నూతన సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొంటారు.
05:00 గంటలకు – ధారూర్ మండలం నగ్సాన్ పల్లి గ్రామం లో నూతన సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొంటారు. ఐ05:20 నిమిషం లకు ధారూర్ మండలం నగ్సాన్ పల్లి రైల్వే గేట్ వద్ద నూతన అండర్ బ్రిడ్జి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొంటారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వర్గాలు తెలిపారు..


# ఓం శ్రీ గురుబసవ లింగాయ నమ:

ఈ నెల 30 నా జరిగే 892వ బసవ జయంతి మహొత్సవం సందర్భంగా వీరశైవ లింగాయత/ లింగ బలిజ మరియు జంగమ సమాజము గారి ఆధ్వర్యంలో జరిగే పలు కార్యక్రమలు

కార్యక్రమ వివరాలు
1. తేది 29-04-2025 సమయం ఉ: 8-00 గం॥ల నుండి మ: 12-00 గం॥ల నారాయణఖేడ్ రక్తదాన శిభిరం బసవ మండపం నారాయణఖేడ్ నందు జరుపబడును.
2. బసవ మండపం నారాయణఖేడ్ నందు అమృత హాస్పిటల్ వారి సౌజన్యంతో తేది: 29-04-2025
నాడు ఆరోగ్య శిబిరము.
3. తేది: 30-04-2025 ఉ: 11-00 గం॥ల నుండి 2-00 గం॥ల వరకు శరణుల వచన పఠనం, బసవతత్వంపై పరీక్ష పోటీలు మరియు మ: 3-00 గం॥ల నుండి అట పోటీల నిర్వాహణ.
4. తేది: 30-04-2025 నాడు మధ్యాహ్నం 12-00 గం॥ల నుండి
వివిధ గ్రామాల భజన మండలిలచే భజన కార్యక్రమము.
5. అక్కమహాదేవి భజన మండలిచే భజన కార్యక్రమము.
6. మ: 3-00 గం॥లకు విశ్వగురు మహాత్మ బసవేశ్వరుని డోలహరణ కార్యక్రమము. 7. మధ్యాహ్నం 4-30 ని॥లకు బసవ మంటపం నుండి మంగల్ పేట హనుమాన్ మందిర్ – రాజీవ్ చౌక్ – బసవేశ్వర చౌక్ వరకు శోభాయాత్ర, సా: 7-00 గం॥ల వరకు బసవేశ్వర చౌక్ దగ్గర పూజ మరియు ధ్వజారోహణం కార్యక్రమం తర్వాత బసవేశ్వర చౌక్ నుండి బసవ మండపం.
సా॥ 7:30 గం॥లకు బసవమండపంలో బసవ జయంతి కార్యక్రమ వివరాలు
1. జ్యోతి ప్రజ్వలన
2. బసవేశ్వర పూజ
3.
అతిథులకు సన్మానం

4. చిన్నారులచే నృత్య గానం
5. పోటీలలో గెలిచిన బాలబాలికలకు బహుమతులు ప్రధానం
6. అతిథుల సందేశం
7. అప్పగారిచే ఆశీర్వచనములు
ఇట్టి కార్యక్రమునకు జాతి వర్ణరహిత లింగబేధ శరణు బంధువులందరు పాల్గొని బసవ కృపకు పాత్రులు కాగలరని సవినయ మనవి.





పై కార్యక్రమములలో పాల్గొనవలసినదిగా నాగల్గిద్దా మండల్ లోని నాగల్గిద్దా, కారముంగి, కారస్ గుత్తి గ్రామంలో తిరిగి ఆహ్వాన పత్రిక అందించిన సాగర్ షేట్కార్, సంతోష్ షేట్కార్, చేను పటేల్,







%ళ6:39గాపీ, 4/27/2025ఠ% ం91 95504 60827: ఓం శ్రీ గురుబసవ లింగాయ నమ:
శరణ బంధువులకు శరణు శరణార్థీ

ఈ నెల 30 నా జరిగే 892వ బసవ జయంతి మహొత్సవం సందర్భంగా వీరశైవ లింగాయత/ లింగ బలిజ మరియు జంగమ సమాజము గారి ఆధ్వర్యంలో జరిగే పలు కార్యక్రమలు

కార్యక్రమ వివరాలు
1. తేది 29-04-2025 సమయం ఉ: 8-00 గం॥ల నుండి మ: 12-00 గం॥ల నారాయణఖేడ్ రక్తదాన శిభిరం బసవ మండపం నారాయణఖేడ్ నందు జరుపబడును.
2. బసవ మండపం నారాయణఖేడ్ నందు అమృత హాస్పిటల్ వారి సౌజన్యంతో తేది: 29-04-2025
నాడు ఆరోగ్య శిబిరము.
3. తేది: 30-04-2025 ఉ: 11-00 గం॥ల నుండి 2-00 గం॥ల వరకు శరణుల వచన పఠనం, బసవతత్వంపై పరీక్ష పోటీలు మరియు మ: 3-00 గం॥ల నుండి అట పోటీల నిర్వాహణ.
4. తేది: 30-04-2025 నాడు మధ్యాహ్నం 12-00 గం॥ల నుండి
వివిధ గ్రామాల భజన మండలిలచే భజన కార్యక్రమము.
5. అక్కమహాదేవి భజన మండలిచే భజన కార్యక్రమము.
6. మ: 3-00 గం॥లకు విశ్వగురు మహాత్మ బసవేశ్వరుని డోలహరణ కార్యక్రమము. 7. మధ్యాహ్నం 4-30 ని॥లకు బసవ మంటపం నుండి మంగల్ పేట హనుమాన్ మందిర్ – రాజీవ్ చౌక్ – బసవేశ్వర చౌక్ వరకు శోభాయాత్ర, సా: 7-00 గం॥ల వరకు బసవేశ్వర చౌక్ దగ్గర పూజ మరియు ధ్వజారోహణం కార్యక్రమం తర్వాత బసవేశ్వర చౌక్ నుండి బసవ మండపం.
సా॥ 7:30 గం॥లకు బసవమండపంలో బసవ జయంతి కార్యక్రమ వివరాలు
1. జ్యోతి ప్రజ్వలన
2. బసవేశ్వర పూజ
3.అతిథులకు సన్మానం
4. చిన్నారులచే నృత్య గానం
5. పోటీలలో గెలిచిన బాలబాలికలకు బహుమతులు ప్రధానం
6. అతిథుల సందేశం
7. అప్పగారిచే ఆశీర్వచనములు
ఇట్టి కార్యక్రమునకు జాతి వర్ణరహిత లింగబేధ శరణు బంధువులందరు పాల్గొని బసవ కృపకు పాత్రులు కాగలరని సవినయ మనవి.
పై కార్యక్రమములలో
పాల్గొనవలసినదిగా నాగల్గిద్దా మండల్ లోని నాగల్గిద్దా, కారముంగి, కారస్ గుత్తి గ్రామంలో తిరిగి ఆహ్వాన పత్రిక అందించిన సాగర్ షేట్కార్, సంతోష్ షేట్కార్, చేను పటేల్, సంగమేష్ పటేల్, సంగమేష్ తదితరులు కలరు

# భారతీయ తల్లులను వీడి.. భారంగా వెళ్లిన పాక్



సత్యమేవ జయతే – న్యూఢిల్లీ న్యూఢిల్లీ : పాకిస్థాన్‌కు చెందిన కొన్ని కుటుంబాలు భారత్‌కు వచ్చాయి. అయితే పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ప్రభుత్వం విధించిన ఆంక్షలు వారిని విడదీశాయి. దీంతో భారతీయ పౌరులైన తల్లులను పాక్ పౌరసత్వం ఉన్న పిల్లలు భారంగా విడిచివెళ్లాల్సి వచ్చింది. పాకిస్థాన్‌కు చెందిన మహ్మద్ ఇర్ఫాన్, భారత్‌కు చెందిన నబీలాకు చాలా ఏళ్ల కిందట వివాహం జరిగింది. ఢిల్లీలో ఉన్న తల్లిని చూసేందుకు నబీలా తన భర్త, పిల్లలతో కలిసి భారత్ వచ్చింది. కాగా, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ పౌరులు తిరిగి వెళ్లాలన్న ప్రభుత్వ ఆదేశాలు తల్లీ పిల్లలను విడదీశాయి. నబీలాకు భారత పాస్‌పోర్ట్ ఉండటంతో ఆమె పాక్ తిరిగి వెళ్లేందుకు అధికారులు అనుమతించలేదు. ఈ నేపథ్యంలో పాక్ పౌరులైన 11 ఏళ్ల జైనాబ్, 8 ఏళ్ల జెనీష్ తమ తల్లిని భారంగా వీడారు. తండ్రి మహ్మద్ ఇర్ఫాన్‌తో కలిసి పంజాబ్ సరిహద్దు మీదుగా పాకిస్థాన్‌కు తిరిగి వెళ్లారు. ఈ సందర్భంగా ఆ ఇద్దరు పిల్లలు తమ తల్లిని విడిచి వెళ్లడంపై కన్నీటి పర్యంతమయ్యారు.మరోవైపు మహ్మద్ ఇమ్రాన్, షర్మీన్ దంపతులు 18 ఏళ్లుగా పాకిస్థాన్‌లోని కరాచీలో నివసిస్తున్నారు. తమ కుమార్తెలతో కలిసి వారు భారత్‌కు వచ్చారు. షర్మీన్‌కు భారత పాస్‌పార్ట్ ఉండటంతో పాక్ తిరిగి వెళ్లేందుకు ఆమెను అనుమతించలేదు. దీంతో పాక్ పౌరసత్వం ఉన్న కుమార్తెలను తీసుకుని ఇమ్రాన్ ఆ దేశానికి తిరిగి వెళ్లాడు. తల్లి షర్మీన్‌ను అధికారులు అనుమతించకపోవడంతో ఆమె పిల్లలు భావోద్వేగం చెందారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో తల్లీబిడ్డలను విడదీయడం తగదని పాక్ కుటుంబాలు వాపోయాయి. 'ఉగ్రవాదులను కఠినంగా శిక్షించండి. అమాయకులైన మా కుటుంబాలను విడదీయకండి' అని భారత ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# ఉద్యమంలా..ఉద్యోగం!



ఒక జీవన్మృతుడి అవయవదానం.. అంధుడికి చూపునిస్తుంది. హృద్రోగికి గుండె స్పందన ప్రసాదిస్తుంది. కాలేయ వ్యాధిగ్రస్థుడికి సంజీవని అవుతుంది. మూత్రపిండ రోగికి అండగా నిలుస్తుంది. కొన్ని కుటుంబాలు వీధిన పడకుండా కాపాడుతుంది.

ఒక జీవన్మృతుడి అవయవదానం.. అంధుడికి చూపునిస్తుంది. హృద్రోగికి గుండె స్పందన ప్రసాదిస్తుంది. కాలేయ వ్యాధిగ్రస్థుడికి సంజీవని అవుతుంది. మూత్రపిండ రోగికి అండగా నిలుస్తుంది. కొన్ని కుటుంబాలు వీధిన పడకుండా కాపాడుతుంది. తెలంగాణలో ఆ మహాదాన మహెూద్యమ సారథి, 'జీవన్‌దాన్' ఇన్‌చార్జి.. ప్రొఫెసర్ జి.స్వర్ణలత. ఆమె నేతృత్వంలో ఆ ప్రాజెక్ట్ దేశానికే పాఠాలు నేర్పుతున్నది. ఎందుకంటే, గత ఏడాది దేశవ్యాప్తంగా ఇరవైనాలుగు శాతం అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు మన దగ్గరే జరిగాయి. 'ఈ మార్పు ఏ ఒక్కరితోనో సాధ్యం కాలేదు, సమష్టి కృషి ఫలితం' అంటున్నారు స్వర్ణలత..

జీవన్‌దాన్ బాధ్యతలు స్వీకరించే సమయానికి నా వయసు ముప్పై. నెఫ్రాలజీ డిపార్ట్ మెంట్‌లో పదేండ్ల నుంచీ పనిచేస్తున్నా. నిమ్స్‌లో నా కంటే సీనియర్లు చాలామందే ఉన్నా.. నన్నే ఎందుకు ఎంపిక చేశారో అర్థం కాలేదు. కానీ ఆనందంగా అనిపించింది. నేను చిన్నప్పటి నుంచీ చాలా చురుకు. నాన్న మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్‌లో పనిచేసేవారు. మమ్మల్ని క్రమశిక్షణతో పెంచారు. ఆయనకు రెండేండ్లకు ఒకసారి బదిలీ అయ్యేది. అలా తరచూ స్కూల్ మారేదాన్ని. ఎక్కడున్నా తెల్లవారుజామునే నిద్రలేచేవాళ్లం. కంటోన్మెంట్ ఏరియాలో వాకింగ్ వెళ్లేవాళ్లం.

ట్రైనీ సైనికులతో కలిసి వ్యాయామం చేసేవాళ్లం. అందులోనూ కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతోపాటు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎక్కువగా జరిగేవి. నాకు గణితం అంటే ఇష్టం. కానీ, ఇంట్లో ఒకరు డాక్టర్ కావాలని నాన్న కోరిక. ఆయన మాట కాదనలేక.. నా ఇష్టాన్ని వదులుకోలేక మధ్యేమార్గంగా ఎంబైపీసీ తీసుకున్నాను. తిరుపతి కేంద్రీయ విద్యాలయలో ఆడుతూ పాడుతూ చదివాను. అయినా, ఎంసెట్‌లో 213వ ర్యాంక్ సాధించాను. మెడిసిన్ తర్వాత నిమ్స్‌లో ఉద్యోగం వచ్చింది. శ్రీనగర్ నుంచి వైజాగ్ వరకు సాగిన నా ప్రయాణం చివరికి హైదరాబాద్‌లో స్థిరపడింది.

**రిస్క్ మేనేజ్‌మెంట్**

అవయవదానం సాధారణ చికిత్సలకు భిన్నమైంది. రిస్క్‌తో కూడిన వ్యవహారం. చిన్నా చితకా సర్జరీల్లా నిమిషాల్లో ముగిసిపోదు. గంటలపాటు నిర్విరామంగా పని చేయాలి. బ్రెయిన్ డెత్ కేసులు అర్ధరాత్రే ఎక్కువగా వస్తుంటాయి. ఆ సమయంలో ఉన్నచోటి నుంచే పని నడిపించాలి. అవయవదాన ప్రతిజ్ఞ చేసిన వాళ్లు బ్రెయిన్ డెత్ వల్ల చనిపోతే.. వారి అవయవాలను అవసరమైన వారికి మార్చడం మాత్రమే అవయవదానమని చాలామంది అనుకుంటారు. ఇది నిజమే. కాకపోతే, ఇందులో ఎంతోమంది భాగస్వామ్యం ఉంటుంది. పోలీసు కేసులు, ఫోరెన్సిక్ వ్యవహారాలు పర్యవేక్షించడం, బంధువులకు కౌన్సెలింగ్ ఇవ్వడం, అవయవాలు అవసరమైన రోగులను గుర్తించడం, వాళ్లను రప్పించడం, ఎవరికి సరిపోతుందో నిర్ధారించడం.. అన్నీ కొద్ది గంటల్లోనే జరిగిపోవాలి. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇది యుద్ధం లాంటిదే. అందుకేనేమో, మిలటరీ క్రమశిక్షణ మధ్య పెరిగిన నాకు బాధ్యతలు అప్పగించారు.

**ప్రతిక్షణం అమూల్యమే**

అవయవదానం కోసం హాస్పిటల్స్‌ను ఒప్పించడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది. ఏదైనా దవాఖానలో బ్రెయిన్‌డెత్ జరిగినప్పుడు ఆ సమాచారం మాకు అందిస్తే.. వెంటనే డాక్టర్లు, హాస్పిటల్ నిర్వాహకులు, పోలీసులు, ఫోరెన్సిక్ అధికారులు, పేషెంట్ బంధువులతో సంప్రదింపులు మొదలుపెడతాం. అవయవదానం కోసం పేర్లు నమోదు చేసుకున్న వాళ్లలో వెయిటింగ్ లిస్ట్ ఆధారంగా పేషెంట్లకు సమాచారం పంపిస్తాం. బ్రెయిన్ డెత్‌ను నిపుణులు మాత్రమే నిర్ధారించాలి. ఈ పనులన్నీ మేం స్వయంగా పర్యవేక్షిస్తాం. కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇస్తాం. అవగాహనారాహిత్యం, అపోహలు.. కారణం ఏమైనా కావచ్చు. చాలామంది ఓ పట్టాన ఆమోదించరు. మేం ఓపిగ్గా ఒప్పిస్తాం. ఆ నిర్ణయం వల్ల ఎంత ఉపకారం జరుగుతుందో వివరిస్తాం. కుటుంబ సభ్యుల ఆమోదంతో సగం పని పూర్తయినట్టే. ఇప్పుడు, కీలక భాగాలను అవయవ మార్పిడి చేసే దవాఖానకు తరలించాల్సి ఉంటుంది. గంటల వ్యవధిలో ఆపరేషన్ పూర్తిచేయాలి. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసుకుని.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను నియంత్రించి సకాలంలో, సజావుగా అవయవాలను తరలిస్తాం. అదే సమయంలో పేషెంట్లను సిద్ధం చేస్తాం. ఎవరికీ అన్యాయం జరగకుండా.. వెయిటింగ్ లిస్టులో ఉన్న మొదటి ముగ్గురినీ పిలిపిస్తాం. ఆ అవయవం ఎవరికి సరిపోతుందన్నది డాక్టర్లు నిర్ధారిస్తారు. చనిపోయిన వ్యక్తి రక్తం, అవయవ స్వీకర్త రక్తం కలుస్తాయోలేదో పరీక్షిస్తారు. ఇద్దరి వయసులూ కొంత దగ్గరగా ఉంటే మరీ మంచిది. అవయవాల పరిమాణం కూడా సమంగానే ఉండాలి. అన్నీ తనిఖీ చేసుకున్న తర్వాత, ఆరు గంటల్లో ఆపరేషన్ పూర్తి చేయాలి. అందుకే నేను దీన్ని ఉద్యోగమని అనుకోను. ఉద్యమంలా భావిస్తాను.

**తెలంగాణ బెస్ట్**

అవయవదాన ఉద్యమంలో తెలంగాణ మొదటి నుంచీ రోల్ మోడల్‌గా నిలుస్తున్నది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఓ పోర్టల్ నిర్వహిస్తున్నాం. పక్షపాతం లేకుండాసేవలు అందించేందుకు తెలంగాణ వైద్య-ఆరోగ్యశాఖ ఓ సాఫ్ట్‌వేర్ రూపొందించింది. ఈ సాంకేతికత బ్లడ్ గ్రూప్, అవయవ పరిమాణం, వయసు.. మొదలైనవి లెక్కగట్టి స్వీకర్తను ఎంపిక చేస్తుంది.

అంతర్జాతీయంగా చూస్తే.. అవయవ దానంలో అమెరికా, యూరప్ ఆదర్శంగా నిలుస్తున్నాయి. అమెరికా చట్టాల ప్రకారం.. జీవన్మృతదేహంపై ప్రభుత్వానికే అధికారం ఉంటుంది. అవయవదానానికి ప్రత్యేక అనుమతి అవసరం లేదు. యూరప్ దేశాల్లో కూడా ఇదే విధానం ఉంది. కాకపోతే, ఆ వ్యక్తి బతికున్నప్పుడు 'నా అవయవాలు ఎవరికీ ఇవ్వవద్దు' అని ప్రమాణపత్రం సమర్పించి ఉంటే మాత్రం మినహాయింపు ఇస్తారు. మన దేశంలో దీనికి విరుద్ధంగా.. బతికి ఉన్నపుడు అవయవదానం చేస్తామని ప్రమాణ పత్రం ఇచ్చిన వాళ్ల అవయవాలను మాత్రమే స్వీకరించాలి. అది కూడా కుటుంబం ఒప్పుకొంటేనే. ఇన్ని అడ్డంకులు దాటడం కత్తి మీద సామే. మన దగ్గర రెండు లక్షల మంది అవయవదాన ప్రమాణ పత్రాలు ఇచ్చారు. అవయవాల కోసం దరఖాస్తు చేసుకున్న రోగులు మూడువేల మంది వరకూ ఉన్నారు. అవయవ మార్పిడిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉండటం గర్వకారణం.

# చెప్పండి.. నోరు విప్పండి!

సెక్స్.. మనదేశంలో అచ్చమైన బూతుపదం. పిల్లల ముందు పలకడానికి కూడా ఇష్టపడం. కానీ, పోర్నోగ్రఫీ చూసేవాళ్ల సంఖ్య మాత్రం ఇక్కడే ఎక్కువ. అత్యాచారాలు, పసిపిల్లల మీద పాశవిక దాడులూ అధికమే. కారణం? లైంగిక విద్య లేకపోవడమే అంటారు సెక్స్ ఎడ్యుకేటర్ అంజూ కిష్. పిల్లలకు చెప్పాల్సిన వయసులో, చెప్పాల్సిన విషయాలు చెప్పకపోవడం అనేక విపరిణామాలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. 'అన్‌టబూ' అనే సంస్థను ఏర్పాటుచేసి, బాల్యానికి అవగాహన కల్పిస్తున్నారు.తోటి పిల్లలతో ఆడుకుంటూ ఏదో అనకూడని మాట అన్నాడనే కోపంతో మంజుల తన కొడుకును ఎడాపెడా వాయించేసింది. కొద్ది సేపటి తర్వాత 'పాపం చిన్న పిల్లాడు. వాడికేం తెలుసు. నేనే తొందరపడి కొట్టేశాను' అంటూ బాధపడిపోయింది.కావ్యకు పదేండ్ల కూతురు ఉంది. స్కూల్లో చాలా చురుకు. కాకపోతే ఈ మధ్య బడికి వెళ్లాలంటేనే భయపడిపోతున్నది. ఏమైందని ఆరా తీస్తే.. టీచర్ కొట్టిందని చెప్పింది. స్కూల్‌కు వెళ్లి ఎందుకు కొట్టారని నిలదీస్తే.. పిల్లలను నిక్‌నేమ్‌లతో పిలుస్తున్నదని టీచర్ ఫిర్యాదు చేసింది. అందులో తప్పేముందని కావ్య ప్రశ్నించింది. కానీ, అవన్నీ అసభ్యమైన పదాలే! కావ్య మైండ్ బ్లాంక్ అయిపోయింది. '..పై రెండు సందర్భాల్లోనూ తప్పు పిల్లలది కాదు. వారికి సరైన అవగాహన కల్పించని తల్లిదండ్రులు, టీచర్లదే' అంటారు అంజు కిష్. బూతులు మాట్లాడకూడదు అని పిల్లలకు బుద్ధులు చెప్తారు. కానీ, వాటిని బూతు పదాలని ఎందుకంటారు? దేని అర్థం ఏమిటి? అని మాత్రం విడమరచి చెప్పరు. అంతేకాదు.. చిన్నపిల్లల జననాంగాలకు నిక్‌నేమ్‌లు, పెట్ నేమ్‌లు పెట్టి పిలవడం, పిల్లలకు కూడా అలాగే అలవాటు చేయడం వల్ల.. అదే అసలు పేరేమో అనుకొని.. ఎక్కడ పడితే అక్కడ మాట్లాడేస్తుంటారు. ఇది సరికాదు. చిన్న వయసు నుంచే సెక్స్ ఎడ్యుకేషన్‌లో భాగంగా ఇవన్నీ అర్థమయ్యేలా చెప్పాలి. సరైన పదజాలాన్ని పరిచయం చేయాలి. అంజు చెప్పేదీ ఇదే.

**మనం కాక ఇంకెవరు?**

'టీవీలో ఏదైనా ప్రోగ్రామ్ చూసేటప్పుడు అశ్లీల సన్నివేశాలు, డైలాగులు వస్తే.. పిల్లలు చూడొద్దనే ఉద్దేశంతో వెంటనే ఛానల్ మార్చేస్తుంటారు. చూస్తే చెడిపోతారని భయం. నిజానికి, కట్టడి చేయాలనుకున్న ప్రతిసారీ వాళ్లకు మరింత ఆసక్తి పెరుగుతుంది. మనం ఒక మార్గం మూసేస్తే, వాళ్లు ఇంకో మార్గంలో ప్రయత్నిస్తారు. అది సహజ కుతూహలం. పిల్లల్లో పదకొండు, పన్నెండు సంవత్సరాల వయసు నుంచే సెక్స్ గురించి తెలుసుకోవాలనే ఆసక్తి పెరిగిపోతుంది.




తల్లిదండ్రులు, టీచర్లు సరైన పద్ధతిలో లైంగిక విజ్ఞానాన్ని అందించలేకపోవడం వల్ల ఇంటర్నెట్ మీద ఆధారపడుతున్నారు. అక్కడ చూసినదాన్ని, స్వయంగా అనుభవించే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్లే యుక్తవయసు గర్భధారణలు ఎక్కువగా నమోదవుతున్నాయి. సింగపూర్, ఐర్లాండ్, నైజీరియా తదితర దేశాల్లో సెక్స్ ఎడ్యుకేషన్ చట్టబద్ధం. పిల్లలకు ఏ వయసులో ఏం చెప్పాలనే కచ్చితమైన విద్యా ప్రణాళిక ఉంటుంది. అందుకే అక్కడ అత్యాచారాలు, లైంగిక దాడుల కేసులు తక్కువగా నమోదవుతాయి. మన పిల్లలకు మనమే చెప్పకపోతే ఇంకెవరు చెప్తారు?' అని ప్రశ్నిస్తున్నారు అంజు కిష్.

**ఎవరీమె?**

అంజు కిష్ న్యాయశాస్త్రం, మాస్ కమ్యూనికేషన్‌లో పట్టా అందుకున్నారు. నాగ్‌పూర్‌లో జర్నలిస్టుగా కెరీర్ ప్రారంభించారు. తర్వాత ఓ సంస్థలో కాపీ రైటర్‌గా పనిచేశారు. చైల్డ్ ఫ్రెండ్లీ బుక్స్ రాశారు. లైంగికతపై పుస్తకాలు అందుబాటులోకి తెచ్చారు. సెక్స్ ఎడ్యుకేటర్‌గా సర్టిఫికెట్ పొందిన తర్వాత, సొంతంగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. 'పిల్లలను పెంచడం అంటే వాళ్లు అడిగిందంతా ఇవ్వడం కాదు. పెద్ద స్కూల్‌లో చదివించడం అసలే కాదు. కొన్ని విలువలు నేర్పాలి. లైంగిక విద్యలాంటి విషయాలు అర్థమయ్యేలా చెప్పాలి. సాంకేతికత దూసుకుపోతున్న ఈ రోజుల్లో కూడా లైంగిక విద్య గురించి మాట్లాడేందుకు వెనుకా ముందూ ఆలోచిస్తున్నారు. మాట్లాడితేనే కదా.. వాళ్లకు విషయం తెలిసేది, మార్పు మొదలయ్యేది. రహస్యంగా ఉంచాలనుకునే విషయాలను తెలుసుకునేందుకే పిల్లలు ఎక్కువ ఆసక్తి చూపిస్తారు. అందుకే.. మనమే చొరవ తీసుకొని విడమరిచి చెప్పాలి..' అంటున్నప్పుడు అంజు గొంతులో బాధ్యతతో కూడిన ధర్మాగ్రహం.. మార్పు మన నుంచే మొదలుకావాలనే బలమైన సంకల్పం.



# చదువుల తల్లి.. కలైసెల్వి

కీలక పరిశోధన సంస్థల అత్యున్నత విభాగం.. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చి (సీఎస్ఐఆర్) తొలి మహిళా డైరెక్టర్ జనరల్ నల్లతంబి కలైసెల్వి వ్యక్తిత్వం నిరుపమానం. ఆమె ప్రతిభ కలిగిన ఎలక్ట్రో కెమికల్ సైంటిస్ట్ కూడా. లిథియం-అయాన్ బ్యాటరీల జీవితకాలాన్ని పెంచే మార్గాన్ని కనిపెట్టి పారిశ్రామిక రంగానికి కొత్త ఉత్సాహం ఇచ్చారు. స్వరాష్ట్రం తమిళనాడులో చవకైన టాయిలెట్ల నిర్మాణానికి ఓ నమూనా అందించారు. కలైసెల్వి ప్రాథమిక విద్యాభ్యాసమంతా తమిళ మాధ్యమంలోనే సాగింది. మాతృభాషలో చదువుకోవడం వల్లే తనలో జిజ్ఞాస పెరిగిందని అంటారు. కలైసెల్వి తండ్రి ఉపాధ్యాయుడు. 'అచ్చంగా అబ్బాయిలానే పెంచారు నన్ను. దాంతో మగపిల్లలతో కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్ ఆడేదాన్ని' అని నవ్వుతూ చెబుతారు. కలైసెల్వి మంచి వక్త కూడా. కాలేజీ రోజుల్లో అనేక వక్తృత్వ పోటీల్లో పాల్గొన్నారు. ఉద్యోగంలో చేరాక కూడా ఆకాశవాణిలో సైన్స్ మీద ఉపన్యాసాలు ఇచ్చారు. 'ఏమాటకామాటే చెప్పుకోవాలి. ఇప్పటికీ పిల్లలకు పాఠాలు చెప్పడం అంటేనే ఇష్టం' అంటారామె.

## వైన్ ఫేషియల్, వైన్ థెరపీతో గ్లోయింగ్ స్కిన్ మీ సొంతం? వైన్ ఫేషియల్, థెరపీ ఎలా చేయాలో తెలుసా?



ఫేషియల్ అనేది డెడ్ స్కిన్ సెల్స్ ను తొలగించి, ముఖం తాజాగా మరియు మెరుస్తూ ఉండేలా చేస్తుంది. కాబట్టి నెలకు రెండుసార్లు అంటే ప్రతి 15రోజులకొకసారి ఖచ్చితంగా ఫేషియల్ చేయించుకోవడం చాలా మంది మహిళలకు నిత్యకృత్యంగా మారింది. గోల్డెన్ ఫేషియల్ తో పాటు ఫ్రూట్ ఫేషియల్, మడ్ ఫేషియల్, ముత్యపు (సిల్వర్) ఫేషియల్, ఆయిన్ ఫేషియల్ ఇప్పుడు మహిళలకు అందాన్ని మెరుగుపరచుకునే వాటిలో ఇవి నంబర్ వన్ గా ఉన్నాయి. కాస్మోటాలజిస్ట్ ఆర్. ప్రియా స్త్రీలు తమ అందాన్ని మెరుగుపరుచుకోవడంలో స్పా మరియు థెరపీ వంటి బ్యూటీ ట్రీట్‌మెంట్‌ల గురించి ప్రాథమిక సమాచారాన్ని అందించారు. మనం రెగ్యులర్ గా తినే పండ్లలో ద్రాక్ష పండ్లు ఒకటి. ద్రాక్ష గింజలు, ఆకు, ద్రాక్షపండులోని గుజ్జు ఇవన్నీ చర్మం ఆరోగ్యానికి బాగా సహాయపడుతాయి. ద్రాక్షలో విటమిన్ ఎ, సి మరియు డి పుష్కలంగా ఉన్నాయి. ఇందులో అమినో యాసిడ్ మరియు మినరల్స్ పుష్కలంగా ఉండటం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఆరోగ్యానికి మాత్రమే ఉపయోగపడే ద్రాక్ష ఇప్పుడు అందాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

వైన్ అందించే చర్మ సౌందర్య రహస్యలను పనీర్ ద్రాక్ష అని పిలువబడే నల్ల ద్రాక్ష నిజంగా ఆరోగ్యకరమైనది. ద్రాక్షతో తయారు చేసిన ఎరుపు, గులాబీ మరియు తెలుపు వైన్లను సౌందర్య చికిత్స కోసం ఉపయోగిస్తారు. ఈ వైన్లలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలోని సాగే ఫైబర్‌లను పునరుద్ధరించి చర్మం ముడతలను తగ్గిస్తాయి. ఈ విధంగా మీరు వృద్ధాప్య రూపాన్ని అందంగా నివారించవచ్చు. ఇలా వైన్ అందించే మరిన్ని చర్మ సౌందర్య రహస్యలను గురించి ఈ కథనంలో తెలుసుకుందాం..

27నుండి బుధాదిత్య యోగంతో ఈ రాశులకి బంపర్ ఆఫర్ డబ్బేడబ్బు.. వైన్ ఫేషియల్ - ఎండ వల్ల ముఖం పాలిపోతుంది. తమ చర్మం అసలు రంగు వెలిసిపోయిందని, చర్మం డల్ గా కనిపిస్తోందని ఫిర్యాదు చేసే వారికి వైన్ ఫేషియల్ ఒక గొప్ప ఎంపిక. ఈ ఫేషియల్‌లో, ముఖాన్ని శుభ్రపరచడం, టోన్ చేయడం, స్క్రబ్ చేయడం మరియు సాధారణ ఫేషియల్ లాగా మసాజ్ చేయడం జరుగుతుంది. ఇతర ఫేషియల్స్ కంటే వైన్ ఫేషియల్ ఎక్కువ రంగును మరియు తక్షణ అందాన్ని ఇస్తుంది.

రుచిలో కాస్త చేదుగా ఉన్నప్పటికీ, ఈ చక్కెర బాదం మధుమేహం-కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది వైన్ థెరపీ వైన్‌తో మొత్తం శరీర చికిత్సను వైన్ థెరపీ అంటారు, ఇది శరీరాన్ని పునరుజ్జీవింపజేయడానికి మరియు కాంతివంతం చేయడానికి మరియు శరీరంలోని ముడతలను వదిలించుకోవడానికి. వృద్ధాప్యం వల్ల చర్మంలో ముడతలు వస్తాయి. దీనితో బాధపడేవారు వైన్ థెరపీ వల్ల ప్రయోజనం పొందవచ్చు.

ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఉల్లిపాయ రసం తాగండి, దయాబెటిస్ కంట్రోల్ అవుతుంది! చర్మసౌందర్యానికి వైన్ ను ఎలా ఉపయోగించాలి? నల్ల ద్రాక్ష గింజ మరియు చర్మాన్ని మెత్తగా చేసి శరీరమంతా పూయాలి. ఇది స్క్రబ్బర్ లాగా పని చేయడం వల్ల శరీరంపై రుద్దితే మృతకణాలు, మురికి తొలగిపోయి చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంలో మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకుంటాయి. దీని తర్వాత 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయాలి. దీని తర్వాత వైన్ కలిపిన జెల్లు లేదా క్రీములను శరీరమంతా అప్లై చేయాలి.

చివరగా, వైన్ సీరంను వర్తించండి. దీంతో చర్మ రంధ్రాలు మూసుకుపోతాయి. ఇది శరీరానికి యవ్వన రూపాన్ని మరియు మెరుపును ఇస్తుంది. వైన్ స్పా- ఒక పెద్ద కుండలో 3 కిలోల నల్ల ద్రాక్షను వేసి, 10 లీటర్ల నీరు వేసి, ద్రాక్షను మెత్తగా మెత్తగా చేయాలి. వైన్ స్పా అంటే ఆ నీటిలో మూడు పావుగంట సేపు పడుకుని విశ్రాంతి తీసుకోవడమే. దీంతో చర్మంలోని మృతకణాలు తొలగిపోతాయి. తాజా మరియు యవ్వన రూపాన్ని ఇస్తుంది. దీనికి రుసుము 2500 నుండి 3500 రూపాయల వరకు ఉంటుంది. ఇది వారి చర్మాన్ని బట్టి మారుతుంది.

వైన్ ఉపయోగించి బ్యూటీ ట్రీట్ మెంట్స్ తీసుకునేటప్పుడు గుర్తుంచుకోవల్సిన విషయాలను పొడి చర్మం ఉన్నవారు స్వీట్ వైన్ వాడాలి. వైట్ వైన్ వద్దు. సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు రెడ్ వైన్ వాడటం మంచిది. ఇది చర్మ రంధ్రాలలోకి వెళ్లి మొటిమలు మరియు వీనల్ ట్యూమర్‌లను నివారిస్తుంది. డ్రై వైన్ సాధారణ చర్మం కోసం ఉపయోగించవచ్చు. ఇందులోని టార్టారిక్ యాసిడ్ మరియు మాలిక్ యాసిడ్ చర్మంలోని జిడ్డును నిలుపుకుని అదనపు అందాన్ని అందిస్తాయి. జిడ్డు చర్మం ఉన్నవారు వారికి అదనపు మెరుపును అందించడానికి రెడ్ వైన్‌తో సమానమైన పెరుగును ఉపయోగించవచ్చు.





# బ్రెస్ట్ క్యాన్సరా భయం వద్దు

**ఈరోజుల్లో బ్రెస్ట్ క్యాన్సర్? అనే మాట బాగా వినిపిస్తోంది. దాదాపు ప్రతి యాబై మందిలో ఒకరికి బ్రెస్ట్ క్యాన్సర్? ఉంటోందని సర్వేలు చెప్తున్నాయి. అది ఒక్కసారి వచ్చిందంటే.. శారీరకంగానే కాదు, మానసికంగానూ దెబ్బతీస్తుంది. వెంటనే కనుక్కుని ట్రీట్?మెంట్ చేయించుకోవాలి అంటున్నారు డాక్టర్లు. కానీ, దాని లక్షణాలు కనిపెట్టడంలోనే పెద్ద చిక్కుంది. కొంతమందిలో అసలు లక్షణాలే కనిపించవు అంటున్నారు. మరి దీనికి సొల్యూషన్ ఏంటి? దీని లక్షణాలను ఎలా గుర్తించాలి?ఏమేం ట్రీట్?మెంట్?లు ఉంటాయి? వంటి ప్రశ్నలకు డాక్టర్. పాలంకి సత్య దత్తాత్రేయ ఈ విధంగా జవాబిచ్చారు. అవేంటో ఆయన మాటల్లోనే... బ్రెస్ట్ క్యాన్సర్ అనేది క్యాన్సర్లలో ఒక రకం. రొమ్ములో ఉండే కణాలు కంట్రోల్ లేకుండా విపరీతంగా పెరిగిపోయే స్థితిని బ్రెస్ట్ క్యాన్సర్ అంటారు.**



ఈ క్యాన్సర్? కణాలు పెరగడం అనేది ఒకవైపు రొమ్ములో లేదా రెండింటిలో మొదలుకావచ్చు. ఇది ఎక్కువగా ఆడవాళ్లలో వస్తుంది. కొన్నిసార్లు మగవాళ్లకు కూడా రావొచ్చు.

**నాలుగు స్టేజ్‌లు..**

క్యాన్సర్ ఏ స్టేజీలో ఉందో తెలిస్తే ఏ ట్రీట్?మెంట్? ఇవ్వాలనేది క్లారిటీ వస్తుంది. కాబట్టి ఎవరికైనా బ్రెస్ట్? క్యాన్సర్? ఉందని తెలిస్తే, అది శరీరంలో ఏ స్టేజీలో ఉందో టెస్ట్ చేస్తారు. మామూలుగా ఇందులో నాలుగు స్టేజ్?లు ఉంటాయి. రూల్ ప్రకారం, క్యాన్సర్ కణాల సంఖ్య తగ్గించడం, వ్యాప్తిని అడ్డుకోవడం చేస్తారు. మరీ ఎక్కువగా ఉంటే నాలుగో స్టేజ్? అని అర్థం. అప్పుడు అది మిగతా అవయవాలకు కూడా వ్యాపిస్తుంది.

**వయసు పెరిగేకొద్దీ..**

బ్రెస్ట్ క్యాన్సర్? అనేది ఒకసారి వచ్చిందంటే, వయసుతోపాటు సమస్య కూడా పెరుగుతుంది. అయితే, 45 లేదా అంతకంటే ఎక్కువ వయసు ఉన్న ఆడవాళ్లలోనే 80 శాతం ఈ సమస్య కనిపిస్తుంది. వాళ్లలో 69? శాతం రిస్క్? కూడా ఎక్కువే. అలాగే, 65 లేదా ఆపైబడిన వారిలో 40 శాతం ఎఫెక్ట్ అయ్యే ఛాన్స్ ఉంది. వీళ్లలో అయితే, 43 మందిలో ఒకరికి ఈ సమస్య ఉంటోంది. 60-70 వయసున్న వాళ్లలో 29 మందిలో ఒకరికి, 70 పైబడిన వాళ్లలో అయితే 26 మందిలో ఒకరికి బ్రెస్ట్? క్యాన్సర్ రిస్క్? ఉంటుంది.

**ఈ లక్షణాలు ఉంటే..**

బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చినవాళ్లలో లక్షణాలు అందరికీ ఒకేలా ఉండవు. అలాగే కొంతమందికి అసలు లక్షణాలే కనిపించవు. లక్షణాలు ఉన్నవాళ్లలో ముఖ్యంగా కనిపించేవి ఏంటంటే.. రొమ్ములో లేదా చంక కింద (లంప్) గడ్డ ఏర్పడుతుంది.

రొమ్ము గట్టిగా ఉండడం, రొమ్ము భాగంలో ఎక్కడైనా వాపు కనిపిస్తే అది బ్రెస్ట్ క్యాన్సర్? లక్షణం. ఇరిటేషన్, రొమ్ము భాగంలో సొట్ట పడడం, రొమ్ము లేదా చనుమొన దగ్గర ఎర్రగా మారడం, లేదా పొరలాగా కనిపించడం వంటివి.

చనుమొన (నిపుల్) భాగంలో నొప్పి, పాలు కాకుండా ఏదైనా ద్రవం లేదా రక్తం కారడం. బ్రెస్ట్ సైజ్, ఆకారంలో తేడాలు కనిపిస్తే అనుమానించాల్సిందే.బ్రెస్ట్? భాగంలో ఎక్కడైనా నొప్పిగా అనిపిస్తే క్యాన్సర్? లక్షణం అని గుర్తించాలి. కొన్ని పరిస్థితులను బట్టి ఈ లక్షణాలు క్యాన్సర్? లేని వాళ్లలోనూ కనిపించే అవకాశం ఉంది. అయితే, ఈ లక్షణాలు కనిపించినంత మాత్రానబ్రెస్ట్ క్యాన్సర్ ఉండాలని లేదు. కాబట్టి డాక్టర్? దగ్గరకి వెళ్లి సమస్య ఏంటో తెలుసుకుంటే బెటర్.

**టెస్ట్‌లు - ట్రీట్‌మెంట్‌లు**

బ్రెస్ట్ క్యాన్సర్ కొన్నిసార్లు మాత్రమే లక్షణాలు చూపించాక క్యాన్సర్ వస్తుంది. ఎక్కువశాతం లక్షణాలు ఉండవు. అందువల్ల రెగ్యులర్ బ్రెస్ట్‌క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవడం ముఖ్యం. అయితే టెస్టుల్లో కొన్ని రకాలున్నాయి. వాటిలో మమ్మోగ్రామ్, బ్రెస్ట్ అల్ట్రాసౌండ్, బ్రెస్ట్ ఎం.ఆర్?.ఐ చేస్తారు. వాటితోపాటు క్యాన్సర్ కణాల మీద ఉన్న వేర్వేరు రిసెప్టార్లను కనిపెట్టేందుకు బయాప్సి టెస్ట్ కూడా చేస్తారు. ట్రీట్?మెంట్ల విషయానికొస్తే.. సర్జరీ, రేడియేషన్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ ట్రీట్‌మెంట్‌లు చేస్తారు. వీటిని రేడియాలజిస్ట్, పాతాలజిస్ట్‌లు కలిసి పని చేస్తారు. ఇందులో కూడా రకరకాల ట్రీట్‌మెంట్‌లు ఉన్నాయి. దీన్ని మల్టీ డిసిప్లినరీ టీమ్ అంటారు. క్యాన్సర్ గడ్డలు చిన్నగా ఉన్నప్పటికీ త్వరగా పెరుగుతాయి. కొన్ని పెద్దగా ఉన్నా, నిదానంగా పెరుగుతాయి. వీటికి ట్రీట్‌మె ంట్ చేయాలంటే కొన్ని అంశాలు పరిశీలించాలి. అవేంటం టే...ట్యూమర్ (క్యాన్సర్‌గడ్డ) సబ్ టైప్‌లో ఉండడం, దానిపై హార్మోన్ రిసెప్టార్ల స్థితి, హెఇఆర్2, నోడల్ స్టేటస్‌లను బట్టి ఉం టుంది. తర్వాత ట్యూమర్ స్టేజ్?ని బట్టి ట్రీట్‌మెంట్ ఇస్తారు. అవసరమైతే ఆంకోటైప్ డిఎక్స్ లేదా మామ్మా ప్రింట్ అనే స్పెషల్ టెస్ట్ చేస్తారు. పేషెంట్ వయసు, హెల్త్, మెనోపాజల్ స్థితి వంటివి చూసి ట్రీట్‌మెంట్ ఇస్తారు. జన్యుపరంగా వచ్చినవైతే వాటి పరిస్థితి చూసి ట్రీట్?మెంట్? చేస్తారు.

**సర్జరీలే ఎక్కువ**

ఎక్కువశాతం ఆడవాళ్లు బ్రెస్ట్ క్యాన్సర్?కి సర్జరీ చేయించుకుంటారు. వాటిలో కూడా రకాలున్నాయి. అయితే, పేషెంట్ పరిస్థితులు, కొన్ని వేరే కారణాల రీత్యా ట్రీట్?మెంట్ ఇస్తారు. వాటిలో బ్రెస్ట్ కన్జర్వింగ్ సర్జరీ లేదా మాస్టెక్టమీ ట్రీట్?మెంట్?లో క్యాన్సర్‌ని వీలైనంతవరకు తొలగిస్తారు. మరో పద్ధతిలో చేతి కింద ఉన్న లింఫ్ నోడ్స్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు యాక్జిలరీ లింఫ్ నోడ్ డిసెక్షన్ చేస్తారు. బ్రెస్ట్ రీకన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్‌లో క్యాన్సర్ తొలగించి, రొమ్ము ఆకారాన్ని తిరిగి మామూలు స్థితికి తెస్తారు. చివరిగా పల్లేటివ్ ఇంటెంట్‌లో అడ్వాన్స్‌డ్ సింప్టమ్స్, అంటే లక్షణాల నుంచి కొంత ఉపశమనాన్ని ఇస్తారు.

**రిస్క్ ఎప్పుడంటే..**

బ్రెస్ట్ బయాప్సీ చేసినప్పుడు లోబ్యులార్ కార్సినోమా ఇన్ సిటు (ఎల్?సిఐఎస్) లేదా బ్రెస్ట్?లో కణాలు లేదా కణజాలం ఎక్కువగా ఉండడం (హైపర్ ప్లేసియా) వల్ల రిస్క్ పెరుగుతుంది. ఫ్యామిలీ హిస్టరీలో తల్లి, సోదరి, కూతురు ఉంటే ఎక్కువ అయ్యే అవకాశం ఉంది. యంగ్ ఏజ్?లో వస్తే, రిస్క్ కూడా ఎక్కువే. అయినప్పటికీ, ఫ్యామిలీ హిస్టరీ లేకున్నా ఎఫెక్ట్ అవుతున్నారు చాలామంది. రేడియేషన్?కి ఎక్స్?పోజ్ అవ్వడం వల్ల వచ్చే ఛాన్స్ ఉంది. చిన్నప్పుడు లేదా యంగ్ ఏజ్?లో రేడియేషన్ ట్రీట్?మెంట్ తీసుకుని ఉంటే బ్రెస్ట్? క్యాన్సర్ రిస్క్ ఎక్కువ అవుతుంది.

ఒబేసిటీ ఉన్నా, పెద్ద వయసులో లేదా 30 ఏండ్లు దాటాక మొదటి కాన్పు జరిగిన వాళ్లకు, పదకొండేండ్ల వయసులో పీరియడ్స్ రావడం మొదలయినా, మెనోపాజ్ మొదట్లో రిస్క్ ఎక్కువ. ఎక్కువసార్లు ప్రెగ్నెంట్ అయినవాళ్లతో పోలిస్తే అసలు ప్రెగ్నెంట్ కాకుండా ఉన్నవాళ్లకు రిస్క్. పోస్ట్ మెనోపాజల్ హార్మోన్ థెరపీ చేయించుకుంటున్న వాళ్లు, వాటికి హార్మోన్? టాబ్లెట్స్ వాడేవాళ్లలో ఎక్కువ. మెడికేషన్స్ ఆపేస్తే రిస్క్ తగ్గుతుంది. సర్వైవల్ రేట్ చూస్తే, మొదటి రెండు స్టేజ్?ల్లో 90 పైనే ఉంది. మూడో స్టేజ్?లో 70 శాతం, చివరి స్టేజ్?లో 20 శాతం మాత్రమే ఉంది.

కాబట్టి, ఒక్కమాటలో చెప్పాలంటే... ఒక పొలంలో అన్నీ మంచి మొక్కలే ఉండవు. పంటను పాడు చేసే పిచ్చి మొక్కలు కూడా పెరుగుతుంటాయి. వాటిని గుర్తించి వెంటనే పెరికివేయకపోతే, పంటకే నష్టం. బ్రెస్ట్ క్యాన్సర్? కూడా అలాంటిదే. ఒక్కసారి క్యాన్సర్ కణాలు పెరిగితే వాటిని తీసేసే ప్రయత్నం చేయాలి. లేదంటే అది మిగతా భాగాలకు వ్యాపించి, ప్రాణాలకే ముప్పు తెస్తుంది.

**డాక్టర్‌తో పనిలేకుండా..**

డాక్టర్? దగ్గరికి వెళ్లకుండా బ్రెస్ట్ క్యాన్సర్ ఉందో లేదో బ్రెస్ట్ సెల్ఫ్ ఎగ్జామినేషన్ (బిఎస్?ఇ) ద్వారా తెలుసుకోవచ్చు. ఇది ఒక కామన్ స్క్రీనింగ్ మెథడ్. దీన్ని ఎవరైనా స్వయంగా టెస్ట్ చేసుకోవచ్చు. ఏం చేయాలంటే... రెండు రొమ్ము భాగాల్లో చేత్తో టచ్ చేసినప్పుడు గడ్డ (లంప్స్), వాపు, ఆకారంలో మార్పు ఉంటే అనుమానించాలి. అంతేకాకుండా, ఈ మెథడ్?లో ఏడు రకాల స్టెప్స్ ఉంటాయి. అవేంటంటే... పొజిషన్స్, పెరిమీటర్, పాల్పిటేషన్, ప్రెజర్, ప్యాటర్న్, ప్రాక్టీస్, ప్లానింగ్. ట్రీట్?మెంట్? చేయాలంటే రెగ్యులర్?గా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది అవసరం. మొదటి రెండు స్టేజ్?ల్లో తెలిస్తే ట్రీట్?మెంట్ చేయడం ఈజీ అవుతుంది. రెగ్యులర్ స్క్రీనింగ్ ద్వారా ఈ ముప్పును తగ్గించొచ్చు.

**రిస్క్ తగ్గించాలంటే..**

వయసు పైబడడం లేదా జన్యుపరంగా వచ్చినా కూడా రిస్క్ తగ్గించొచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్ రిస్క్ తగ్గాలంటే చాలా మార్గాలు ఉన్నాయి. అవేంటంటే... శరీర బరువు వయసుకు తగ్గట్టు ఉంచుకోవాలి. ఫిజికల్? యాక్టివిటీలు ఎక్కువగా చేయాలి. ఆల్కహాల్ తాగడం మానేయాలి లేదా మోతాదు అయినా తగ్గించాలి. పసిపిల్లలకు తల్లి పాలు ఇవ్వడం వల్ల కూడా రిస్క్ తగ్గుతుంది. ఒకవేళ ఫ్యామిలీ హిస్టరీలో ఉండి ఆ వ్యక్తికి ఎఫెక్ట్? అయి ఉంటే, జీన్స్ ఉన్నాయేమో చూడాలి.


ఏదేమయినా ఈ సమస్య నుంచి బయటపడాలంటే హెల్దీగా ఉండాలి. అప్పుడే రిస్క్? తగ్గుతుంది. ఎంత త్వరగా కనుక్కుని, ట్రీట్?మెంట్ తీసుకుంటే అంత బాగా నయం అవుతుంది. ట్రీట్?మెంట్?లో సర్జరీ, రేడియేషన్, మెడికేషన్స్? మొదట్లోనే ట్రీట్?మెంట్ స్టార్ట్ చేయొచ్చు. 'ది అమెరికన్ క్యాన్సర్ సొసైటీ' (ఎసిఎస్) రిపోర్ట్స్ ప్రకారం, మొదట్లోనే ట్రీట్మెంట్ చేయించుకున్నవాళ్లు ఐదేండ్లు, అంతకంటే ఎక్కువకాలం బతికినట్టు చెప్తున్నాయి. అయితే, చివరి స్టేజ్‌లో అయితే ఎక్కువకాలం ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సి వస్తుంది.

# మధుమేహం యొక్క క్రూరమైన ప్రభావాలు ఇవి, సమయానికి వీటిని నియంత్రించకపోతే ప్రాణాంతకమే..





నియంత్రణ లేని లేదా సరిగా నిర్వహించబడని, మధుమేహం మీ ఆరోగ్యం యొక్క వివిధ అంశాలపై అనేక హానికరమైన ప్రభావాలను కలిగి ఉంటుంది. డయాబెటిస్‌లో వివిధ రకాలు ఉన్నాయి, వీటిలో టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్ మరియు జెస్టేషనల్ డయాబెటిస్ ఉన్నాయి. మధుమేహాన్ని నివారించడానికి, ఆరోగ్యకరమైన ఆహారం మరియు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం చాలా ముఖ్యం. డయాబెటిస్ మీకు హాని కలిగించే (బ్రూటల్ ఎఫెక్ట్స్ ఆఫ్ డయాబెటిస్) 10 విషయాలు ఇక్కడ ఉన్నాయి. గుండె సమస్యలు మధుమేహం గుండెపోటు, స్ట్రోక్ మరియు పెరిఫెరల్ ఆర్టరీ వ్యాధి వంటి హృదయ సంబంధ వ్యాధులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక రక్త చక్కెర స్థాయిలు రక్త నాళాలను దెబ్బతీస్తాయి మరియు ఫలకం ఏర్పడటానికి దోహదం చేస్తాయి, ధమనుల సంకుచితం మరియు రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. నరాల నష్టం (నరాలవ్యాధి) రక్తంలో అధిక చక్కెర స్థాయిలకు దీర్ఘకాలిక బహిర్గతం నరాల దెబ్బతినడానికి దారితీస్తుంది, సాధారణంగా చేతులు మరియు కాళ్ళలో తిమ్మిరి, జలదరింపు మరియు నొప్పి వంటి లక్షణాలను కలిగిస్తుంది. ఈ పరిస్థితిని డయాబెటిక్ న్యూరోపతి అంటారు. మీ లైంగిక శక్తి పెంచుకోవడానికి.. ఆనందాన్ని రెట్టింపు చేసుకోవడానికి బీట్ రూట్, గుమ్మడి గింజలతో పాటు మరో 3 ఫుడ్స్ మూత్రపిండాల నష్టం (నెఫ్రోపతి) మూత్రపిండాల వ్యాధికి మధుమేహం ప్రధాన కారణం. కాలక్రమేణా, అధిక రక్తంలో చక్కెర స్థాయిలు మూత్రపిండాలలోని రక్త నాళాలను దెబ్బతీస్తాయి, శరీరం నుండి వ్యర్థాలను మరియు అదనపు ద్రవాన్ని ఫిల్టర్ చేసే సామర్థ్యాన్ని తగ్గిస్తాయి. ఇది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధికి పురోగమిస్తుంది మరియు చివరికి డయాలసిస్ లేదా మూత్రపిండ మార్పిడి అవసరమవుతుంది. వేడి నీళ్లు చల్లటి నీళ్ల.. బరువు తగ్గడానికి ఏది బెటర్ అంటే? కంటి సమస్యలు (రెటినోపతి) డయాబెటిస్ రెటీనాలోని రక్తనాళాలపై ప్రభావం చూపుతుంది, ఇది డయాబెటిక్ రెటినోపతి అనే పరిస్థితికి దారితీస్తుంది. ఇది దృష్టి సమస్యలను కలిగిస్తుంది మరియు చికిత్స చేయకుండా వదిలేస్తే, తీవ్రమైన దృష్టి నష్టం లేదా అంధత్వానికి కూడా దారితీస్తుంది. పాదాల సమస్యలు మధుమేహం వలన పాదాలలో రక్త ప్రసరణ సరిగా జరగదు మరియు నరాల దెబ్బతింటుంది, దీని వలన వ్యక్తులు పాదాల పుండ్లు, ఇన్ఫెక్షన్లు మరియు నెమ్మదిగా గాయం నయం అయ్యే అవకాశం ఉంది. తీవ్రమైన సందర్భాల్లో, ఇది పాదం లేదా కాలు యొక్క విచ్ఛేదనానికి దారితీస్తుంది. చర్మ పరిస్థితి పొడి



చర్మం, ఫంగల్ మరియు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, దురద మరియు నెమ్మదిగా గాయం నయం చేయడం వంటి వివిధ చర్మ సమస్యలకు మధుమేహం దారితీస్తుంది. అధిక రక్త చక్కెర స్థాయిలు బ్యాక్టీరియా మరియు శిలీంధ్రాల పెరుగుదలకు అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తాయి. సంక్రమణ ప్రమాదం పెరిగింది మధుమేహం రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది, వ్యక్తులు ఇన్ఫెక్షన్ల బారిన పడే అవకాశం ఉంది. మధుమేహం ఉన్నవారిలో సాధారణ అంటువ్యాధులు మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు, చర్మ వ్యాధులు మరియు పునరావృతమయ్యే ఈస్ట్ ఇన్ఫెక్షన్లు. నోటి సమస్యలు మధుమేహం చిగుళ్ల వ్యాధి (పీరియాడోంటిటిస్) మరియు దంత క్షయం ప్రమాదాన్ని పెంచుతుంది. రక్తంలో అధిక చక్కెర స్థాయిలు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదం చేస్తాయి మరియు నోటి ఇన్ఫెక్షన్లతో పోరాడే శరీర సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. మానసిక ఆరోగ్య సమస్యలు డయాబెటిస్ డిప్రెషన్ మరియు యాంగ్జయిటీ వంటి మానసిక ఆరోగ్య రుగ్మతల ప్రమాదాన్ని పెంచుతుంది. మధుమేహం వంటి దీర్ఘకాలిక పరిస్థితిని నిర్వహించడం మానసికంగా సవాలుగా ఉంటుంది మరియు ఒక వ్యక్తి యొక్క మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది. (నిరాకరణ: ఇక్కడ ఇవ్వబడిన సమాచారం ఇంటి నివారణలు మరియు సాధారణ సమాచారంపై ఆధారపడి ఉంటుంది. దానిని స్వీకరించే ముందు తప్పనిసరిగా వైద్య సలహా తీసుకోవాలి. తెలుగు బోల్డ్ స్కై దీనిని ధృవీకరించలేదు.)

# ఆయుష్షుతో పాటు ఆరోగ్యం..

# డబ్బు ఖర్చులేని సింపుల్ హెల్త్ సీక్రెట్స్!!

**చాలామంది తాము ఆరోగ్యంగా ఉండటం లేదని బాధపడుతుంటారు. ఏం చేసినా ఆరోగ్యం రావడంలేదని మదన పడుతుంటారు. మరికొందరు వయసు పెరుగుతున్న కొద్దీ ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతూ ఉంటారు. బాధలు, ఆలోచనలు, ఆందోళనలు పక్కన పెట్టి ప్రతీ ఒక్కరూ చెయ్యాల్సిన చిన్న చిన్న పనులు ఉన్నాయి. అవి డబ్బుతో కూడుకున్న పనులు కూడా కాదు. ఇక వాటిని అనుసరిస్తే కచ్చితంగా ఆరోగ్యం మీ సొంతం అయ్యి తీరుతుంది. ఇక ఆయుష్షు తో పాటు ఆరోగ్యం కోసం ఆలోచించే వారి కోసం సింపుల్ చిట్కాలను ఇక్కడ మీకందిస్తున్నాం. ఈ మూడే యువతలో అనారోగ్యాలకు కారణం ఒక వ్యక్తి ఆరోగ్యం కానీ ఆయుష్షు కానీ వారి జీవన విధానం పై ఆధారపడి ఉంటుంది. మనం తీసుకునే ఆహారం, మన లైఫ్ స్టైల్ , శారీరక శ్రమ, మానసిక ఒత్తిడిని బ్యాలెన్స్ చేసుకోవడం వంటి అంశాలపై మన ఆరోగ్యంతో పాటు మన ఆయుష్షు కూడా ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత సమాజంలో పరుగుల ప్రపంచంలో ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకుండా పరుగులు పెడుతున్న యువత, సమయానికి నిద్ర పోరు. సమయం ప్రకారం భోజనం చెయ్యరు. శరీరానికి చేటు చేసే జంక్ ఫుడ్స్ తినటానికి అలవాటు పడుతున్నారు.**





శారీరక శ్రమ అసలే లేదు. తీరా అనారోగ్యాల బారిన పడిన తర్వాత ఆరోగ్యం కోసం వెంపర్లాడుతున్నారు. ఈ మూడు పనులు క్రమపద్ధతిలో చేస్తే ఆరోగ్యం, ఆయుష్షు ఇక ఆ పరిస్థితి రాకుండా ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా పాటించవలసిన చిన్న చిన్న నియమాలు ఉన్నాయి. ఆ నియమాలలో మొదటిది వ్యాయామం చేయటం. రెండవది సరైన ఆహారం. మూడవది కంటి నిండా నిద్ర. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా శరీరాన్ని దృఢంగా ఉంచుకోవడమే కాకుండా, మానసికంగానూ దృఢత్వం లభిస్తుంది. మనిషి ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం ఎంతగానో దోహదం చేస్తుంది. ఒత్తిడిని తగ్గించడానికి వ్యాయామం ఎంతగానో ఉపయోగపడుతుంది. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు తమ జీవితంలో వ్యాయామం చేయడాన్ని ఒక భాగం చేసుకోవాలి. ఈజీగా బరువును తగ్గించే నాలుగు వంటింటి పదార్థాలు ఇవే!! నిద్ర, ఆహారం విషయంలో గుర్తు పెట్టుకోవాల్సిన అంశాలివే సరైన సమయానికి నిద్రపోవడం, అనవసరమైన ఆందోళనలు మనసుకు తీసుకోకుండా ఉండడం, ప్రశాంతంగా జీవించడానికి ప్రాధాన్యతనివ్వడం, ఉదయాన్నే సూర్యోదయాన వాకింగ్ చేయడం వంటి లక్షణాలు మనిషి ఆయుర్దాయాన్ని, ఆరోగ్యాన్ని పెంచుతాయి. రోజూ కనీసం 8 గంటలైనా నిద్రపోవాలి. నిద్ర మనిషికి లేచిన తరువాత పని చేసే శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తుంది. ఇక ఆహారం విషయంలో జాగ్రత్త వహించాలి. తాము ఏం ఆహారం తీసుకుంటున్నాం? ఏ సమయానికి భోజనం చేస్తున్నాం? తాము తినే ఆహారంలో పోషకాలు ఎన్ని ? వంటి వివరాలను గుర్తించి తదనుగుణంగా ఆహారం తీసుకోవాలి. బయట జంక్ ఫుడ్స్ కు గుడ్ బై చెప్పాలి.రూ. 8 కోట్ల విలువైన ఫ్లాట్ కొనుగోలు చేసిన సమంత.. ఎక్కడంటే..! జీవనశైలి మార్పులతో మంచి ఆరోగ్యం... ఆపై మంచి ఆయుష్షు వ్యాయామం, ఆహారం, నిద్ర మూడు విషయాల్లో జాగ్రత్తలు తీసుకుని జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు అని వైద్య నిపుణులు పదే పదే చెబుతున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకుంటే రోగాల బారి నుండి బయటపడతారు. అంతేకాదు అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉన్నవారి ఆయుష్షు కూడా పెరుగుతుంది. అందుకే ఆయుష్షు, ఆరోగ్యం రెండూ కావాలంటే ఈ జీవన విధానం అలవాటు చేసుకోండి.

# ముంబై పాంచ్ పటాకా.. వరుసగా ఐదో విజయం











ఐపీఎల్‌లో ఐదుసార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్ విజయాల పరంపర కొనసాగుతున్నది. ఆరంభంలో ఆడిన ఐదు మ్యాచ్‌లలో ఒకటే విజయంతో పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలిచిన ముంబై ఇండియన్స్.. తర్వాత ఐదింటిలో ఐదూ గెలిచి 12 పాయింట్లతో ప్లేఆఫ్స్ బెర్తును దాదాపుగా ఖాయం చేసుకుంది. మొదట రికెల్టన్, సూర్య మెరుపులతో లక్నో సూపర్ జెయింట్స్ ఎదుట భారీ లక్ష్యాన్ని నిలిపిన ముంబై.. ఆ తర్వాత బుమ్రా, బౌల్ట్ పేస్‌తో ప్రత్యర్థిని చిత్తుచేసింది.%ముంబై: బ్యాటింగ్ మెరుపులు, బౌలర్ల జోరుతో ఐపీఎల్-18 సీజన్‌లో ముంబై ఇండియన్స్ (ఎంఐ) వరుసగా ఐదో విజయాన్ని నమోదుచేసింది. ఆదివారం వాంఖడే వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 54 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. రికెల్టన్ (32 బంతుల్లో 58, 6 ఫోర్లు, 4 సిక్సర్లు), సూర్యకుమార్ యాదవ్ (28 బంతుల్లో 54, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) అర్ధ శతకాలతో కదం తొక్కడంతో మొదట బ్యాటింగ్ చేసిన ముంబై.. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు నష్టపోయి 215 పరుగులు చేసింది. భారీ ఛేదనలో లక్నో.. 161 పరుగులకే కుప్పకూలింది. అయుశ్ బదోని (35), మిచెల్ మార్ష్ (34) తప్ప మిగిలినవారంతా విఫలమయ్యారు. ముంబై పేసర్లు జస్‌ప్రిత్ బుమ్రా (4/22), ట్రెంట్ బౌల్ట్ (3/20) లక్నోను దెబ్బతీశారు. బ్యాట్‌తో (29) పాటు బంతి (2/18)తోనూ రాణించిన విల్ జాక్స్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.భారీ ఛేదనలో లక్నో ఇన్నింగ్స్ ఆరంభం నుంచే తడబాటుకు గురైంది. మూడో ఓవర్లోనే బుమ్రా.. మార్క్మ్ (9)ను ఔట్ చేసి లక్నోను తొలిదెబ్బ కొట్టాడు. వన్ డౌన్‌లో వచ్చిన పూరన్ (27).. చాహర్ బౌలింగ్‌లో హ్యాట్రిక్ సిక్సర్లతో రెచ్చిపోయాడు. కానీ ఏడో ఓవర్లో బౌలింగ్ మార్పుగా వచ్చిన విల్ జాక్స్.. పూరన్‌తో పాటు పంత్ (4)నూ పెవిలియన్‌కు పంపి లక్నోకు డబుల్ షాకులిచ్చాడు. బదోని అండగా మార్ష్ లక్నో ఇన్నింగ్స్‌ను నిలబెట్టే యత్నం చేశాడు. హార్దిక్ 9వ ఓవర్లో మార్ష్ రెండు బౌండరీలు రాబట్టగా కర్ణ్ శర్మ బౌలింగ్‌లో బదోని 6, 6, 4 దంచాడు. ఈ జోడీని విడదీయడానికి 12వ ఓవర్లో హార్దిక్.. బౌల్ట్‌కు బంతినిచ్చాడు. ఈ ఓవర్లో బౌల్ట్ రెండో బంతిని పుల్ షాట్ ఆడబోయిన మార్ష్.. తిలక్ వర్మ చేతికి చిక్కడంతో 46 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. 15వ ఓవర్లో మరోసారి బంతినందుకున్న బౌల్ట్.. బదోనిని పెవిలియన్‌కు పంపాడు. ఇక అక్కడ్నుంచి లక్నో పతనం వేగంగా సాగింది. బుమ్రా 16వ ఓవర్లో మిల్లర్ (24), అబ్దుల్ సమద్ (2), అవేశ్‌ను బౌల్డ్ చేయడంతో లక్నో ఓటమి ఖరారైంది.

ముంబై ఇన్నింగ్స్‌లో రికెల్టన్, సూర్య ఆటే హైలైట్. ప్రిన్స్ యాదవ్ రెండో ఓవర్లోనే రికెల్టన్.. 6, 4, 4 బాదాడు. ఆరు నెలల విరామం తర్వాత తొలి టీ20 ఆడిన మయాంక్ యాదవ్ వేసిన మూడో ఓవర్లో రోహిత్.. రెండు సిక్సర్లు కొట్టి ఊపుమీదే కనిపించాడు. కానీ అతడే వేసిన స్లో షార్ట్ డెలివరీని ఆడబోయి ప్రిన్స్‌కు క్యాచ్ ఇచ్చాడు. జాక్స్ నెమ్మదిగా ఆడినా రికెల్టన్ జోరు కొనసాగింది. దిగ్వేశ్ ఆరో ఓవర్లో అతడు 6, 4, 6 దంచి 25 బంతుల్లోనే అర్ధ సెంచరీని నమోదుచేశాడు. దిగ్వేశ్ ఓవర్లో భారీ షాట్ ఆడబోయిన అతడు.. బదోనికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. రికెల్టన్ నిష్క్రమించిన కొద్దిసేపటికే ముంబై.. జాక్స్, తిలక్ (6), హార్దిక్ (5) వికెట్లను వెంటవెంటనే కోల్పోయింది. కానీ రికెల్టన్ స్థానంలో వచ్చిన సూర్య మాత్రం లక్నో బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. బిష్ణోయ్ బౌలింగ్‌లో సిక్సర్‌తో పరుగుల వేట మొదలుపెట్టిన సూర్య.. అతడే వేసిన 13వ ఓవర్లో 6, 4, 4తో శిక్షించాడు. అవేశ్ 18వ ఓవర్లో సిక్సర్‌తో ఈ సీజన్‌లో మూడో అర్ధ శతకాన్ని పూర్తిచేసినా మరుసటి బంతికే నిష్క్రమించాడు. ఆఖర్లో నమన్ (25 నాటౌట్), కార్బిన్ (20) వేగంగా ఆడారు.

సంక్షిప్త స్కోర్లు:
ముంబై: 20 ఓవర్లలో 215/7 (రికెల్టన్ 58, సూర్య 54, మయాంక్ 2/40, అవేశ్ 2/42)బీ
లక్నో: 20 ఓవర్లలో 161 ఆలౌట్ (బదోని 35, మార్ష్ 34, బుమ్రా 4/22, బౌల్ట్ 3/20)



## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | ఫ.తే | పా | ర.రే |
|---|---|---|---|---|---|---|
| బెంగళూరు | 10 | 7 | 3 | 0 | 14 | 0.52 |
| గుజరాత్ | 8 | 6 | 2 | 0 | 12 | 1.10 |
| ముంబై | 10 | 6 | 4 | 0 | 12 | 0.88 |
| ఢిల్లీ | 9 | 6 | 3 | 0 | 12 | 0.48 |
| పంజాబ్ | 9 | 5 | 3 | 1 | 11 | 0.17 |
| లక్నో | 10 | 5 | 5 | 0 | 10 | -0.03 |
| కోల్‌కతా | 9 | 3 | 5 | 1 | 7 | 0.21 |
| హైదరాబాద్ | 9 | 3 | 6 | 0 | 6 | -1.10 |
| రాజస్థాన్ | 9 | 2 | 7 | 0 | 4 | -0.62 |
| చెన్నై | 9 | 2 | 7 | 0 | 4 | -1.30 |

నోట్: జ-జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, ఫ.తే-ఫలితం తేలనిది పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

## ఎడిటోరియల్

# భారతీయ రైతును రక్షించేదెవరు?

భారత వ్యవసాయ రంగ ప్రగతిలో జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, ప్రాంతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయాల పాత్ర కీలకం. వాటిలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒకటి. దానిని రైతు ఉద్యమ నాయకుడు, అఖిల భారత కిసాన్ సభ మొదటి కార్యదర్శి అయిన ఆచార్య ఎన్.జి.రంగా పేరు మీద మార్పు చేసుకొన్నాం. అటువంటి అనేక మంది రైతు నాయకుల స్ఫూర్తితో, రైతు వ్యవసాయాన్ని రక్షించుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నాం. దేశం సాధించిన హరిత, క్షీర, నీలి విప్లవాలకు దోహద పడిన మానవ వనరు–విద్య విస్తరణ పరిశోధనకు తగినట్లుగా–రూపొందించుకొంటున్నాం. దానికి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపుగా అనేక పురస్కారాలు లభించాయి. స్వపరిపాలన మొదటి దశలో కేవలం 50 మిలియన్ టన్నులున్న తిండి గింజల ఉత్పత్తిని మూడు నాలుగు దశాబ్దాల కాలంలో ఐదారు రెట్లు పెంచుకోవటానికి దోహదపడ్డాం. అదే విధంగా పాలు, చేపలు, గుడ్లు, మాంసం, పండ్లు, కూరగాయల ఉత్పత్తులు పెరిగే సాంకేతికాల్ని అభివృద్ధి చేశాం. దేశం ఆహార భద్రతకు చేరగలిగింది.

అయితే, 1990 నుండి మన వ్యవసాయం మరో మలుపు తిరిగింది. కేవలం ఉత్పత్తులపై కేంద్రీకరించిన ఫలితంగా, వ్యవసాయ వనరులు దిగజారాయి. ముఖ్యంగా మన కుటుంబ వ్యవసాయానికి కీలకమైన సన్న–చిన్న కారు రైతులు ప్రతికూల స్థితికి నెట్టబడ్డారు. పర్యావరణ పరంగా, ప్రజారోగ్య రక్షణ పరంగా నష్టపోతూ వస్తున్నాం. ప్రపంచ స్థాయి సంస్థలు క్రోడీకరించిన అంశాల్ని గుర్తించి, వ్యవసాయ పరంగా మార్పులు చేసుకోవాలనే స్థితికి వచ్చాము. లేకుంటే జరుగుతున్న పరిణా మాలు మనల్ని మళ్లీ ఆహార భద్రత లేని దేశంగా మార్చే దశలోకి వస్తామని గుర్తించాము. 2013లో మనం చేసుకొన్న 'ఆహార హక్కు చట్టం' నీరు కార్చే స్థితిలోకి వచ్చిందా? అని గందరగోళం వైపు నెట్టబడ్డామా? దీనికి ప్రపంచ వాణిజ్య సంస్థ (గాట్) తెచ్చిన, మేధోపర హక్కు నియమాలు (ఐ.పి.ఆర్) వ్యవసాయాన్ని కూడా ప్రభావితం చేశాయి. భారత దేశానికి అనువైన కుటుంబ వ్యవసాయం బదులుగా ఐరోపా, అమెరికా, జపాన్, ఇజ్రాయిల్ కార్పొరేషన్ల వ్యవసాయాన్ని మనం కూడా అమలు చెయ్యాల్సిన స్థితికి నెట్టబడ్డాం. వ్యవసాయం ముఖ్య మానవ వనరైన సన్న చిన్నకారు రైతులు, దిన కూలీలు నిరుద్యోగులుగా మారుతున్న దశ మొదలయ్యింది. పంటల విత్తనాలు కంపెనీల గుత్త సొమ్ముగా మారాయి. అలాగే వ్యవసాయ రసాయనాలు, ఇతర ఉపకరణాలు అత్యంత 'ఖరీదుగా' మారాయి. పంటల ఉత్పత్తి పెట్టుబడులు అనూహ్యంగా పెరిగాయి.

ఈ పరిణామాల్ని గుర్తించిన కొందరు వ్యవసాయ రంగ అనుభవ నేపథ్యమున్న వారు 'మన కోసం మనం' అనే డా.వర్గీస్ కురియన్ తాత్వికతను ముందుకు తెచ్చే ప్రయత్నం 2012లో గుంటూరు జిల్లాలో మొదలెట్టారు. ముఖ్యంగా పంట విత్తనాలపై హక్కు రైతుకు వుండాలని రైతులు తక్కువ పెట్టుబడితో సాగు వైపు మరలే విధంగా పరిశోధనా రంగం, విస్తరణ శాఖలు పని చేయాలని ఉద్యమాన్ని మొదలెట్టారు. ప్రాంతీయంగా గుంటూరు ప్రకాశం, కృష్ణా, ఖమ్మం జిల్లాల పత్తి రైతుల్ని పరస్పర సహకార సహాయ సంఘాల ద్వారా ప్రభావితం చేసే ప్రయత్నాలు మొదలెట్టారు. వారికి సహకారంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం 'లాం', శాస్త్రవేత్తలు, గుంటూరు వ్యవసాయ శాఖ విస్తరణాధికారులు రైతు శిక్షణలు జరిపారు. దాన్ని 'రైతు రక్షణ వేదిక'గా నడిపారు. అయినా ఆ ప్రయత్నం ఇంకా ప్రారంభ స్థాయిని దాటలేదు. దానికి ముఖ్య కారణం స్థానిక విత్తన వ్యవసాయ రసాయన కంపెనీల ప్రచార హోరు, తాత్కాలిక ఫలితాలిచ్చే ఉపకరణాల జోరు. రైతు రక్షణ వేదిక సభ్యులు కొందరు ప్రభుత్వ సహకారంతో, దాతృత్వ పెట్టుబడిదారుల దన్నుతో నడపబడే ప్రకృతి వ్యవసాయం, వరవడిలో పడ్డారు. అయినా ఆంధ్రప్రదేశ్ నిరంతరం వ్యవసాయ సంక్షోభ రాష్ట్రంగానే గుర్తించబడుతున్నది. రైతుల ఆత్మహత్యలు ఆగలేదు. వ్యవసాయ రసాయనాల వాడుక పరంగా రాష్ట్రం మొదటి వరసలోనే ఉంది. ప్రభుత్వం నియమించిన వ్యవసాయ సంక్షోభ కమిటీల సిఫార్సులు అమలుకు నోచుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ప్రొ.స్వామినాధన్ నేతృత్వాన అధ్యయన కమిటీని వేసింది. ఆ కమిటీ సూచించిన అంశాన్ని గత యు.పి.ఎ ప్రభుత్వంగాని, ఇప్పటి ఎన్.డి.ఎ ప్రభుత్వం గాని పట్టించుకోలేదు.

# నవ కాశ్మీరం నుంచి పహల్గాం



జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రవాద దాడి భారత దేశాన్నే కాక ప్రపంచాన్నే దిగ్భ్రాంతికి గురిచేసింది. ఉగ్ర దాడిలో ఇంత పెద్ద సంఖ్యలో అమాయకులు బలికావడం ఇటీవలి కాలంలో ఇదే మొదటిసారి. ప్రకతి సౌందర్యానికి, పర్యాటకానికి పేరుగాంచిన మినీ స్విట్జర్లాండ్‌లో ఆహ్లాదకరంగా యాత్రకు వెళ్లిన పౌరులను చుట్టుముట్టి తలలో కాల్చి మరీ ప్రాణాలు తీయడం భయోత్పాతం సృష్టించడం కోసమే. మృతుల మత విశ్వాసాలను తెలుసుకొని మరీ హత్య చేశారన్నది మీడియాలో ప్రధానంగా వెల్లడవుతున్న కథనం. దీన్నిబట్టి ఇది మతపరమైన దాడిగా చిత్రించే ప్రయత్నాలు కూడా ఆయా శక్తులు తీవ్రం చేస్తున్నారు. ఈ ఘాతుకానికి కారణమైన ద రెసిస్టెన్స్ ఫోర్స్ (టి.ఆర్.ఎఫ్) లష్కరితోయిబాకు ముసుగు మాత్రమేనని నిఘా వర్గాలు చెబుతున్నాయి. వాస్తవానికి జాతి, మత, కుల, సాంస్కృతిక తదితర ముద్రలతో దురభిమానాలను రగిలించి ప్రజలను విభజించటం, విద్వేషాలు పెంచడం కుటిల రాజకీయాలలో భాగమే. పహల్గాం మారణకాండ భారతదేశాన్ని దెబ్బతీయటానికి జరిగిందేగాక మతపరమైన ఉద్వేగాల వైపు మళ్ళించటం నిజంగానే ఒక పెద్ద కుట్ర. ఉగ్రవాద బృందాలలోనూ ఒక ఆదిల్ ఉండగా ఈ నరహంతకుల బారి నుంచి యాత్రికులను కాపాడేందుకు సాహసంతో ప్రాణాలర్పించిన పోనీ రైడర్ పేరు కూడా ఆదిల్. తన కొడుకు ఉగ్రవాదుల నుంచి యాత్రికులను రక్షించినందుకు గర్విస్తున్నానని ఆదిల్ తండ్రి మహమ్మద్ గొప్పగా చెప్పారు. పాకిస్తాన్ సైన్యాధిపతి జనరల్ మునీర్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వెంటనే ఈ ఘాతుకం జరగడం కూడా యాదృచ్ఛికం కాదు. తన మనుగడ కోసం మరోసారి కాశ్మీర్‌లో చొరబాట్ల ద్వారా తీవ్రవాదాన్ని ఎగదోసేందుకు పాకిస్తాన్ సైనిక శక్తులు ఇదే సరైన అదను అని భావించినట్టు కనిపిస్తుంది. కాశ్మీర్‌లో మా మూలనరం అలాగే ఉన్నదని జనరల్ మునీర్ ప్రకటించిన రెండు మూడు రోజుల్లోనే ఇంతటి హత్యాకాండ జరిగింది. ఎప్పుడో మహమ్మద్ అలీ జిన్నా, గోల్వాల్కర్ వంటి వారు ముందుకు తెచ్చిన ద్విజాతి సిద్ధాంతాన్ని కూడా జనరల్ మునీర్ ప్రస్తావించటం దుర్బుద్ధితోనే. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రాజకీయ, ఆర్థిక, దుస్సాహస చర్యలు టారిఫ్ యుద్ధాలతో ప్రపంచం తికమక పడుతున్న సమయంలోనే–ఆ దేశ ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ పన్నెండేళ్ల తర్వాత భారత సందర్శనకు వచ్చిన సమయంలోనే ఈ అమానుషానికి పాల్పడటంలో స్పష్టమైన, కచ్చితమైన, రాజకీయ, వ్యూహాత్మక సంకేతాలు ఉన్నాయి. కాశ్మీర్‌లో పర్యాటక రంగం పునరుద్ధరణ జరగకుండా ఆదిలోనే అడ్డుకోవడం దుండగుల పథకంగా కనిపిస్తుంది. ఎందుకంటే పారిశ్రామిక, వ్యవసాయ అవకాశాలు, అభివృద్ధి లేని ఆ రాష్ట్రంలో పర్యాటకమే ప్రధాన జీవనోపాధిగా కొనసాగుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు సంకేతాలు పంపడానికి కూడా టూరిస్టులపై దాడి ప్రభావం చూపుతుంది. ఇద్దరు తెలుగువారు కూడా ఈ హత్యాకాండలో బలయ్యారు.హజంగానే భారతదేశం దీనిపై తీవ్రంగా స్పందించింది. సౌదీ అరేబియా నుంచి ముందుగానే వచ్చేసిన ప్రధాని మోడీ తగు సమాధానం ఇస్తామని ప్రకటించారు. ఆ మరుసటి రోజు బీహార్ లోని మధువనిలో రాజకీయ సభలో మాట్లాడుతూ ప్రధానమంత్రి ఊహించలేని స్థాయిలో తమ జవాబు ఉంటుందని హెచ్చరించారు. ఆ టెర్రరిస్ట్ గడ్డను తుడిచేస్తామని ప్రకటించారు. 1960 నుంచి మూడు యుద్ధాలు తట్టుకొని కొనసాగుతున్న సింధూ జలాల ఒప్పందం నిలిపివేస్తున్నట్లు ఇండియా ప్రకటించింది. దేశంలోని పాకిస్తానీలు వెంటనే వెనక్కి వెళ్లాలని ప్రభుత్వం అల్టిమేటం జారీ చేసింది. పాక్ జాతీయుల వీసాలను రద్దు చేసింది. తమ తమ రాష్ట్రాల్లోని పాకిస్తాన్ పౌరులను గుర్తించి పంపేయాలని అధికారులను ఆదేశించింది. సైనిక దళాల ప్రధాన అధికారి ద్వివేది కాశ్మీర్‌లో పర్యటించి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సక్సేనాతో చర్చలు జరిపారు. సరిహద్దుల్లో కాల్పుల ఘటనలు, ఒక ఉగ్రవాది ఇల్లు పేల్చివేత అటు ఇటు మరికొన్ని మరణాలు సంభవించాయి. ఇందుకు ప్రతిగా పాకిస్తాన్ ప్రభుత్వం సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం అంటే యుద్ధం ప్రకటించడమేనని పాకిస్తాన్ వ్యాఖ్యానించింది. 1972 ఇందిరా గాంధీ, భుట్టోల సిమ్లా ఒప్పందం ఇరు దేశాలు సమస్యలను ద్వైపాక్షిక చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, మరో దేశానికి చోటు ఇవ్వరాదని నిర్దేశిస్తున్నది. దాని రద్దు పర్యవసానాలు చాలా వుంటాయి. అదే విధంగా పాకిస్తాన్ భారత విమానాలకు గగనతలాన్ని మూసివేసింది. అమెరికాతో సహా ఇరుగు పొరుగు దేశాలు ఉగ్రదాడిని ఖండించాయి. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి గుటెరస్ రెండు దేశాలు సంయమనం చూపాలని పిలుపునిచ్చారు. ఇలా ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి.దేశంలో వక్ఫ్ చట్టం, ప్రార్థనా స్థలాల చట్టం మార్పులు రాజకీయ న్యాయ పోరాటాలకు దారితీస్తున్న సమయం. పెద్ద రాష్ట్రాలైన బీహార్, ఉత్తర ప్రదేశ్ తర్వాత కేరళ, బెంగాల్, గుజరాత్, తమిళనాడు వంటివి వరుసగా ఎన్నికలకు వెళుతున్న సందర్భం. ఒకే దేశం ఒకే ఎన్నిక వంటి రాజకీయ, రాజ్యాంగ అంశాలు చర్చ నడుస్తున్న సమయం. మరీ ముఖ్యంగా కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చబడిన జమ్ముకాశ్మీర్‌లో తొలిసారిగా ఎన్నికైన ఓమర్ అబ్దుల్లా నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం హయాంలో కాశ్మీర్ జీవనాధారమైన పర్యాటక రంగం ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటూ వేసవి యాత్రికుల సందడి పెరుగుతున్న సమయం. మరో రెండు మాసాల్లో జులైలో అమర్‌నాథ్ యాత్ర కూడా ప్రారంభం కానుంది. మరో వంక చూస్తే పాకిస్తాన్ ఆర్థికంగా పూర్తి దివాలా తీసి రాజకీయ అస్థిరతలో అంత: కలహాల్లో చిక్కి సైన్యం పట్టు పెరుగుతున్న తరుణం. ప్రజల మద్దతుతో ఎన్నికైన ఒమర్ ప్రభుత్వం నిలదొక్కుకోవడానికి సహకరించకపోగా కేంద్రం సర్వాధికారాలు గుప్పిట్లో పెట్టుకోవడం వల్ల ఉపాధి అవకాశాలు పెరక్క అసంతృప్తి వ్యాపిస్తున్నదని పరిశీలకులు చెబుతూ వచ్చారు. ప్రశాంతత నెలకొనగానే కాశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర ప్రతిపత్తిని ఇస్తామని సుప్రీంకోర్టుకు పార్లమెంటుకు హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం దాన్ని వెంటనే అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని బలోపేతం చేయాలని ప్రజాస్వామ్య శక్తులు కోరుతూ వచ్చాయి. శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో స్థానిక ప్రజల ముఖ్యంగా యువత స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు ఆటంకం కల్పించడంపై ఆందోళన వ్యక్తమవుతూ వస్తోన్న సమయంలో ఈ దాడి అనేక విధాల కాశ్మీర్‌ను మరింతగా కష్టాలపాలు చేసే ప్రమాదం పొంచి వుంది.ఈ దాడుల తర్వాత జరిగిన అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాలు కేంద్రం తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు ప్రకటిస్తూనే పూర్వపరాలను ప్రశ్నించాయి. నిఘా విభాగం నుంచి ముందస్తు సమాచారాలు అందలేదా? భద్రతా దళాలు అప్రమత్తంగా లేవా? ఇలాంటి ప్రశ్నలు వచ్చాయి. జమ్ము కాశ్మీర్ శాంతిభద్రతలు పూర్తిగా కేంద్రం అధీనంలోనే ఉన్నాయి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత రూపుదాల్చిందంటున్న నవ కాశ్మీరం (నయా కాశ్మీర్) ఒక్కసారిగా పహల్గాంకు ఎందుకు చేరిందని ప్రముఖ పాత్రికేయుడు రాజ్‌దీప్ సర్దేశారు వంటి వారు ప్రశ్నించారు. ఎందుకంటే పాక్ జనరల్ వ్యాఖ్యలకు ముందే ఏదో కుట్ర తలపెట్టారని కథనాలు వస్తూనే ఉన్నాయి. తాము ముందే నిఘా సమాచారం అందించినప్పటికీ భద్రతా లోపం జరిగిందని కేంద్రం చూచాయిగా అంగీకరించింది. అయితే బైసరన్ లోయకు పర్యాటకులను అనుమతిస్తున్నట్టు అధికారులు తెలియజేయలేదని వ్యాఖ్యానించింది. ఏడాది పొడుగునా జరిగే బైసరన్ పర్యాటకం గురించి ప్రత్యేకించి తెలియజేయడం ఏమీ ఉండదని రాష్ట్ర పోలీసులు చెబుతున్నారు. ఇక్కడే స్పష్టమైన సమాచారం, సమన్వయ లోపం కనిపిస్తుంది. వాస్తవానికి నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం విఫలం అయిందని అభిప్రాయం కలిగించటానికి కేంద్రం ప్రయత్నిస్తోందని కాశ్మీర్ సిపిఎం సీనియర్ నాయకుడైన యూసఫ్ తరిగామి ఆ పార్టీ 24వ మహాసభ సందర్భంగానే వ్యాఖ్యనించారు. ఇప్పుడైనా రాష్ట్రానికి పూర్తి అండదండలు ఇవ్వడం ద్వారా ప్రజలకు ఉపాధి కల్పన, విశ్వాసం పాదుకొల్పాలని రాష్ట్రంలో జరిగిన అఖిలపక్ష సమావేశం కోరింది.ఈ ఘటనల తర్వాత దేశంలో కొన్ని చోట్ల విశ్వవిద్యాలయాల్లో ఇతర కేంద్రాల్లో కాశ్మీర్ విద్యార్థులపై దాడులు జరగటం ఆందోళన కలిగిస్తుంది. హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, చండీగఢ్, ఉత్తరాఖండ్‌లలో సంఘ పరివార్ సంస్థలు వేధింపులకు దిగుతున్నట్లు వార్తలు వచ్చాయి. డెహ్రాడూన్‌లో అనేక మంది విద్యార్థులు విద్యాసంస్థలను వదిలి వెళ్లిపోవాల్సిన పరిస్థితి. ఉత్తర ప్రదేశ్‌లో ఆమిటీ యూనివర్సిటీలో కాశ్మీర్ విద్యార్థిని తీవ్రంగా కొట్టిన వీడియో వైరల్ అయింది. దీనిపై జమ్ము కాశ్మీర్ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ కన్వీనర్ నశీర్ కుహామి ఫిర్యాదు చేశారు. మీడియా చర్చల్లో కూడా కొంతమంది నేతలు తీవ్ర భాషతో విద్వేషాలు పెంచడం దృష్టికి వచ్చింది. గతంలో ఎన్నికలకు ముందు పుల్వామా, బాల్కోట్ వంటి ఘటనలు అప్పటి సర్జికల్ స్ట్రైక్స్ పదేపదే ప్రస్తావిస్తూ ఈసారి యుద్ధం వచ్చేసినట్టు మాట్లాడటం పరిష్కారం చూపదు. ప్రధాన పత్రికల సంపాదకీయాలు యుద్ధం పరిష్కారం కాదని నొక్కి చెప్పాయి. చైనాకు, పాకిస్తాన్‌కు సంబంధాలు నిజమైనప్పటికీ ఇలాంటి విషయాల్లో మద్దతు ఇస్తున్నట్లు కొంతమంది చిత్రించటం కూడా వాస్తవ దూరమే. అమెరికా ఆదేశాలతోనే తాము ఉగ్రవాదాన్ని పోషించే తప్పు పని చేశామని పాకిస్తాన్ రక్షణ మంత్రి కాజా ఆసిఫ్ చెప్పారు. దాడి చేసిన వారు స్వాతంత్ర్య యోధులని పాక్ ఉప ప్రధాని ఇషార్ ఖాన్ అంటే, కీలుబొమ్మ ప్రధాని షెహబాజ్ షరీఫ్ దీనిపై తటస్థ దర్యాప్తునకు సిద్ధమంటున్నారు. ఏమైనప్పటికీ దేశ సమైక్యతను కాపాడుకుంటూ దుష్ట శక్తుల విషయంలో అప్రమత్తత పాటించడం కాశ్మీర్‌ను బలోపేతం చేయడం అవశ్యం.

# వ్యవసాయాన్ని ముంచనున్న సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు!



విద్యుత్ లేని ఆధునిక సమాజాన్ని ఊహించలేము. నిత్య జీవితంలో విద్యుత్ వాడకం పెరుగుతున్నది. దానికి తగ్గట్టుగా ఉత్పత్తి పెరగాలి. శాస్త్ర విజ్ఞాన పరిశోధనల ఫలితంగా గాలి, సూర్యరశ్మి, అణుశక్తితో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో 72 శాతం బొగ్గుతో తయారయ్యేది. ఇది చాలా ఖర్చుతో కూడుకోవడమే కాక, పర్యావరణాన్ని కూడా దెబ్బతీస్తుంది. అందుకే గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నాయి. అందుకు ఎవరికీ అభ్యంతరం లేదు. అయితే ఈ గ్రీన్ ఎనర్జీ పేరుతో వ్యవసాయాన్ని బలి పెట్టడాన్ని ప్రశ్నించాలి. గ్రామీణ వ్యవస్థను తీవ్రంగా ఛిద్రం చేసే ఈ సోలార్ ఉత్పత్తి రాష్ట్రాభివృద్ధికా? కార్పొరేట్ల కోసమా? తక్కువ ఖర్చుతో ఉత్పత్తి అయ్యే గాలి, సూర్యరశ్మి విద్యుత్‌ను ప్రభుత్వం ఉత్పత్తి చేయకుండా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం మోడీ పాలనా కాలంలో భారీగా పెరిగింది. అదానీ, అంబానీ, టాటా, బిర్లా లాంటి అతి పెద్ద కార్పొరేట్ కంపెనీలు సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోకి వచ్చి, కేంద్ర ప్రభుత్వ అండదండలతో రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి తమకు అనుకూలంగా విధానాలను అమలు చేయించుకునే స్థితికి చేరాయి. ఆంధ్ర రాష్ట్రాన్ని తమ ప్రయోగశాలగా మార్చుకున్నాయి. రాష్ట్రంలో వెనుకబడిన రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చాటున లక్షల ఎకరాల భూములను ఈ కంపెనీలు కొనడం లేదా లీజు పద్ధతుల్లో స్వాధీనం చేసుకుంటున్నాయి. వ్యవసాయాన్ని ముంచేందుకు ఈ సోలార్ కంపెనీలు సిద్ధమవుతున్నాయి.

ప్రజల జీవితాలను ఛిద్రం చేసే కరువును కూడా 'కొందరు' ప్రేమిస్తారని చాలా సంవత్సరాల క్రితం ప్రముఖ జర్నలిస్టు పాలగుమ్మి సాయినాథ్ చెప్పారు. కరువును అవకాశంగా తీసుకుని పెద్ద ఎత్తున అవినీతికి, అక్రమాలకు పాల్పడే అధికారులు, పేదలకు ఇచ్చే బియ్యం అమ్ముకుని కార్లు, బంగ్లాలు కొనే రాజకీయ నాయకులు, కరువు పనుల పేరుతో చేయని పనులకు బిల్లులు పెట్టుకుని కొల్లగొట్టే కాంట్రాక్టర్లు కరువును ప్రేమిస్తారని ఆయన పరిశోధనాత్మకంగా విశ్లేషించారు. ప్రస్తుతం కార్పొరేట్ కంపెనీలు, ప్రభుత్వాలు కరువును ప్రేమిస్తున్నాయి. కరువు నుండి ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వాలు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా కార్పొరేట్ కంపెనీలను పెంచి పోషిస్తున్నాయి. భూముల నుండి రైతులను ఖాళీ చేయిస్తున్నాయి. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో సగటు వర్షపాతం తక్కువగా వుంటుంది. అందువల్ల వేడి ఎక్కువగా వుంటుంది. సంవత్సరంలో సుమారు 324 రోజులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఈ ప్రాంతంలో వుంది. ఇక్కడి పగటి వేడి, రాత్రి, పగలు వీచే గాలులు విండ్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అత్యంత అనుకూలంగా వున్నాయి. అందువల్ల సోలార్, గాలిమరల విద్యుత్ ఉత్పత్తి గత పది సంవత్సరాల్లో ఈ జిల్లాల్లో భారీగా పెరిగింది. అనంతపురం జిల్లాలో 2022–23 నాటికి డిస్కమ్ (డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్) పరిధిలో 3,755.26 మెగావాట్ల సోలార్ విద్యుత్, 3,693.55 మెగావాట్ల గాలిమరల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సోలార్ విద్యుత్‌లో 89 శాతం అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే తయారవుతుంది. అనంతపురం జిల్లాలో 43 శాతం, కర్నూలు 28, కడప 18 శాతం సోలార్ ఉత్పత్తి అవుతుంది. నీటి పంపింగ్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఐదు హైడ్రో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను కూడా ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే ఏర్పాటు చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం జరిపిన అన్ని మంత్రివర్గ సమావేశాలు ఈ ప్రాంత భూములను సోలార్, విండ్ మిల్ కంపెనీలకు కేటాయించా యంటే కరువును వారు ఎంతగా ప్రేమిస్తున్నారో తెలుస్తుంది.రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సోలార్, గాలిమరల విద్యుత్ ప్రాజెక్టులు కాకుండా అదనంగా మరో 38 గిగావాట్ల విద్యుత్‌ను సోలార్ ద్వారా ఉత్పత్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఒక గిగావాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కావాలంటే 5 వేల ఎకరాలు కావాలి. అంటే 38 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి 1,90,000 ఎకరాలు భూమి కావాలి. ఇందుకోసం కర్నూలు జిల్లాలో 31,450 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 29,983, కర్నూలు జిల్లాలో 29,549, ప్రకాశం జిల్లాలో 9,630 ఎకరాలు మొత్తం 1,00,612 ఎకరాల సర్వే పూర్తి చేశారు. ఇందులో అదానీ కంపెనీకి 75,000 ఎకరాలు, అంబానీ కంపెనీకి 46,555 ఎకరాల భూమిని ఇవ్వనున్నారు. ఇది కాకుండా అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో 10 వేలు, కళ్యాణదుర్గంలో 15 వేలు, పుట్టపర్తిలో 15 వేలు, రాప్తాడులో 5 వేల ఎకరాలు సేకరించనున్నారు. ఈ రకంగా భూములు సేకరించడాన్ని ప్రతిపక్షంలో వున్నప్పుడు విమర్శించిన తెలుగుదేశం ప్రస్తుతం అదే ఒప్పందాలను కొనసాగిస్తూ భూ సేకరణకు సిద్ధపడింది.సోలార్ కంపెనీలు ప్రారంభ రోజుల్లో భూములను కొనుగోలు చేసి విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేవారు. భూముల ధరలు పెరగడంతో పాటు కంపెనీలు కావాలనుకున్నంత భూమి ఒకే చోట సమీకరించుకోవడం కంపెనీలకు కష్టమైంది. దీంతో లీజు ఒప్పందాలు అని కంపెనీలు, ప్రభుత్వాలు కలిసి కొత్త అవతారం ఎత్తాయి. రెవిన్యూ శాఖ మరియు ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి (న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ద్వారా ప్రభుత్వం ఈ కంపెనీలకు సంపూర్ణంగా తోడ్పడుతున్నది. పంటలు పండకపోవడం, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో ఇప్పటికే కరువు జిల్లాల రైతులు వ్యవసాయం మీద విశ్వాసాన్ని కోల్పోయారు. నిరాశ, నిస్పృహలతో ఈ సోలార్ కంపెనీలకు లీజుకు ఇవ్వడానికి పోటీలు పడుతున్నారు. రైతులకు సాగునీరు ఇచ్చే అవసరం, పంట నష్టపరిహారాలు ఇవ్వాల్సిన అవసరం, గిట్టుబాటు ధరలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోతుంది. అందుకే పాలకులు వ్యవసాయ వినాశకరమైన ఈ విధానాన్ని పెంచిపోషిస్తున్నారు.

ఎకరాకు రూ.30 వేలు లీజు, 30 సంవత్సరాల వరకు అని కంపెనీలు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. అధికార పార్టీల ఎం.ఎల్.ఏ లు, ఎంపీలు, స్థానిక పలుకుబడి కలిగిన నాయకులు రైతులను మభ్యపెడుతూ భూములు లీజుకు ఇచ్చేటట్లు ఒప్పిస్తున్నారు. రైతుల్లో వున్న సందేహాలు తీర్చకుండానే పెద్ద రైతులు భూములు ఇచ్చారని చెబుతూ మానసిక ఒత్తిళ్ళను పెంచి ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఈ లీజు ఒప్పంద పత్రాలు ఇంగ్లీషులో వుండడమే కాక, కనీసం 20–30 పేజీలు వుంటున్నాయి. ఇందులో వారు ఏం రాసుకున్నారో రైతులకు తెలిసే అవకాశం తక్కువ. కంపెనీలు రైతులతో చేసుకుంటున్న ఈ ఒప్పందాల్లో ప్రభుత్వ బాధ్యత ఏమిటో స్పష్టంగా లేకపోవడం అనేక సందేహాలను కలిగిస్తుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి లీజు మొత్తాన్ని పెంచుతామని కంపెనీలు అంటున్నాయి. ఒకవేళ లీజు మొత్తం సకాలంలో ఇవ్వకపోయినా, పెంచకపోయినా కోర్టుకు వెళ్లవచ్చు అని ఈ పత్రాల్లో రాశారు. కంపెనీ కేంద్ర కార్యాలయం ఎక్కడ వుంటే ఆ ప్రాంత కోర్టులో కేసు వేసుకోవాలని ఇందులో వుంది. ఉదాహరణకు అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలంలో లీజు ఒప్పందం చేసుకున్న 'అక్మే (ఎ.సి.ఎం.ఇ) ఉర్జా ఒన్' అనే కంపెనీ కేంద్ర కార్యాలయం హర్యానాలోని గుర్గావ్‌లో వుంది. ఈ కంపెనీపై వివాదం వస్తే సాధారణ రైతు అక్కడికి వెళ్లి కేసు వేయాల్సి వుంటుంది.

# నిమ్మ పూత దశలో పాటించవలసిన మెళకువలు.!





భారతదేశంలో పండ్ల తోటల సాగులో మామిడి, అరటి తరువాత నిమ్మజాతి పంటలు మూడవ స్థానంలో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నిమ్మ తోటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగవుతున్నాయి. ఈ తోటల్లో మొక్కలకు నీటిని ఎప్పుడు పడితే అప్పుడు అందించడం వల్ల సరైన సమయంలో చెట్లు పూతకు రావడం లేదు అంతేకాకుండా పూతదశలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పండ్లు సరైన రంగు లేకుండా పక్వానికి రాకుండా అవుతుంది.
కాబట్టి రైతులు అధిక దిగుబడిని సాధించడానికి పూత దశలో కొన్ని ముఖ్యమైన యాజమాన్య పద్ధతులను చేపట్టాలి.
సహజంగా నిమ్మజాతి మొక్కలు సంవత్సరం పొడువున పూతను అందిస్తాయి. కానీ అల చేయటం వలన రైతులకు సరైన దిగుబడులు అందవు. కావున ఒక సీజన్ లో మాత్రమే అధిక దిగుబడులను పొందుట కొరకు మొక్కలో ఒత్తిడి పెంచి పూతను తీసుకురావాల్సిన అవసరం వుంది. తెలుగు రాష్ట్రాల్లో నిమ్మజాతి మొక్కలు మూడు కాలాల్లో పూతకు వస్తాయి. జనవరి – ఫిబ్రవరి (అంబె బహార్ ) జూన్ (మ్రిగ్ బహార్) మరియు అక్టోబర్ (హస్త బహార్) లో పూతకు వస్తాయి. పూత బాగా రావడానికి బహార్ ట్రీట్ మెంట్ రైతులకు ఉపయోగపడుతుంది. కావున జనవరి– ఫిబ్రవరి లో ఎక్కువ పూత కోసం నవంబర్– డిసెంబర్ మాసంలో మొక్కలను నీటి ఎద్దడికి గురి చేయాలి. ఇందుకుగాను నీటి తడులను తగ్గించి డిసెంబర్ మాసంలో పూర్తిగా నీటిని ఆపివేయటం వలన ఆకులు రాలిపోయి పెరుగుదల నియంత్రిస్తుంది. దీని వల్ల చెట్టు నిద్రావస్థలోకి వెళ్లి ఆ తర్వాత అనుకూల పరిస్థితులు వచ్చినపుడు ఎన్నుకున్న సీజన్ బట్టి పిందెలు వస్తుంటాయి. ఆ తరువాత డిసెంబర్ చివరిలో పాదులు చేసి, మట్టి 10 సెం.మీ లోతులో గుల్ల చేసి, 30 కిలోల పశువుల ఎరువు, 500 గ్రా 20:20:0:13, 500 గ్రా యూరియా, 400 గ్రా మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను అందించి నీరు కట్టిన యెడల పూత బాగా వస్తుంది. వేసవిలో అధిక దిగుబడులను పొందడానికి జూన్ లో 50 పి.పి.యం జిబ్బరెల్లిక్ ఆమ్లాన్ని సెప్టెంబర్ లో 1000 పి.పి.యం సైకోసెల్ ద్రావణాన్ని ఆ తర్వాత అక్టోబర్ మాసంలో పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని (10 గ్రా/లీ) పిచికారి చేయాలి.
ఇగురు వచ్చిన 10 –15 రోజులకు సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని జింక్ సల్ఫేట్ 5 గ్రా. మాంగనీస్2 గ్రా, మెగ్నీషియం సల్ఫేట్ 2 గ్రా, ఫెర్రస్ సల్ఫేట్ 2 గ్రా, కాపర్ సల్ఫేట్ 3 గ్రా. బోరాక్స్ 1 గ్రా, యూరియా 10 గ్రా, చొప్పున లీటర్ నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. ఇలా చేయడం వలన పల్లాకు వ్యాధిని నివారించవచ్చును.
పిందె బఠాణి సైజులో ఉన్నప్పుడు 1 మి.లీ ప్లానోఫిక్స్ 4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. కాయ పెరిగే దశలో 2 కిలోల వేపపిండి, 300 గ్రా. యూరియా, 350 గ్రా మ్యురేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను చెట్టు ఒక్కొంటికి వేసి నీటిని అందించాలి. నిమ్మ కాయ గోళీకాయ పరిమాణంలో ఉన్నప్పుడు మంకు ఆశించకుండా నీటిలో కరిగే గంధకం 3 గ్రా. లీ . లేదా ప్రొపర్ గైట్ 2 మి.లీ . లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఈ విధంగా పూత దశలో తగిన జాగ్రతలు తీసుకోవడం వల్ల రైతులు మంచి దిగుబడిని పొందవచ్చు.

# పెరుగుతున్న గోధుమల ధరలని నియంత్రించడని ప్రభుత్వం కొత్త ప్రయత్నాలు..



మన దేశంలో గోధుమ పంట ఎక్కువ శాతం రైతులు సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరం ఎక్కువ వర్షాల కారణంగా పంట దిగుబడి, నాణ్యత తగ్గడంతో ప్రస్తుతం మన దేశంలో గోధుమల ధర పెరుగుతుంది. గత మూడు నెలల క్రితం ధర తక్కువగా ఉండటంతో, ఎక్కువ శాతం రైతులు తాము పండించిన పంటని అమ్మకుండా నిల్వ ఉంచారు. ప్రభుత్వం కూడా రైతులకి సహాయం చేయడానికి నిల్వ పరిమితి 3000 టన్నులకి పెంచారు.
ప్రస్తుతం గోధుమ ధర పెరగడంతో రైతులు తమ పంటని అమ్ముకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ధరల పెరగడాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం గోధుమల నిల్వ పరిమితిని తగ్గిస్తుంది. ప్రభుత్వం గోధుమల వ్యాపారులు, రైతుల కోసం గోధుమల నిల్వ పరిమితిని 2000 టన్నుల నుంచి 3000 టన్నుల వరకు ఈ సంవత్సరం జూన్ నెలలో పెంచారు.
కానీ ప్రస్తుతం పెరుగుతున్న ధరలు చూసి ప్రభుత్వం మళ్ళీ ఈ నిల్వ పరిమితిని 2000 టన్నులకి తగ్గించింది. దీని వల్ల వ్యాపారాలు, రైతులు, సామాన్యులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం గోధుమలు ఒక క్వింటాల్ ధర 2550 రూపాయలు ఉంది. మన దేశంలో గోధుమ పంట లభ్యత తగ్గడంతో రష్యా దేశం నుంచి దిగుమతి చేస్తున్నారు. గోధుమల నిల్వ సంస్థలు, గోధుమ స్టాక్ వ్యాపారాలు వారి దగ్గర ఉన్న నిల్వ శాతాన్ని ప్రతి రోజు ఈ పోర్టల్ లో నమోదు చేయాలి అని ప్రభుత్వం నిర్మాణం తీసుకుంది. ప్రతి శుక్రవారం ఈ పోర్టల్ సమాచారాన్ని నిత్యావసర వస్తువుల చట్టం తనిఖీ చేసి వ్యాపారుల పై చర్యలు తీసుకుంటారు. వ్యాపారాలు వారి పరిమితి కంటే ఎక్కువ స్టాక్ నిల్వ చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం స్టాక్ పరిమితిని పర్యవేక్షిస్తూనే ఉంటుంది. ధరలను నియంత్రించేందుకు, మార్కెట్‌లో అందుబాటులో ఉండేలా ఎక్కువ పరిశీలిస్తామని ప్రభుత్వం తెలిపింది.

# పనస పండు మరియు విత్తనాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు




పనస పండు పరిపక్వం చెందినప్పుడు ప్రజలు దీనిని తింటారు. అయినప్పటికీ పండు యొక్క తీపి గుజ్జును దాని అత్యంత పాడ్కెపోయే స్వభావం వలన ఎక్కువ కాలం నిల్వ ఉంచలేరు. అందువల్ల, ప్రతి సంవత్సరం పండు పండిపోయిన తర్వాత అత్యధిక నష్టం వాటిల్లుతుంది.
ప్రస్తుతం, వివిధ ప్రభుత్వ పరిశోధనా కేంద్రాలు పనస నుండి విలువ ఆధారిత ఉత్పత్తుల ఉత్పత్తి ప్రోటోకాల్‌ను ప్రామాణీకరించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇవన్నీ ప్రమాణం ప్రకారం ఉంటాయి. అందువల్ల వ్యవస్థాపకులు పనస నుండి విలువ ఆధారిత ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి చిన్న-స్థాయి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించవచ్చు.
**పనసతో విలువ ఆధారిత ఉత్పత్తులు :**ద పనస తొనలు, విత్తనాలను ఉపయోగించి వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయవచ్చును. అందులో ముఖ్యంగా పనస పచ్చడి, పనస అప్పడాలు, పనస చిప్స్, జామ్, స్క్వాష్, గుజ్జు, హల్వా, భజ్జీ,తొనల పొడి, చాక్లెట్స్, పనస తాంద్ర మొదలుగు వస్తువులు తయారు చేసే విధానం గురుంచి తెలుసుకుందాం.

**1. పనస పచ్చడి :**

**కావాల్సిన పదార్థాలు :**
పనస పండు (సగం పక్వానికి వచ్చింది)– 1 కిలో
వెల్లుల్లి – 100 గ్రా.
అల్లం – 100 గ్రా.
పచ్చిమిర్చి – 100 గ్రా.
శనగపిండి / శెనగపిండి – 50 గ్రా.
ఎండుమిర్చి – 2 టేబుల్ స్పూన్లు
ధనియాల పొడి – 1 టీ స్పూను
కరివేపాకు – 2–3 రెబ్బలు
నూనె – 1/2 లీటరు
వెనిగర్ – 200 మి.లీ
ఆవాలు పొడి – 2 టీస్పూన్లు
జీలకర్ర – 1 టేబుల్ స్పూన్
మెంతులు – 1 టేబుల్ స్పూన్
ఉప్పు – రుచికి తగినంత
పంచదార – రుచికి తగినంత.

పూర్తిగా పరిపక్వత చెందని పనస పండును ఎంచుకొని. ఆకుపచ్చని (బాహ్య రిండ్) తొలగించాలి, తర్వాత పనస పండును విత్తనాలతో పాటు పెద్ద ముక్కలుగా కట్ చేసుకోవాలి. పనస ముక్కలను మరుగుతున్న నీటిలో మెత్తబడే వరకు ఉడికించాలి. పనస ముక్కలను వడకట్టి, వాటి పైన ఉప్పు చల్లి,ఒక ప్లేట్ లో ఆరబెట్టి పక్కన పెట్టి చల్లార్చుకోవాలి. బాణలిలో 2–3 టీస్పూన్ల నూనె వేడి చేసి అందులో ఆవాలు, సోంపు, మెంతులు, వేయించాలి. వేయించిన మసాలా దినుసులను చల్లార్చి మెత్తగా పొడి చేసుకోవాలి. వెడల్పాటి బాణిలో నూనె వేడిచేసి పసుపు, కారం, ఇంగువ వేసి వేయించాలి. స్టవ్ ఆఫ్ చేసి పైన గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని వేయాలి. నూనె చల్లారిన తర్వాత, ఎండిన పనస ముక్కలు వేసి, తరువాత వెనిగర్ వేసి బాగా మిక్స్ చేసి శుభ్రమైన డ్రై స్టెరిలైజ్డ్ బాటిల్‌లో భద్రపరుచుకోవాలి.

# కొర్ర సాగు మేల్కైన యాజమాన్య పద్ధతులు.!



చిరుధాన్యపు పంటలలో కొర్ర ప్రధానమైనది మరియు నేటి జీవన శైలిలో పౌష్టికాహారంలో ముఖ్య పాత్రను పోషిస్తుంది. ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో వర్షాధార మెట్టసాగుకు అనుకూలమైన పంట. కొర్ర సాగు వల్ల రైతుకు ఆహార, పోషక మరియు ఆదాయ భద్రతతో పాటు పర్యావరణ సంరక్షణ మరియు వినియోగదారునికి ఆరోగ్య భద్రత కూడా సమకూరుతుంది. రెండు తెలుగు రాష్ట్రాలు కొర్రసాగు చేయడంలో ముందంజలో ఉన్నప్పటికీ సరాసరి సగటు దిగుబడి తక్కువగా ఉంది. కావున స్థానికంగా ఉపయోగిస్తున్న సాధారణ రకాలకు బదులుగా నూతన వంగడా లను మరియు మెట్టసాగులో మంచి మెళకువలు పాటిస్తే కొర్రలో అధిక దిగుబడులను మరియు నిఖర ఆదాయం పొందవచ్చు.
**నేలలు :** తేలిక నుండి మధ్యరకం నేలలు బాగా అనుకూలమైనవి. మురుగు నీటి పారుదల సౌకర్యం గల నల్లరేగడి నేలలు కూడా అనుకూలం.
**నేలల తయారీ :** నేలను 2–3 సార్లు మెత్తగా దుక్కి చేసి చదును చేసుకొని విత్తటానికి నేలను సిద్ధం చేసుకోవాలి.
**విత్తే సమయం :** సాధారణంగా కొర్రను వర్షధారపు పంటగా జూన్, జూల్కై మాసంలో విత్తుకోవచ్చు. కాని ఖరీఫ్ వర్షాలు ఆలస్యంగా కురిసినపుడు కొర్ర ఒక ప్రత్యామ్నాయ పంటగా ఆగష్టు రెండవ పక్షంలో కూడా విత్తుకొని మంచి దిగుబడులు పొందవచ్చు. వేసవి పంటగా అయితే జనవరి మాసంలో విత్తుకోవచ్చు.
**విత్తన మోతాదు :** సరాసరి ఒక ఎకరాకు వరుసల్లో నాటడానికి 2 కిలోల విత్తనము మరియు వెదజల్లుటకు 4–7 కిలోల విత్తనము సరిపోతుంది. విత్తనం చల్లిన తరువాత బల్లతోగాని, చెట్టుకొమ్మతోగాని, నేలను చదును చేయాలి. లేనిచో విత్తనానికి తగినంత తేమ లభించక మొలకశాతం తగ్గుతుంది.
**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 3 గ్రా. థ్కైరామ్ లేదా మాంకోజెబ్ లేదా 2 గ్రా. ట్రైసైక్లోజోల్‌తో విత్తనశుద్ధి చేసుకొన్నట్లయితే విత్తనాల ద్వారా సంక్రమించే శిలీంద్రాలు రాకుండా కాపాడుకోవచ్చు మరియు లేత దశలో మొక్కలను తెగులు బారినుండి కాపాడుకోవచ్చు.
**విత్తే పద్ధతి :** వరుసలకు మధ్య 22.5 సెం.మీ., మొక్కల మధ్య 7.5 సెం.మీ. దూరం ఉండేటట్లు సుమారు 2.0 సెం.మీ. లోతులో విత్తనం గొర్రుతో విత్తుకోవాలి. లోతులో పడిన విత్తనం మొలకెత్తకుండా కుళ్ళి చనిపోతుంది. అవసరం మేరకు విత్తిన రెండు వారాల లోపు ఒత్తు మొక్కలను తీసి, లేనిచోట నాటుకోవాలి. ఎకరాకు 2 లక్షల 37 వేల మొక్కలు ఉండేటట్లు చూసుకోవాలి.
పనస పండు మరియు విత్తనాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు
**ఎరువులు :** ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువు వేసి ఆఖరి దుక్కిలో కలియదున్నాలి. ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఆఖరి దుక్కిలో వేయాలి. అలాగే 16 కిలోల యూరియాను విత్తనాలను విత్తే సమయంలో, 36 కిలోల యూరియాను 25–30 రోజుల తరువాత వేసినచో పంటకు కావలసిన నత్రజని, భాస్వరము అందుతాయి.
**అంతర పంటలు :**
**కొర్ర :కంది/సోయాచిక్కుడు– 5:1, కొర్ర : వేరుశనగ–2:1 నిష్పత్తి.**
**కలుపు నివారణ, అంతర కృషి :** విత్తిన రెండు వారాల లోపుగా ఒత్తు మొక్కలను తీసివేయాలి. విత్తిన 30 రోజుల వరకు పంట పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూడాలి లేదా ఐసోప్రోటూరోన్ 400 గ్రాములను 200 లీటరు నీటికి కలిపి విత్తిన వెంటనే లేదా 2 రోజుల లోపల తడిపై పిచికారి చేయాలి.
**నీటి యాజమాన్యం :** కొర్ర వర్షాధారపు పంట అయినప్పటికీ, బెట్ట సమయంలో / వేసవి సాగులో 2–3 తేలికపాటి తడులు ఇవ్వాలి, పంట పిలకలు వేసే దశలో (విత్తిన 30–35 రోజుల తరువాత) గింజ గట్టిపడే దశలో (విత్తిన 55–60 రోజులలో) నీటి తడి ఇచ్చినప్పుడు అధిక దిగుబడులు సాధించవచ్చు.
**సస్యరక్షణ :** కాండం తొలుచు పురుగు : ఈ పురుగు కాండాన్ని తొలచటం వలన మొక్కలు సరిగా ఎదగక చనిపోతాయి. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు ఎకరానికి 8 కిలోలు చొప్పున నీటి తడి ముందు వేసినచో మంచి ఫలితం ఉంటుంది. లేదా థయోడికార్బ్ 1 గ్రా. లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 18.5% ఎస్.సి. 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
**ఆర్మీ వార్మ్ :** దీని లద్దె పురుగులు మొక్కలు పెరిగే దశలో ఆకులను, వెన్నులను కొరికి తినివేస్తాయి. దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్.జి. 0.4 గ్రా. లేదా స్పైనోసాడ్ 45% ఎస్.సి. 0.3 మి.లీ. లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 18.5% ఎస్.సి. 0.3 మి.లీ. లేదా సైనిటోరమ్ 11.7% ఎస్.సి. 0.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
**తుప్పు తెగులు :** ఈ తెగులు ఒక రకమైన శిలీంధ్రం వలన కలుగుతుంది. ఆకుల రెండు వైపులా గోధుమ రంగు కలిగిన చిన్న, చిన్న ఉబ్బెత్తు మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చలు ఆకుతొడిమ మరియు కాండం మీద కూడా ఏర్పడతాయి. ఈ మచ్చలు ఎక్కువైన ఎడల ఆకులు ఎండిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 2.5 గ్రా. మాంకోజెబ్ కలిపి పైరు పై తెగులు కనిపించిన వెంటనే పిచికారి చేయాలి.
**అగ్గి తెగులు :** ఎదిగిన మొక్కల ఆకులపై నూలు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి, ఇవి ఆకులు అంతటా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. కంకి కాడపై మచ్చలు ఏర్పడినప్పుడు కాడ విరిగి, కంకిలో తాలు గింజలు ఏర్పడతాయి. దీని నివారణకు కాప్టాన్ లేక థ్కైరామ్ (3 గ్రా./ కిలో విత్తనాలకు) కలిపి విత్తనశుద్ధి చేయాలి లీటరు. నీటికి కార్బెండిజమ్ 1 గ్రా. లేదా ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా./లీటరు లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.
**వెర్రికంకి తెగులు :** తేమతో కూడిన వాతావరణంలో ఆకుల అడుగువైపున బూజులాంటి శిలీంధ్రం పెరుగుదల కనిపిస్తుంది. అట్టి ఆకులు ఎండి పీలికలుగా కనిపిస్తాయి. మొవ్వులోని ఆకులు సరిగా విచ్చుకోవు. మొక్క నుండి బయటకు వచ్చిన కంకులు గింజల ప్రదేశంలో ఆకుపచ్చని ఆకుల మాదిరిగా మారి కనిపిస్తాయి. దీని నివారణకు 3 గ్రా. థ్కైరామ్ లేదా 3 గ్రా. కాప్టాన్ లేదా 3 గ్రా. మెటలాక్సిల్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. మెటలాక్సిల్ 1 గ్రా. లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. లీటరు నీటికి కలిపి పంటపై పిచికారి చేయాలి.
**పంట కోత, నూర్పిడి మరియు నిల్వ చేయటం :** పంట కోతకు వచ్చినప్పుడు కంకులలోని గింజ క్రింది భాగమును గమనించినట్లయితే ఒక చిన్న చుక్క కనిపిస్తుంది. మొక్కలలోని అధిక భాగం ఆకులు పసుపు వర్ణంలోకి మారి ఎండిపోయినట్లు కనిపిస్తుంది. కంకులను కోసి వేసిన ఒక వారం తర్వాత ఎండు మొక్కలను లేదా కట్టెను కోసి కుప్ప వేసుకొని పశుగ్రాసంగా వాడుకోవచ్చు. పంట కోసిన తర్వాత కొర్ర కంకులను 4–5 రోజులు ఆరబెట్టి గింజలను కంకుల నుంచి నూర్పిడి చేసే యంత్రం ద్వారా లేదా కర్రలతో కొట్టి గాని లేదా పశువులు/ ట్రాక్టరు నడపడం ద్వారా గాని గింజలను వేరే చేస్తారు. తర్వాత తూర్పార పట్టి గింజలను, పొట్టు, దుమ్ము, మట్టి వంటివి లేకుండా శుభ్రపరచాలి. ఈవిధంగా వచ్చిన ధాన్యం దీర్ఘకాలికంగా (6 నెలలు పైగా) నిల్వ చేసుకోవాలంటే గింజలోని తేమను 13–14 శాతం వచ్చే వరకు ఎండబెట్టిన తర్వాత గోనె సంచులలో నిల్వ చేసుకోవాలి.

# వర్షాభావ పరిస్థితుల్లో వివిధ పంటల్లో చేపట్టవలసిన మేల్కైన యాజమాన్య పద్ధతులు.!



తెలంగాణలో ఆగస్టులో దాదాపుగా అన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతంలో 50 శాతం పైగా లోటు వర్షపాతం నమోదయ్యింది. కావున ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బెట్ట, పొడి వాతావరణ పరిస్థితులు ఏర్పడడం వల్ల వివిధ పంటల్లో చీడ పీడలు మరియు తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది అదే విధంగా పూత, కాత దశలో ఉన్న పత్తి, మొక్కజొన్న మరియు శాఖీయ పెరుగుదశలో ఉన్న ఇతర వ్యవసాయ పంటల దిగుబడులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉన్నందున రైతులు కొన్ని మెళకువలు పాటించాలి.
**రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :** మంచి దిగుబడులు రావడానికి పూత మరియు కాత దశలు కీలకం కావున పూత దశలో ఉన్న ప్రత్తి మరియు మొక్కజొన్నపంటలకి నీటి వసతి ఉన్న రైతులు నీటిని పొదుపుగా వాడుకుంటూ బిందు సేద్య పద్ధతిలోగాని, తుంపర సేద్య పద్ధతిలోగాని నీటి తడులు ఇవ్వాలి.. సాధారణ పద్ధతిలో కాలువల ద్వారా నీటి తడులు ఇచ్చే రైతులు చాలు విడిచి చాళ్ళలో నీటి తడులు ఇచ్చినట్లయితే కొంతవరకు నీటిని పొదుపు చేయడంతో పాటు అధిక విస్తీర్ణంలో పంటకి నీటి తడులు ఇవ్వడానికి అవకాశం కలుగుతుంది.. మొక్కజొన్న పంట నీటి ఎద్దడిని తట్టుకోదు కావున నీటి వసతి లేని రైతులు పంట దెబ్బతినకుండా పంటపై పైపాటుగా లీటరు నీటికి 10.0 శాతం డ్కైఅమ్మోనియం ఫాస్పేట్‌ని 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.. బెట్ట పరిస్థితుల్లో ముఖ్యంగా పత్తి పంటలో రసంపీల్చు పురుగుల్కైన తెల్లదోమ, తామర పురుగులు, పేనుబంక ఉధృతి అధికమయ్యే అవకాశం ఉంటుంది. కావున రైతులు ఉధృతిని బట్టి లీటరు నీటికి 0.2 శాతం ఎసిటామిప్రిడ్ లేదా 2.0 శాతం పిప్రోనిల్ లేదా 0.3 శాతం ఫ్లోనికామైడ్ వంటి మందులని మార్చి, మార్చి 10 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.. బెట్ట పరిస్థితుల్లో కాత దశలో ఉన్న పత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఆశించడం వల్ల గుడ్డి పూలు ఏర్పడడం, కాయను ఆశిస్తే పత్తి నాణ్యత తగ్గే అవకాశం ఉంది కావున రైతులు పురుగు నష్ట పరిమితి దాటిన వెంటనే 5% వేప గింజల కాషాయం లేదా లీటరు నీటికి 5.0 శాతం వేపనూనెను (1500 పిపియం) పిచికారి చేయాలి. తరువాత పైపాటుగా లీటరు నీటికి 2.0 శాతం క్వినాల్ ఫాస్ లేదా 2.0 శాతం ప్రొఫెనోపాస్ లేదా 1.5 శాతం థయోడికార్బ్ లేదా 0.4 శాతం ఇమామెక్టిన్ బెంజోయెట్ మందుని పిచికారి చేయాలి.. బెట్ట వాతావరణ పరిస్థితుల్లో వరి పంటలో పచ్చదోమ మరియు ఆకుముడుత ఆశించే అవకాశం ఉంది కావున పచ్చదోమ నివారణకి లీటరు నీటికి 0.4 శాతం డ్కైఫ్యూరాన్ లేదా 1.6 శాతం బ్యూప్రోజిన్ మందును మరియు ఆకుముడుత నివారణకి లీటరు నీటికి 2.0 శాతం కార్టాప్ హైడ్రాక్లోరైడ్ మందుని పిచికారి చేయాలి..

# ఎసిడిటీ?




**క్యాన్సర్ అయినా కావొచ్చు! 'కడుపు మంట' అనగానే 'ఎవర్ని చూసి?' అని జోకేస్తాం కానీ, ఆ మంటకు కారణం ఏమిటి, మూలాలు ఎక్కడున్నాయి, ఎన్ని రోజులుగా వేధిస్తున్నది? అనే కోణంలో మాత్రం ఆలోచించం. ఎవరికి తెలుసు, ఆ వ్యక్తికి ఎసిడిటీ సమస్య ఉండొచ్చు. నిర్లక్ష్యం చేస్తే.. క్యాన్సర్‌గానూ మారొచ్చు. కాబట్టి, కడుపు మంటను తేలిగ్గా తీసుకోవద్దు.ఎసిడిటీ సాధారణంగా తలెత్తే సమస్యే. పొట్టలోని ఆమ్లం అన్నవాహికలోకి ఉబికి వచ్చే గ్యాస్ట్రో ఈసోఫేగల్ రిఫ్లక్స్ డిసీజ్ (జీఈఆర్‌డీ) లేదా అజీర్ణంతో దీనికి ప్రత్యక్ష సంబంధం ఉంది. అయితే, ఎసిడిటీ రోజుల తరబడి ఇబ్బంది పెడుతున్నా, తీవ్రంగా బాధిస్తున్నా.. దాన్ని పొట్ట, అన్నవాహిక (ఈసోఫేగల్) క్యాన్సర్ లాంటి సమస్యలకు హెచ్చరికగా అనుమానించాల్సి ఉంటుంది. అన్నిటికంటే ముందు.. ఎసిడిటీకి, దానితో ముడిపడిన క్యాన్సర్లకు మధ్య సంబంధాన్ని అర్థం చేసుకోవాలి.వ్యాధి తొలిదశలోనే వైద్యులను సంప్రదించి, రోగ నిర్ధారణ చేయించుకోవాలి.**



తగిన చికిత్స తీసుకోవాలి. ఉదరకోశంలో ఆమ్లం ఉత్పత్తి అధికం కావడం, ఆ ఆమ్లం అన్నవాహికలోకి ఉబికి రావడం.. తదితర కారణాల వల్ల ఎసిడిటీ తలెత్తుతుంది. సమయానికి తినకపోవడం, పరిమితికి మించి తినడం, ఒత్తిడి, ధూమపానం, మద్యపానం .. లాంటి జీవనశైలి సమస్యలను దీర్ఘకాలిక ఎసిడిటీకి కారణాలుగా పరిగణించవచ్చు. ఇక పొట్ట క్యాన్సర్ లేదా గ్యాస్ట్రిక్ క్యాన్సర్ అనేది పొట్ట లోపలి (స్టమక్ లైనింగ్) పొరపై అభివృద్ధి చెందే కణితి. దీనిని వీలైనంత త్వరగా నిర్ధారించుకుని, తగిన చికిత్స తీసుకోవాలి. అలానే అన్నవాహిక కణజాలంలో ప్రమాదకర కణుతులు ఏర్పడితే అది అన్నవాహిక (ఈసోఫేగల్) క్యాన్సర్.నోటి నుంచి పొట్టలోకి ఆహారాన్ని పంపే గొట్టం లాంటి నిర్మాణమే అన్నవాహిక. దీర్ఘకాలిక ఎసిడిటీ వల్ల పొట్ట, అన్నవాహిక క్యాన్సర్ ముప్పు ఎక్కువని తేలింది. పొట్టలోని పొరల మీద ఆమ్లం దీర్ఘకాలికంగా దాడిచేయడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. అలా అన్నవాహికలోకి ఆమ్లం ఉబికి రావడం అనేది.. ఛాతీలో మంట, అన్న వాహిక పొరలు క్షీణించడం, అల్సర్లు ఏర్పడటం మొదలైన ఇబ్బందులకు దారితీస్తుంది. కాలక్రమంలో పొట్ట, అన్నవాహిక కణాల్లో అసహజమైన మార్పులు చోటు చేసుకుంటాయి. అవే క్యాన్సర్ వృద్ధికి కారణం అవుతాయి.

**ఛాతీలో మంట..**

ఎసిడిటీ లక్షణమైన 'ఛాతీలో మంట' పొట్ట క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్‌కు బలమైన హెచ్చరిక. పొట్టలోంచి ఆమ్లం గొంతు భాగానికి తన్నుకు రావడం వల్లే ఇలా ఛాతీలో మంటగా అనిపిస్తుంది. జీవన శైలిని సవరించుకుని ఆరోగ్యకరమైన అలవాట్లను పెంచుకున్నా, మార్కెట్‌లో లభించే యాంటాసిడ్స్ వాడినా.. ఆ మంట కొనసాగుతూ ఉంటే మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే వైద్యుణ్ని కలవాలి. ఆహారాన్ని మింగడంలో ఇబ్బంది ఎదురుకావడం, ఎలాంటి ప్రయత్నమూ లేకుండానే బరువు తగ్గడం, వికారం, ఎంతకూ తగ్గని వాంతులు, మలంలో రక్తం పడటం లాంటివి కూడా క్యాన్సర్ లక్షణాలే.



**నిర్ధారణ పరీక్షలు**

..పై లక్షణాలతో బాధపడుతున్న రోగికి వైద్యులు కొన్ని పరీక్షలు చేస్తారు. వీటిలో అప్పర్ ఎండోస్కోపీ ఒకటి. దీనిలో భాగంగా కెమెరా ఉన్న ఒక సాగే గొట్టాన్ని నోటి నుంచి లోపలికి చొప్పించి అన్నవాహిక, పొట్ట లైనింగ్ క్షుణ్నంగా పరిశీలిస్తారు. మరింత కచ్చితత్వం కోసం అవసరమైతే ఎండోస్కోపీ సమయంలోనే బయాప్సీ కూడా తీసుకుంటారు. దీనికి అదనంగా, క్యాన్సర్ విస్తృతి ఎంతవరకు ఉంది, ఏ మేరకు ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తున్నది.. మొదలైన వివరాలను మదింపు వేయడానికి కంప్యూటెడ్ టొమోగ్రఫీ (సీటీ) స్కానింగ్, లేదంటే మ్యాగ్నెటిక్ రెజోనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్ఐ) స్కానింగ్ కూడా చేస్తారు.

**తీవ్రతను బట్టి**

అన్నవాహిక, పొట్ట క్యాన్సర్ తీవ్రతను బట్టి రోగులకు తగిన చికిత్సను సిఫారసు చేస్తారు. క్యాన్సర్ తొలిదశలో ఉంటే అన్నవాహిక మధ్య, దిగువ భాగాల్లో కణుతులను సర్జరీ ద్వారా తొలగిస్తారు. ఇక క్యాన్సర్ కణితి స్థానికంగా వ్యాపించినప్పుడు.. సర్జరీతో సత్వర ఉపశమనం లభించదని భావిస్తే కీమోథెరపీ, రేడియేషన్ కలగలిపి చికిత్స అందిస్తారు. అయితే కొన్నిసార్లు క్యాన్సర్ అడ్వాన్స్ దశలో ఉంటే రోగి జీవన నాణ్యతను కొనసాగిస్తూ, కేవలం వ్యాధి లక్షణాలను నియంత్రించడమే లక్ష్యంగా వైద్యం ఉంటుంది. ఈ చికిత్సలో సాధారణంగా కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ ద్వారా రోగికి తాత్కాలిక ఉపశమనం కలిగిస్తారు. జీర్ణవ్యవస్థలో ఎసిడిటీకి మామూలుగా అయితే జీఈఆర్‌డీ లేదంటే అజీర్ణమే కారణం. అయితే తీవ్రతను బట్టి వీటిని పొట్ట, అన్నవాహిక క్యాన్సర్ల లాంటి సమస్యలుగా కూడా పరిగణించవచ్చు. ఎసిడిటీ దీర్ఘకాలం కొనసాగినా, తీవ్రంగా ఉన్నా.. దీనికితోడుగా మింగడంలో ఇబ్బంది, అకస్మాత్తుగా బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే మాత్రం తేలిగ్గా తీసుకోకూడదు. వైద్యులను సంప్రదించి సమస్య కారణాలు తెలుసుకోవాలి. వ్యాధి నిర్ధారణ చేయించుకుని తగిన చికిత్స తీసుకోవాలి. పొట్ట, అన్నవాహిక క్యాన్సర్లను తొలిదశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే రోగి కోలుకునే అవకాశాలు ఎక్కువ. ఆలస్యం అయినకొద్దీ రుగ్మత తీవ్రత పెరుగుతుంది.

# మునగతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు



ఆరోగ్యానికి దివ్యౌషధంలా పనిచేసే మునగ ఎంతో మేలు చేకూరుస్తుంది. మునగలో ఫైబర్‌తో పాటు ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మునగాకులో అధికంగా ఉండే యాంటీఆక్సిడెంట్ల కారణంగా శరీరంలో వాపు ప్రక్రియను ఇది నివారిస్తుంది. మునగ బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను చక్కగా నియంత్రిస్తుంది.మునగ కాయలతో పాటు మునగాకులో ఆరెంజ్ కంటే ఏడు రెట్లు అధికంగా విటమిన్ సీ ఉంటుంది. అరటిపండులో ఉన్న పొటాషియం కంటే 15 రెట్లు అధిక పొటాషియం ఉంటుంది. ఇక మునగతో 300కు పైగా వ్యాధులకు చికిత్స అందించవచ్చని నిపుణులు చెబుతుంటారు. ఆస్మా, ఆర్థరైటిస్, డయాబెటిక్ రోగులకు చికిత్సలో మునగను విశేషంగా వాడుతుంటారు. మునగాకులు ఒబెసిటీని తగ్గించి బరువును అదుపులో ఉంచడంలో తోడ్పడతాయి. మునగలో క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ ఉండటంతో ఎముకల పుష్టికి ఇది మేలు చేస్తుంది. మునగలో ఎన్నో విటమిన్లు, మినరల్స్‌తో పాటు కడుపుబ్బరం వంటి జీర్ణాశయ సమస్యలనూ నివారించే ఔషధ గుణాలున్నాయి.

# అద్భుత ఫిజిక్ మీ సొంతం కావాలంటే..!

**బరువు తగ్గడం అనేది ఎంతో సంక్లిష్టమైన టాస్క్ అని చెబుతుంటారు. జీవన శైలి, ఆహారం పట్ల ఎంతో జాగ్రత్తగా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించినప్పుడే బరువు తగ్గడంలో ఆశించిన ఫలితాలు చేకూరుతాయని నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గేందుకు ఎన్నో చిట్కాలు, పద్ధతులు అందుబాటులో ఉన్నా వ్యక్తులను బట్టి అందుకు అనుగుణమైన ప్రత్యేక ఫార్ములాను అనుసరించడం ద్వారానే వెయిట్ లాస్ లక్ష్యాలను అందుకోగలం.**



కొన్ని జీవనశైలి మార్పులు కొందరికి ఫలితాలనిస్తే అందరికీ అవే ఫలితాలు కనిపించాలని ఆశించలేం. బరువు తగ్గడమనేది ఆరోగ్యకరమైన పద్ధతులతో సధిస్తే అది ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. సమతులాహారంతో పాటు ఆరోగ్యకర జీవనశైలిని అనుసరించడం ద్వారా అధిక బరువును తగ్గించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గాలనే ఆరాటంలో భోజనం మానివేయడం, భోజనానికి భారీ విరామం ఇవ్వడం వంటివి చేయవద్దని చెబుతున్నారు.నిపుణుల సూచనలు లేకుండా మీరంతట మీరే ఉపవాసంతో గడిపితే జీవక్రియల వేగం మందగించి బరువు తగ్గడం అటుంచి ఇతర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇక బ్రేక్‌ఫాస్ట్‌లో అధిక ప్రొటీన్‌లు ఉండేటా చూసుకోవడంతో మధుమేహం అదుపులో ఉండటమే కాకుండా, కడుపు నిండిన భావనతో ఎక్కువ ఆహారం తీసుకోకుండా ఉంటారు. బరువులు ఎత్తడం ద్వారా కండరాలు బలోపేతమై జీవక్రియల వేగం పెరుగుతుంది. దీంతో ఎక్కువగా తిన్నా శరీరంలో కొవ్వు పేరుకుపోవడం జరగదు. ఇక రోజుకు మూడు లీటర్ల నీరు తాగడం, తగినంత నిద్ర, భోజనం చేసిన తర్వాత కొద్దిసేపు నడవటం వంటివి పాటిస్తే అధిక బరువు సమస్యను అధిగమించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# జపనీయుల డైట్‌తో ఫ్యాటీ లివర్ వ్యాధి నియంత్రణ



అద్భుత ఆరోగ్య ప్రయోజనాలను అందించే ఆహారంగా జపనీయుల డైట్ (%ఎముఖశ్రీష్ట ుఅజూం%) ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. పలు వ్యాధుల నియంత్రణతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను జపాన్ డైట్ అందిస్తుందని చెబుతుంటారు. ఈ ఆహారం ద్వారా ప్రజలు ఫ్యాటీ లివర్ వ్యాధికి దూరంగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు పేర్కొంది. పోషకాహార లోపంతో పాటు చురుకైన జీవన శైలి లోపించడంతో ప్రపంచవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ప్రజలు ఫ్యాటీ లివర్ డిసీజ్ బారినపడుతున్నారు.

జపనీయుల తరహా ఆహారం తీసుకుంటే సహజసిద్ధంగా లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. తాజా కూరగాయలు, పప్పుధాన్యాలతో కూడిన సమతులాహారంతో పాటు తక్కువ మోతాదులో తినడం జపనీయుల డైట్ ప్లాన్‌లో కీలకమని చెబుతున్నారు. తక్కువ మోతాదులో జపనీయులు మైండ్‌ఫుల్ ఈటింగ్‌కు ప్రాధాన్యత ఇస్తారు. వారు తమ కడుపు 80 శాతం నిండగానే ఆహారం తీసుకోవడం నిలిపివేస్తారు. ఈ విధానం ఫ్యాటీ లివర్ డిసీజ్ ముప్పును నియంత్రించడమే కాకుండా అతిగా తినడాన్ని నిరోధిస్తుంది.జపనీయులు అధికంగా కూరగాయలు తీసుకుంటారు. వీటిలో విటమిన్లు, మినరల్స్‌తో పాటు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో లివర్‌లో కొవ్వును నియంత్రిస్తాయి. రైస్, బార్లీ, ఓట్స్ వంటి ధాన్యాలు అధికంగా తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు కరుగుతుంది. ఇక జపనీయులు ఆరోగ్యానికి మేలు చేసే గ్రీన్‌టీని అధికంగా సేవించడంతో పాటు షుగర్, ప్రాసెస్డ్ ఫుడ్‌ను తక్కువగా తీసుకుంటారు.